మంగళవారం 17 నవంబరు 2026

https://www.telugudesam.org



పంచాయతీ ఎన్నికల
రెండో దశ
నోటిఫికేషన్ జారీ
- ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ..
- 29న పోలింగ్, అదేరోజు ఓట్ల లెక్కింపు, ఫలితాలు
4



తెలుగు జాతి కీర్తి రామోజీ

- అక్షరాలు, విశ్వసనీయత, విలువలే ఆయుధాలు
- ఆయన సృష్టించిన వ్యవస్థలు తెలుగుజాతి ఆస్తి
- ఇక నుంచి అధికారికంగా జయంతి నిర్వహిస్తాం
- అమిత్ షా రావడం గౌరవంగా భావిస్తున్నాం
- ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానంలో సీఎం చంద్రబాబు

2

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు 90వ జయంతిని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ముందుగా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ విలువల కోసం జీవితాంతం రాజీ లేని పోరాటం చేసిన మహనీయుడు పద్మవిభూషణ్ రామోజీరావు అని పేర్కొన్నారు. ఆయన తెలుగుజాతి కీర్తి, తరతరాలకు స్ఫూర్తి.. ఇక నుంచి రామోజీరావు జయంతిని ప్రతిఏటా అధికారికంగా నిర్వ హించేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అనంతరం జర్న లిజం, కళలు-సంస్కృతి, గ్రామీణాభివృద్ధి-వ్యవసాయం, మహిళా సాధికారత, సైన్స్-టెక్నాలజీ, యూత్ ఐకాన్, సామాజిక సేవ, విద్య, వైద్యరంగాల్లో విశిష్ట సేవలందించిన తొమ్మిది మందికి ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేశారు.

రామోజీ సేవలు దేశానికి స్ఫూర్తి

- ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ఎదురొడ్డి నిలిచారు
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానానికి హాజరు

3

కోస్తాంధ్రకు అక్వాన్ ముప్పు

- నెల్లూరు-తుని మధ్య తుపాను తీరం దాటే అవకాశం
- గురువారం అతి తీవ్ర తుపానుగా బలపడే అంచనా..
- గంటకు 145 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం
- కోస్తాంధ్రకు భారీ నుంచి అత్యంత భారీ వర్ష సూచన..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరిక

11



నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

- అధికారిక షెడ్యూల్ ఖరారు
- ప్రధాని, కేంద్రమంత్రులతో భేటీ అయ్యే అవకాశం

అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంగళవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటనకు సంబంధించిన అధికారిక షెడ్యూల్ ఖరారైంది. మంగళవారం ఉదయం ఉండవల్లి నివాసం నుంచి బయలుదేరి 9:25 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరు కుంటారు. అక్కడి నుంచి ఉదయం 9:30 గంటలకు ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరుతారు. ఉదయం 11:30 గంటల కు ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అనంతరం 11:40 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి మధ్యాహ్నం 12:10 గంటల కల్లా ఢిల్లీలోని 1 జన్‌పథ్‌కు చేరుకుంటారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని మంగళవారం సాయంత్రం 6:50 గంటలకు 1 జన్‌పథ్ నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 7:20 గంటలకు ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి 7:30 గంటలకు విమానంలో బయలుదేరి 9:30 గంటలకు విజయవాడ ఎయిర్‌పోర్టుకు చేరుకోనున్నారు. ఈ పర్యటనలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించే అవకాశం కనిపిస్తోంది.

పీఏలే వేల కోట్లు మేస్తే..
యజమానులు లక్షల కోట్లు తినరా?

- జగన్, చుట్టూ ఉన్నవారి అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతోంది
- టిఫిన్ బండి నడుపుకున్న వ్యక్తికి వందల కోట్ల ఆస్తులెలా వచ్చాయి?
- వైసీపీ నేతల అవినీతి అక్రమాలపై వెబ్ సిరీస్ తీస్తే అంతం ఉండదు
- మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు విమర్శలు



6

యర్రంరెడ్డిగారిపల్లెలో టీడీపీ నాయకులపై వైసీపీ నేతల దాడి

- మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలోనే దాడి జరిగిందని ఆరోపణ
- నామినేషన్‌కు వెళ్తున్న టీడీపీ శ్రేణులను అడ్డగించి, కారు ధ్వంసం చేయడం హేయమైన చర్య
- వైసీపీ దాష్టికాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన పర్చూరి అశోక్‌బాబు



8

అక్వాన్ తుఫాన్‌పై అప్రమత్తం



- పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయాలి
- ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి
- కేంద్ర బృందం సిఫార్సులు పాటించాలి
- ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాల సిద్ధం
- ఆర్టీజీఎస్ సమీక్షలో సీఎం చంద్రబాబు ఆదేశం

అమరావతి (చైతన్యరథం): కోస్తాంధ్రను ఈ నెల 20 తేదీన అక్వాన్ తుఫాన్ తాకనున్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. సచివా లయంలోని ఆర్టీజీఎస్ కేంద్రంలో తీవ్ర వాయుగుండం, ప్రస్తుత పరిస్థితిపై సోమవారం సమీక్ష నిర్వహించారు. దీని పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం బంగాళాఖాతంలో కేంద్రీ కృతమై ఉన్న తీవ్ర వాయుగుండం మరింత బలపడి సోమవారం సాయంత్రానికి తుఫాన్‌గా మారే అవకాశం ఉందని ముఖ్యమం త్రికి అధికారులు వివరించారు. కేంద్ర బృందం చేసిన సిఫార్సు లను కూడా పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాన్ ప్రభావంతో ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో మోస్తరు నుంచి భారీ వర్షాలకు ఆస్కారం ఉందని అధికారులు తెలిపారు. ఆర్నబ్ తరహాలోనే ఈ తుఫాన్ ప్రభావం కూడా ఉండే అవకాశం ఉందని అధికారులు సీఎంకు తెలిపారు. రానున్న తుఫాన్ కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లా సహా వివిధ ప్రాంతాలపై ప్రభావం ఉండే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందు గానే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపటంతో పాటు విద్యుత్ సరఫరాను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించేలా సిబ్బంది ని సిద్ధంగా ఉంచుకోవాలని సీఎం సూచించారు. అలాగే భారీ వర్షాల వల్ల వస్తున్న వరద ప్రవాహాలను రిజర్వాయర్లకు మళ్లించే లా చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

మీవి బకాయిలు... మావి చెల్లింపులు...

- గత ప్రభుత్వంలో రూ.4 వేల కోట్ల బకాయిలు
- మేం రెండున్నరేళ్లలో రూ.5,000 కోట్లు ఇచ్చాం
- ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఫేక్ ఫోస్ట్ చేసిన జగన్‌రెడ్డికి మంత్రి నారా లోకేష్ కౌంటర్
- ఇవీ నిధుల లెక్క అంటూ గణాంకాలతో రిప్లై



అమరావతి(చైతన్యరథం): ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై తప్పుడు ట్వీట్ చేసిన వైసీపీ అధినేత జగన్‌రెడ్డికి మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. నేరాలు చేసి నెపం ఇతరులపై నెట్ట డం, బకాయిలు పెట్టి బుకాయించడం అనే వ్యసనానికి బానిసైన జగన్‌రెడ్డి గారు... మీ ఫేక్ ట్వీట్‌కు మా ఫ్యాక్ట్ రిప్లై ఇది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా క్రమపద్ధతిలో బకాయిలు తీరుస్తున్న చిత్తశుద్ధి మాది. బకాయిలు పెట్టి బురద చల్లే దుర్బుద్ధి మీది. ఐదేళ్ల మీ పాలనలో మీ బొమ్మల పిచ్చితో వేలకోట్లు పబ్లిసిటీకి మళ్లించారు. విద్యార్థుల భవిష్యత్తును విస్మరించి సుమారుగా రూ.4,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టారు..కూటమి ప్రభుత్వం వచ్చాక మేం గడిచిన రెండున్నర ఏళ్లలోనే దాదాపు రూ.5,000 కోట్లు చెల్లించాం. ఇప్పుడు ప్రతినెలా క్రమపద్ధతిలో నిధులు విడు దల చేస్తున్నాం. ఇవీ నిధుల విడుదల లెక్క.. మీకు అర్థం అవు తుందా? అని గణాంకాలతో వివరిస్తూ ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.

చైతన్యరథం

తెలుగు జాతి కీర్తి రామోజీ





- **అక్షరాలు, విశ్వసనీయత, విలువలే ఆయుధాలు**
- **ఆయన సృష్టించిన వ్యవస్థలు తెలుగుజాతి ఆస్తి**
- **ఇక నుంచి అధికారికంగా జయంతి నిర్వహిస్తాం**
- **అమిత్ షా రావడం గౌరవంగా భావిస్తున్నాం**
- **ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానంలో సీఎం చంద్రబాబు**







విజయవాడ(చైతన్యరథం): విలువల కోసం జీవితాంతం రాజీ లేని పోరాటం చేసిన మహనీయుడు పద్మవిభూషణ్ రామోజీరావు అని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. ఆయన తెలుగు జాతి కీర్తి, తరతరాలకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. రామోజీరావు స్థాపించిన సంస్థలు తెలుగు జాతికి ఆస్తులని అన్నారు. రామోజీ రావు 90వ జయంతిని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొమ్మిది రంగాల్లో విశిష్ట సేవలం దించిన తొమ్మిది మందికి అవార్డులు అందజేశారు. ఈ సందర్భం గా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వరుసగా రెండో ఏడాది ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. రామోజీ రావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఏటా ఈ వేడుకలు నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. కృష్ణా జిల్లాలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామోజీరావు తన సంకల్పం, క్రమ శిక్షణ, విలువలు, నాణ్యత, విశ్వసనీయతతో గొప్ప సంస్థలను స్థాపించి సమర్థంగా నడిపించారని సీఎం వివరించారు. ప్రజల కోసం జర్నలిజాన్ని నమ్ముకుని, అక్షరాన్నే ఆయుధంగా మలచు కుని పోరాటం చేసిన వ్యక్తి అని ప్రశంసించారు. ఈనాడు, మార్గదర్శి, ఈటీవీతో పాటు విలువలతో కూడిన సినిమాలను సమాజానికి అందించారన్నారు. ప్రజా సమస్యలపై స్పందించడం తో పాటు ప్రకృతి విపత్తుల సమయంలోనూ ఈనాడు సంస్థ ప్రజలకు అండగా నిలిచిందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాజధానికి పేరు నిర్ణయించే సమయంలో లోతుగా అధ్యయనం చేసి అమరా వతి అనే పేరును సూచించారని గుర్తు చేశారు. రాజధాని నిర్మాణానికి రూ.10 కోట్లు, కరోనా సమయంలో రాష్ట్రానికి మరో రూ.10 కోట్లు విరాళంగా అందించారని తెలిపారు. ప్రతి రాత్రి 9 గంటలకు ఈటీవీ వార్తలు చూసి ప్రజలు సమాచారాన్ని తెలుసు కునే స్థాయిలో ఆ సంస్థ విశ్వసనీయత సంపాదించిందని గుర్తు చేశారు.

ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా తలవంచలేదు...

ఎన్ని కష్టాలు, ఒత్తిళ్లు ఎదురైనా రామోజీరావు ఎవరికీ తలవం చలేదని పేర్కొన్నారు. కోట్లాది మంది పాఠకుల విశ్వాసమే ఆయన కు బలమైన శక్తిగా నిలిచిందని తెలిపారు. విచారణల పేరుతో ఇబ్బందులకు గురిచేసినా, అనారోగ్యంతో మంచంపై ఉన్న వీడియోలను విడుదల చేసి అవమానించే ప్రయత్నాలు చేసినా ఆయన తన పోరాట పంథాను వీడలేదని పేర్కొన్నారు. విలువల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా నిలబడిన వ్యక్తి రామోజీ రావు అని కొనియాడారు. ఆయన జయంతి కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకావడం రామోజీరావుకు దక్కిన గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు.

తొమ్మిది రంగాల్లో విశిష్టులకు పురస్కారాలు

జర్నలిజం, కళలు-సంస్కృతి, గ్రామీణాభివృద్ధి-వ్యవసాయం, మహిళా సాధికారత, సైన్స్-టెక్నాలజీ, యూత్ ఐకాన్, సామాజిక సేవ, విద్య, వైద్యరంగాల్లో విశిష్ట సేవలందించిన తొమ్మిది మంది కి కేంద్ర మంత్రి అమిత్‌షా, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, గవర్నర్ అబ్దుల్ నజీర్‌లు రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ అవార్డులు అందుకున్న వారంద రికీ నేతలు అభినందనలు తెలిపారు. రామోజీరావు పేరుతో పురస్కారం అందుకోవడం అవార్డు గ్రహీతల జీవితాల్లో మరపురా ని, విలువైన ఘట్టంగా నిలిచిపోతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రులు శ్రీనివాసవర్మ, కిషన్‌రెడ్డి, రామ్మోహన్ నాయుడు, రామోజీ గ్రూప్ సీఎండీ సీహెచ్ కిరణ్, రామోజీరావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



చైతన్యరథం

రామోజీ సేవలు దేశానికి స్ఫూర్తి

ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా ఎదురొడ్డి నిలిచారు - ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానానికి హాజరైన కేంద్ర హోంమంత్రి అమిత్ షా





విజయవాడ(చైతన్యరథం): రామోజీరావు 90వ జయంతిని పురస్కరించుకుని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వ్యక్తులకు ఆయన పేరిట అవార్డులు అందించడం అభినందనీయమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. రామోజీరావు 90వ జయంతిని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహించిన రామో జీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు వ్యక్తులు తమ కృషితో సంస్థలుగా, వ్యవస్థలుగా మారిపోతారని.. వారి సేవలు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తాయని చెప్పారు. అలాంటి మహోన్నత వ్యక్తుల్లో రామోజీ రావు ఒకరని పేర్కొన్నారు. రామోజీరావును రామ్‌నాథ్ గోయెంకా వంటి విశిష్ట పాత్రికేయులతోనే పోల్చగలమన్నారు. మారుతున్న కాలానికి, సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా రామోజీరావు తన సంస్థలను అభివృద్ధి చేశారని వివరించారు. ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా పత్రికను ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలిపా రని చెప్పారు. రామోజీతో గతంలో తన అనుబంధాన్ని గుర్తు చేశా రు. ప్రపంచవ్యాప్తంగా రష్యా-ఉక్రెయిన్, అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధాల కారణంగా పలు దేశాలు సంక్షోభాలను ఎదుర్కొంటున్నా భారత్ ఆర్థికంగా వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం గత 12 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. గతంలో ఏటా వేల సంఖ్యలో నక్సల్ దాడులు జరిగేవని, ప్రస్తుతం ఆ పరిస్థితి పూర్తిగా మారిందని తెలిపారు.

వచ్చే పదేళ్లలో అగ్రస్థానంలో ఏపీ

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ నిరంతరం అభివృద్ధి చెందుతోందని అమిత్ షా ప్రశంసించారు. రెవెన్యూ లోటు ఉన్న రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యమవుతుందా అని తొలుత భావించానని, అయితే చంద్రబాబు రాష్ట్రాన్ని మళ్లీ గాడి లో పెట్టారని తెలిపారు. దేశంలోని రాష్ట్రాల అభివృద్ధి గణాంకా లను తాను నిశితంగా పరిశీలిస్తుంటానని, వచ్చే పదేళ్లలో చంద్ర బాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా అగ్రస్థానానికి చేరుతుందని ధీమా వ్యక్తం చేశా రు. విశాఖపట్నంలో గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబ డి పెట్టడం రాష్ట్రానికే కాకుండా దేశానికి గర్వకారణమని ప్రశంసించారు. అమెరికా వెలుపల గూగుల్ ఏర్పాటు చేయనున్న తొలి డేటా సెంటర్ ప్రాజెక్టు దేశ డిజిటల్ రంగానికి కీలకమవు తుందని పేర్కొన్నారు. విశాఖ తీరంలో సముద్రగర్భం నుంచి ఏర్పాటు చేస్తున్న సబ్‌సీ కేబుల్ కూడా అత్యంత ప్రాధాన్యమైన ప్రాజెక్టు అని వివరించారు. రాష్ట్రానికి తొలి సెమీకండక్టర్ యూని ట్, స్టీల్ ఫ్యాక్టరీలు, అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమా నాశ్రయం వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. రెండున్నరేళ్లలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రానికి రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చిందని ప్రశంసించా రు. గతంలో కొందరి తప్పులతో నిలిచిపోయిన పోలవరం ప్రాజె క్టును తిరిగి పునరుద్ధరించి రైతులకు, ప్రజలకు నీరందించేందుకు సీఎం కృషి చేస్తున్నారని చెప్పారు.







రామోజీరావు ప్రతిఒక్కరికీ ఆదర్శం

ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానంలో పవన్‌కళ్యాణ్

విజయవాడ(చైతన్యరథం): మన కోసం మనం సాధించేది విజయం.. సమాజం కోసం మనం చేసేది భావితరాలకు అందిం చే స్ఫూర్తి..అలాంటి స్ఫూర్తినిచ్చిన వ్యక్తి రామోజీరావు. ఆయన అడుగు జాడలు, స్ఫూర్తి ప్రతిఒక్కరిలో ఆదర్శం అని డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు. విజయవాడలో నిర్వహించిన రామోజీ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక వ్యక్తి తన జీవితంలో సాధించిన విజయం కంటే, తన వల్ల సమాజంలో వచ్చిన మార్పు చాలా గొప్పది. ప్రతిభ, పట్టుదల, సేవాభావంతో ఎన్నో జీవితాల్లో మార్పు తీసు కొస్తున్న వ్యక్తులను గుర్తించి గౌరవించడం చాలా గొప్ప విషయం. అలాంటి వ్యక్తులను ఒకే వేదికపై సత్కరిస్తున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. ప్రతిభామూర్తులకు, సమాజ హితమే లక్ష్యంగా పనిచేస్తున్న వారికి రామోజీ ఎక్సలెన్స్ అవార్డులు అర్థవంతమైన వేదిక. ఈ ఆవార్డుల వెనుక గొప్ప ఆలోచనకు స్ఫూర్తినిచ్చిన రామోజీరావు గారిని మనస్ఫూర్తిగా స్మరించుకోవాలి. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన ఆయన తన కృషి పట్టుదలతో, ఈనాడు- ఈటీవీ వంటి సంస్థలను నిర్మించారు. ఆసియాలోనే ప్రముఖమైన సినీ నిర్మాణ. కేంద్రంగా రామోజీ ఫిల్మ్ సిటీని అభివృద్ధి చేశారు. తెలుగు పత్రికా రంగానికి, తెలుగు భాషకు చేసిన సేవలు గుర్తించుకోదగినవి. పని పట్ల ఆయన అంకితభా వం, క్రమశిక్షణ. కొత్తగా ఆలోచించేతత్వం నేటి తరానికి స్ఫూర్తి దాయకం. రెండు, మూడు సందర్భాల్లో రామోజీరావు గారిని ప్రత్యేకంగా కలిశాను. వారితో పాటు, వారి కుటుంబసభ్యులతో కలిసి ఆనాడు పంచుకున్న సందర్భాలు ఇప్పటికీ సజీవంగా ఉన్నా యి. ముఖ్యంగా "ఈనాడు" దినపత్రిక'లో సామాజిక స్పృహ కలి గిన కార్యక్రమాలపై ప్రజలకు ఎలా అవగాహన కల్పించారో నాకు వివరించారు. ఆయన స్మారకార్థం నిర్వహిస్తున్న ఈ అవార్డుల వేడుకలో పాల్గొనడం గర్వంగా భావిస్తున్నా అని తెలిపారు. ఆవార్డులు అందుకున్న ప్రతిఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం మీ కృషికి లభించిన గుర్తింపు మాత్రమే కాదు.. మీ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రోత్సాహం. మీ విజయాలు మరింత మందికి స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు.



రెండో దశ పంచాయతీ ఎన్నికలకు


నోటిఫికేషన్ విడుదల

రేపటి నుంచి నామినేషన్ల పర్వం - 29న పోలింగ్..అదేరోజు ఫలితాల

విజయవాడ (చైతన్యరథం): ఏపీలో గ్రామ పంచాయతీ రెండో విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైంది. రెండో విడత ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా అధికారిక ప్రకటన జారీ చేశారు. రాష్ట్రంలోని 27 జిల్లాల పరిధి లో ఎంపిక చేసిన మండలాల్లోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచుల ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయింది. నవంబరు 18 నుంచి రెండో విడత నామినేషన్ల స్వీకరణ ప్రారం భంకానుంది. నవంబరు 29న రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరగనుండగా.. అదేరోజు మధ్యాహ్నం కౌంటింగ్, ఫలితాలు వెల్లడికానున్నాయి. అక్టోబరు 14న ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగా, నవంబరు 13న తొలి విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ అయింది. ప్రస్తుతం తొలి విడత నామినేషన్ల ప్రక్రియ(నవంబరు 15 నుంచి 17 వరకు) కొనసాగుతోంది.

ఉప సర్పంచ్ ఎన్నిక

ఫలితాలు ప్రకటించిన రోజే (నవంబర్ 29న) ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించనున్నారు. ఏదైనా కారణంతో ఫలితాల రోజు న ఉప సర్పంచ్ ఎన్నిక జరగకపోతే, మరుసటి రోజు (సెలవు దినమైనప్పటికీ) తప్పనిసరిగా నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించింది. అవసరమైన చోట్ల నవంబరు 30న (ఉదయం 7.00 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు) రీపోలింగ్ నిర్వహించి, మధ్యాహ్నం 2.00 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. రీపోలింగ్ జరిగిన పంచాయతీల్లో ఆ ఫలితాలు వెలువడిన తర్వాతే ఉప సర్పంచ్ ఎన్నిక



నిర్వహించాల్సి ఉంటుంది.

కోర్టు స్టే ఉన్న.. పరిపాలనా, న్యాయపరమైన అడ్డంకులు ఉన్న గ్రామ పంచాయతీలు, పదవులకు ఎన్నికల నోటీసు జారీ చేయవద్దని కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు ఎస్ఈసీ ఆదేశాలు జారీ చేసింది.

ఎన్నికలు జరిగే జిల్లాలు ఇవే

ఉత్తరాంధ్ర: శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని ఎంపిక చేసిన మండలాల్లో రెండో విడత ఎన్నికలు.

గోదావరి జిల్లాలు: పోలవరం, తూర్పు గోదావరి, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లోని పలు మండలాల్లో పంచాయతీ పోరు.

కోస్తాంధ్ర: కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల, మార్కాపురం, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లోని నిర్దేశిత మండలాల్లో ఎన్నికల నిర్వహణ.

రాయలసీమ: తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, వైఎస్ఆర్ కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లా ల్లోని పలు మండలాల్లో రెండో విడత పోలింగ్.

రెండో విడత పూర్తి ఎన్నికల షెడ్యూల్

- ఫారమ్-1లో ఎన్నికల నోటీసును రిటర్నింగ్ అధికారులు జారీ చేయనున్నారు. అదేరోజు వార్డు వారీ ఓటర్ల జాబితాను ప్రదర్శిస్తారు.
- నవంబరు 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ (ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు)
- నవంబరు 20 (సాయంత్రం 5.00 గం. వరకు): నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ
- నవంబరు 21 (ఉదయం 8.00 గం. నుంచి): అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ)
- నవంబరు 22 (సాయంత్రం 5.00 వరకు): తిరస్కరించిన నామినేషన్లపై సంబంధిత ఆర్డీవో (అప్పీలేట్ అధికారి) వద్ద అప్పీలు చేసుకునే అవకాశం
- నవంబరు 23: అప్పీలేట్ అధికారి ద్వారా అప్పీళ్ల పరిష్కారం.
- నవంబరు 24 (మధ్యాహ్నం 3.00 వరకు): అభ్యర్థిత్వాల ఉపసంహరణకు తుది గడువు
- నవంబరు 24 (మధ్యాహ్నం 3.00 తర్వాత): బరిలో నిలిచే అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ
- నవంబరు 29 (ఉదయం 7.00 నుంచి మధ్యాహ్నం 1.00 వరకు) గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహణ
- నవంబరు 29 (మధ్యాహ్నం 2.00 నుంచి): ఓట్ల లెక్కింపు ప్రారంభం, పూర్తయిన వెంటనే ఫలితాల ప్రకటన

తెలుగు వెలుగు రామోజీరావు

మంత్రి నారా లోకేష్ నివాళి



అమరావతి(చైతన్యరథం): ఈనాడు గ్రూపు సంస్థల అధినేత, అక్షరయోధుడు, పద్మవిభూషణ్ చెరుకూరి రామోజీరావు జయంతి సందర్భంగా మంత్రి నారా లోకేష్ ఘననివాళులర్పించారు. సాధారణ రైతు కుటుంబంలో జన్మించి స్వయంకృషితో రామోజీ రావు గారు ఉన్నత శిఖరాలకు ఎదిగారు. అసాధారణ పట్టుదల, క్రమశిక్షణ, కష్టపడే గుణం ఆయన సొంతం. మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. చివరిశ్వాస వరకూ ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేసిన రామోజీరావు జీవితం మనందరికీ మార్గదర్శకం. తెలుగు వెలుగు రామోజీరావు జయంతి సందర్భం గా ఆయన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

ఐసీసీ చైర్మన్‌గా రెండోసారి జై షా ఎంపిక

అభినందనలు తెలిపిన మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): ఐసీసీ చైర్మన్‌గా జై షా రెండోసారి పునర్నియామకం అయ్యారు. బాలిలో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. జై షా పేరును ఐసీసీ డైరెక్టర్లు ప్రతిపాదించారు. ఐసీసీ చైర్మన్‌గా జై షా రెండోసారి ఎన్నికవడంపై మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా లోకేష్ పోస్టు పెట్టారు. 'నా మిత్రుడు జై షా ఐసీసీ చైర్మన్‌గా రెండోసారి నియమితులవడం చూసి చాలా సంతోషంగా ఉంది. ఆయన ఏకగ్రీవంగా తిరిగి ఎన్నికవడం, క్రికెట్ ప్రపంచం మొత్తం జై షాపై ఉంచిన నమ్మకానికి నిదర్శనం. ఆయన ఎన్నిక భారతదేశానికి గర్వ కారణం. ఈ క్రీడను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లడంలో జై షాకు సంపూర్ణ విజయం చేకూరాలని ఆకాంక్షిస్తున్నాను' అని పేర్కొన్నారు.

మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌లో

టీడీపీ మేయర్ అభ్యర్థి నామినేషన్

- కూటమి శ్రేణులతో భారీ పాదయాత్ర

మంగళగిరి(చైతన్యరథం): మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ మేయర్ పదవికి కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పేరం ఏడుకొండలు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పేరం ఏడుకొండలు మాట్లాడుతూ తనకు మేయర్ అభ్యర్థిత్వాన్ని కేటా యించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నగర అభివృద్ధికి, ప్రజాసేవ కు అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజ యరావు, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్





డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అక్వాన్ పట్ల అప్రమత్తం

- రైతులు, మత్స్యకారుల రక్షణకు పటిష్ట చర్యలు
- 23.87 లక్షల హెక్టార్ల వ్యవసాయ పంటలపై ప్రత్యేక దృష్టి
- తీరప్రాంత 10 జిల్లాల్లో 9.51 లక్షల హెక్టార్ల పంటల రక్షణకు ప్రాధాన్యం
- 16 జిల్లాల్లో 2.69 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటలకు ముందస్తు రక్షణ చర్యలు
- 30,808 బోట్లలో తీరానికి చేరిన 30,635 బోట్లు..
- మిగిలిన 173 బోట్లపై నిరంతర పర్యవేక్షణ
- మత్స్యకారులకు 1.08 లక్షల వాయిస్ హెచ్చరికలు..
- 350 ల్యాండింగ్ కేంద్రాల్లో అప్రమత్తం
- పంట నష్టంపై 24 గంటల్లో ప్రాథమిక నివేదికలు.. రైతులకు ఎప్పటికప్పుడు సూచనలు
- వ్యవసాయ, ఉద్యాన, మత్స్యశాఖ ఉన్నతాధికారులకు మంత్రి కింజరాపు ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): అక్వాన్ తుఫాను ప్రభావంతో రాష్ట్రంలో భారీ వర్షాలు, ఈదురుగాలులు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. పంటలకు నష్టం జరగకుండా, మత్స్యకారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులు, మత్స్యకారులకు అండగా ఉంటుందని తెలిపారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యానికీ తావివ్వొద్దని స్పష్టం చేశారు.

23.87 లక్షల హెక్టార్ల వ్యవసాయ పంటలపై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో నవంబర్ 14 నాటికి 21.32 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ పంటలు పొలాల్లో ఉండగా, 2.55 లక్షల హెక్టార్లలో రబీ పంటలు వేశారని మంత్రి తెలిపారు. మొత్తం 23.87 లక్షల హెక్టార్లలో పంటలు ఉన్నాయని, ఇందులో వరి 13.60 లక్షల హెక్టార్లు, కంది 4.42 లక్షల హెక్టార్లు, పత్తి 1.92 లక్షల హెక్టార్లలో సాగులో ఉన్నాయని వివరించారు. ముఖ్యంగా తీరప్రాంతంలోని 10 జిల్లాల్లో 9.51 లక్షల హెక్టార్లలో పంటలు ఉండగా, అందులో 9.16 లక్షల హెక్టార్లలో వరి పంట ఉందన్నారు. కోతకు సిద్ధంగా ఉన్న వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలను వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందుగానే సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా కాలువలు శుభ్రం చేయాలని, భారీ వర్షాల సమయంలో ఎరువులు, పురుగుమందుల పిచికారీ నిలిపివేయాలని తెలిపారు. వర్షాలు తగ్గి నేల అనుకూలంగా మారిన తర్వాతే రబీ విత్తనాలు వేయాలని సూచించారు.

16 జిల్లాల్లో 2.69 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటల రక్షణకు చర్యలు

తుఫాను ప్రభావానికి గురయ్యే అవకాశమున్న 16 జిల్లాల్లో 2,69,831 హెక్టార్ల ఉద్యాన పంటలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఇందులో మిరప 1,08,615 హెక్టార్లు, కొబ్బరి 98,526 హెక్టార్లు, పసుపు 24,469 హెక్టార్లతో



పాటు అరటి, బొప్పాయి, కూరగాయల పంటలు ఉన్నాయని తెలిపారు. పల్నాడు, కోనసీమ, మార్కాపురం, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. అరటి, బొప్పాయి మొక్కలకు ఊతం ఏర్పాటు చేయాలని, కోతకు సిద్ధమైన పంటలను ముందుగానే మార్కెట్లకు తరలించాలని సూచించారు. నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవడంతో పాటు శాస్త్రవేత్తల సూచనలను రైతులకు చేరవేయాలని ఆదేశించారు.

సముద్రంలోని 173 బోట్లపై నిరంతర పర్యవేక్షణ

రాష్ట్రంలోని 1,053 కిలోమీటర్ల తీరప్రాంతంలో ఉన్న 12 జిల్లాల్లో మత్స్యశాఖ యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు మంత్రి తెలిపారు. మొత్తం 30,808 బోట్లలో నవంబర్ 16 ఉదయం 10 గంటల నాటికి 30,635 బోట్లు సురక్షితంగా తీరానికి చేరాయని, మిగిలిన 173 బోట్లను కూడా క్షేమంగా తీరం చేర్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. కాకినాడలో 78, బాపట్లలో 38, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో చెరో 24, కృష్ణా జిల్లాలో 9 బోట్లు సముద్రంలో ఉన్నాయని వివరించారు. మత్స్యకారులకు ఇప్పటికే 1,08,250 వాయిస్ హెచ్చరికలు పంపించామని, 8,217 బోట్లను నాభిమిత్ర వ్యవస్థ ద్వారా ట్రాక్ చేస్తున్నామని చెప్పారు. తీరప్రాంతంలోని 555 మత్స్యకార గ్రామాలు, 350 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాల్లో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

ఆక్వా రైతులు అప్రమత్తంగా ఉండాలి

తుఫాను సమయంలో మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని మంత్రి సూచించారు. ఆక్వా రైతులు చెరువుల గట్లను బలోపేతం చేసుకోవాలని, నీటిలో ఆక్సిజన్, పీహెచ్, లవణీయత స్థాయిలను పర్యవేక్షించాలని తెలిపారు. బోట్లు, వలలు, విద్యుత్ పరికరాలను సురక్షితంగా ఉంచుకోవాలన్నారు. అన్ని హేచరీలతో పాటు 1,446 అంతర్గత మత్స్యకార సహకార సంఘాలకు ముందస్తు సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు.

పంట నష్టాల నమోదులో నిర్లక్ష్యం వద్దు

తుఫాను ప్రభావంతో ఉద్యాన పంటలకు నష్టం జరిగితే 24 గంటల్లో ప్రాథమిక నివేదికలు, వారం రోజుల్లో రైతులవారీగా పూర్తి వివరాలు అందించాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ పంటల నష్టాలను రెవెన్యూ శాఖతో కలిసి అంచనా వేయాలని, 33 శాతానికి మించి నష్టం జరిగిన పంటలకు నిబంధనల ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌ల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, వ్యవసాయ పంటల పరిస్థితిపై ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు, సాయంత్రం 5 గంటలకు APAIMS యాప్‌లో నివేదికలు నమోదు చేయాలని తెలిపారు. రైతులకు 155251 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా అవసరమైన సూచనలు అందించాలన్నారు. రైతులు పండించిన పంటలను, మత్స్యకారుల ప్రాణాలను, జీవనోపాధిని కాపాడటమే ప్రభుత్వ తొలి ప్రాధాన్యమని, విపత్తు సమయంలో అధికారులు పూర్తి బాధ్యతతో పనిచేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

అక్వాన్ తుపానుపై విద్యుత్ శాఖ అప్రమత్తం

ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్న మంత్రి గొట్టిపాటి

అమరావతి (చైతన్య రథం): అక్వాన్ తుపాను ముప్పు నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తుపాను ప్రభావంతో విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.

సోమవారం ఏపీఈపీడీసీఎల్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆయన ఈమేరకు దిశానిర్దేశం చేశారు. ఇటీవల సంభవించిన తుపాన్ల సమయంలో ఎదురైన పరిస్థితులు, విద్యుత్ పునరుద్ధరణలో ఎదురైన సవాళ్లను దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని మంత్రి సూచించారు.

ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు నేలకూలినా, తీగలు తెగిపడినా వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలన్నారు. ఇందుకోసం అవసరమైన స్తంభాలు, కండక్టర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాలను ముందుగానే ప్రభావిత ప్రాంతాలకు తరలించి అందుబాటులో ఉంచుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, పునరుద్ధరణ పనులను ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిర్లక్ష్యానికి ఏమాత్రం తావులేదని, తుపాను సమయంలో ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలూ తీసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా తెగిపడిన విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడే పరిస్థితులు ఉంటే వినియోగదారులకు ముందుగానే సమాచారం అందించాలని మంత్రి ఆదేశించారు. సరఫరా నిలిచిన ప్రాంతాలు, పునరుద్ధరణకు పట్టే సమయం తదితర వివరాలను ప్రజలకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. తుపాను ప్రభావాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని గొట్టిపాటి రవికుమార్ అధికారులకు సూచించారు.

స్థానిక ఎన్నికల్లోనూ కూటమి విజయ పరంపర కొనసాగుతుంది

- 2029 ఎన్నికల ఫలితాలకు ఇప్పటి స్థానిక ఎన్నికల విజయాలే సూచిక..
- గొడ్డలి పార్టీని రాజకీయంగా సమాధి చేసేలా ప్రజాతీర్పు

పాలకొల్లు (చైతన్య రథం): రాష్ట్రంలో జరగబోయే మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి విజయమే ఖాయమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనకు స్థానిక సంస్థల ఎన్నికల విజయాన్ని ప్రజలు రిటర్న్ గిఫ్ట్‌గా ఇచ్చారని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లోనూ ఇదే తరహా ఫలితాలు పునరావృతం కాబోతున్నాయని, 2029 ఎన్నికల ఫలితాలకు ఇప్పటి స్థానిక ఎన్నికల విజయాలు సూచికగా నిలుస్తాయని అన్నారు.

పాలకొల్లు మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా ఉషారాణి, కౌన్సిలర్ అభ్యర్థుల నామినేషన్ల దాఖలు కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిర్వహించిన భారీ మోటార్ సైకిల్ ర్యాలీలో పాల్గొని కూటమి శ్రేణుల్లో ఉత్సాహం నింపారు. ఈ ఎన్నికల్లో వార్ వన్‌సైడ్ అయ్యేలా, గొడ్డలి పార్టీని



రాజకీయంగా పూర్తిగా సమాధి చేసేలా ప్రజలు తీర్పు ఇవ్వనున్నారని వ్యాఖ్యానించారు. అధికార పార్టీని గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమనే తారక మంత్రాన్ని విజ్ఞులైన రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకున్నారని మంత్రి పేర్కొన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్‌ను ట్రిపుల్ ఇంజన్ సర్కార్‌గా మార్చారని, ప్రస్తుత ఎన్నికల్లోనూ అదే ఫలితం పునరావృతం కానుందని అన్నారు. కూటమి సమర్థ నాయకత్వం, జవాబుదారీతనంతో పాటు అభివృద్ధి, సంక్షేమం అనే జోడు గుర్రాలపై పాలన సాగిస్తున్న తీరుకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో శాంతిభద్రతలకు, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నామని చెప్పారు. గొడ్డలి పార్టీ అధికారంలోకి వస్తే ఆస్తులకు రక్షణ ఉండదని, శాంతిభద్రతలు క్షీణిస్తాయని ప్రజలు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే గత ప్రభుత్వ హయాంలోని అరాచకాలను అరికట్టామని పేర్కొన్నారు. నాటి పాలనలోని పరిస్థితులను, ప్రస్తుత కూటమి పాలనలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు ఎప్పటికప్పుడు బేరీజు వేసుకోవాలని అన్నారు.

ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు కూటమికి అందించిన అఖండ మెజారిటీని, అద్భుత విజయాన్ని ఎప్పటికీ గుండెల్లో పెట్టుకుంటామని పేర్కొన్నారు.

రూ.75 కోట్ల విలువగల మందులు,

వైద్య అవసరాల కొనుగోలుకు నిర్ణయం

- మూడున్నర కోట్ల హిమోగ్లోబిన్ స్ట్రిప్స్ కొనుగోలుకు సూత్రప్రాయ అంగీకారం
- ముడిసరుకుల ధరల పెంపుతో పెరిగిన మందుల రేట్లు
- టెండర్ల నిర్ణయాల్లో పైరవీలు, బెదిరింపులకు లొంగవద్దని మంత్రి సత్యకుమార్ ఆదేశం

అమరావతి (చైతన్య రథం): వివిధ వైద్యారోగ్య సేవలకు అవసరమైన 31 రకాల మందులు, ఇతర అవసరాలకోసం సుమారు రూ.75కోట్లు వెచ్చించేందుకు వైద్యారోగ్యశాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన టెండర్లను పరిశీలించి, నియమాల మేరకు మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలోనే బీఎఫ్‌సీ (బిడ్ ఫైనలైజేషన్ కమిటీ) తాజాగా ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

కొనుగోళ్ల వివరాలు

నులిపురుగుల నివారణకు రూ.7.52 కోట్ల వ్యయంతో 6 కోట్ల 51లక్షల అల్బెండజోల్ మాత్రల కొనుగోలును బీఎఫ్‌సీ ఆమోదించింది.జ్వరం నివారణ నిమిత్తం రూ.3.18కోట్ల వ్యయంతో 9కోట్ల 61లక్షల పారాసెటమాల్ 500 ఎం.జి. మాత్రలను, గుండె ఆరోగ్యానికి సంబంధించి అత్యవసర పరిస్థితుల్లో వినియోగానికి రూ.1.50 కోట్ల వ్యయంతో 17 లక్షల 90వేల హైడ్రోకార్టిజోన్ ఇంజెక్షన్లను కొనుగోలు చేస్తారు. ఈరీతిన రేట్ కాంట్రాక్టు పద్ధతిలో రెండేళ్లలో 26 రకాల మందుల కోసం సుమారు రూ.29 కోట్ల వ్యయం కానుంది. దీనికి అదనంగా మరో 5 రకాల మందులను మూడు నెలల అవసరాలకోసం సుమారు రూ.15 కోట్ల వ్యయంతో కొనుగోలు చేస్తారు. ముడి సరుకుల ధరలు పెరగడంతో ఈ మందుల రేట్లు కొంతమేర పెరిగినట్లు బీఎఫ్‌సీ తెలిపింది.

మూడున్నర కోట్ల హెచ్‌బీ స్ట్రిప్స్ కొనుగోలు

రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిని సూచించే మూడున్నర కోట్ల డిజిటల్ ఇన్వేజివ్ హిమోగ్లోబిన్ స్ట్రిప్స్ కొనుగోలుకు బీఎఫ్‌సీ సూత్రప్రాయంగా అంగీకరించింది. ఎల్-1 టెండర్ ధర మేరకు ఇందుకు మొత్తం వ్యయం అంచనా దాదాపు రూ. 33 కోట్లు. వీటి సరఫరా కోసం రెండు బిడ్లు రాగా, సాంకేతిక కారణాల వల్ల ఒకే బిడ్ అర్హత పొందింది. ఈ బిడ్ ధర ఒక్కో స్ట్రిప్‌కు రూ. 9.45. టెండర్ నియమాల మేరకు సీడీఎస్‌సీఓ క్లాస్-సి సర్టిఫికెట్, విద్యుత్ వ్యవస్థకు సంబంధించిన ఐఈసీ సర్టిఫికెట్, ఖచ్చితత్వ నిర్ధారణకు అవసరమైన పబ్లికేషన్లు, ఆటోమేటెడ్ డేటా ట్రాన్స్‌ఫర్, ఏబీడీఎం అనుగుణతకు సంబంధించిన సర్టిఫికెట్లు పొందుపర్చనందున రెండో బిడ్ అనర్హతకు గురైంది.

2023 టెండర్లలో ఒక్క స్ట్రిప్ రూ.6.36 చొప్పున స్ట్రిప్‌లను సరఫరా చేసిన ఫ్రిగ్ నేనో సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ దాఖలు చేసిన బిడ్ సాంకేతిక అర్హతను పొందింది. ప్రస్తుత టెండర్లలో అనర్హతకు గురైన కంపెనీ గత టెండర్లలో స్ట్రిప్‌కు రూ. 6.38 చొప్పున ఎల్-2గా నిలిచింది. ప్రస్తుత టెండర్లలో ఎల్-1గా నిలిచిన కంపెనీ కోట్ చేసిన ధరపై ఆ కంపెనీతో చర్చించి తుది నిర్ణయాన్ని తీసుకోవాలని బీఎఫ్‌సీ నిర్ణయించింది.



ధర పెరుగుదలకు కారణాలు

గతానికి భిన్నంగా.. ఆధునాతన పరికరాలు, డిజిటల్ అనుసంధానం, ఆటో డిస్పోజబుల్ లాన్సెట్లు (రక్త సేకరణకు ఉపయోగించే సూదులు), శిక్షణ మరియు సాంకేతిక సేవలతో కూడిన సమగ్ర డిజిటల్ హిమోగ్లోబిన్ మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసే విధంగా ప్రస్తుత టెండర్‌ను రూపొందించడంతో గతం కంటే, ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ప్రస్తుత స్ట్రిప్ ధర కొంత మేరకు పెరిగింది.

గతంలోనూ, ధర తక్కువగా ఉన్న ఇతర రాష్ట్రాల్లోనూ హిమోగ్లోబిన్ స్ట్రిప్స్‌తో పాటు రక్త సేకరణకు ట్విస్ట్ లాన్సెట్లను కొనుగోలు చేయడం జరిగింది. ఒకటి కంటే ఎక్కువసార్లు ఉపయోగించే వీలున్న ఈ సూదుల ద్వారా ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలున్నందున.. అలా వీలుకాని, ధర ఎక్కువైన ఆటోమేటిక్ డిసేబుల్డ్ లాన్సెట్లను ప్రస్తుత టెండర్ ద్వారా కొనుగోలు చేయడం జరుగుతోంది. దీనికి అదనంగా ప్రతి 1500 స్ట్రిప్స్ కొనుగోలుకు దాదాపు రూ. 2,700 ఖరీదు చేసే ఒక హిమోగ్లోబినో మీటరు ప్రభుత్వానికి ఉచితంగా లభిస్తుంది. ప్రజల్లో హిమోగ్లోబిన్ స్థాయిపై రాష్ట్రవ్యాప్త ట్రాకింగ్ కోసం ఈ స్ట్రిప్ ఏబీడీఎంకు అనుగుణంగా పనిచేస్తుంది. తద్వారా నిరంతర పర్యవేక్షణకు రాష్ట్రవ్యాప్తంగా డేటా అనుసంధానం వీలవుతుంది. మీటర్లు, స్ట్రిప్‌ల వినియోగంపై దాదాపు 25,000 మంది ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలకు ఎంపికైన సరఫరా కంపెనీ రెండు సార్లు శిక్షణ ఇస్తుంది. ఇటువంటి నిబంధనలు లేని రాష్ట్రాల్లో స్ట్రిప్ ధర సహజంగానే తక్కువగా ఉంటుందని అధికారులు వివరించారు.

బెదిరింపులకు భయపడొద్దన్న మంత్రి

వైద్యారోగ్య శాఖకు సంబంధించిన టెండర్ల నిర్ణయాక విషయంలో కొంతమంది పాత్రికేయులు తరచుగా జోక్యం చేసుకుంటూ, తమను పదే పదే బెదిరింపులకు గురిచేస్తున్నారని సంబంధితఅధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రస్తుత టెండర్ విషయంలో కూడా అనర్హతకు గురైన కంపెనీని ఏదో విధంగా పరిగణనలోకి తీసుకుని సప్లై ఆర్డర్ వచ్చేలా చూడాలని, లేకుంటే వ్యతిరేక వార్తలు రాస్తామని బెదిరించారని అధికారులు తెలిపారు. దీంతో దిగ్భ్రాంతికి గురైన మంత్రి అట్టి పైరవీలకు తావివ్వకుండా, బెదిరింపులకు వెరవకుండా నియమాల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ముమ్ముందు అలాంటి సమస్యలు ఎదురైతే ఆయా యాజమాన్యాల దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి అన్నారు.

పీఏలే వేల కోట్లు మేస్తే..

యజమానులు లక్షల కోట్లు తినరా?

- జగన్, చుట్టూ ఉన్నవారి అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతోంది
- టిఫిన్ బండి నడుపుకున్న వ్యక్తికి వందల కోట్ల ఆస్తులెలా వచ్చాయి?
- వైసీపీ నేతల అవినీతి అక్రమాలపై వెబ్ సిరీస్ తీస్తే అంతం ఉండదు
- మంత్రి కొల్లు రవీంద్ర ఘాటు విమర్శలు

మంగళగిరి (చైతన్య రథం): మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. జగన్‌తో పాటు ఆయన చుట్టూ ఉన్నవారి అవినీతి బాగోతాలు బయటపడుతున్నాయని, కేవలం రెండు లక్షల రూపాయల జీతం తీసుకునే ఉద్యోగుల కుటుంబ సభ్యులు, అనుయాయుల పేర్లపై వందల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. పీఏలే వేల కోట్లు దోచుకుంటే, వాటి వెనుక ఉన్న యజమానులు ఇంకెన్ని లక్షల కోట్లు దోచుకున్నారో ప్రజలు ఆలోచించాలని వ్యాఖ్యానించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. నాడు తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని సూట్‌కేస్ కంపెనీల ద్వారా వ్యవస్థలను ప్రభావితం చేసినట్లే, గత ఐదేళ్లలో తాడేపల్లి ప్యాలెస్ కేంద్రంగా అవినీతి సామ్రాజ్యాన్ని నడిపించారని ఆరోపించారు. పలువురు ఐఏఎస్ అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారవేత్తలను అవినీతి ఊబిలోకి దింపిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని విమర్శించారు. జగన్ కార్యాలయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన వ్యక్తులు నేడు వందల కోట్ల రూపాయల అక్రమ ఆస్తులతో పట్టుబడుతున్నారని పేర్కొన్నారు. ఒక సాధారణ టిఫిన్ బండి నడుపుకునే వ్యక్తికి వందల కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయో సమాజం మొత్తం చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో మద్యం కుంభకోణం, ఇసుక, మైనింగ్, భూకబ్జాల రూపంలో భారీ దోపిడీ జరిగిందని ఆరోపించారు. కిందిస్థాయి వ్యక్తుల దగ్గరే వందల కోట్లు బయటపడుతుంటే, వీటన్నింటికీ యజమానిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి ఇంకెన్ని లక్షల కోట్లు దోచుకున్నారో అర్థం చేసుకోవచ్చని వ్యాఖ్యానించారు. ఈ అక్రమాల వెనుక ఉన్న అసలు శక్తులు ఎవరో త్వరలోనే పూర్తిస్థాయిలో బయటపడతాయని స్పష్టం చేశారు. ప్రజాధనాన్ని దోచుకున్న ఏ ఒక్కరూ చట్టంనుంచి తప్పించుకోలేరని, బాధ్యులందరిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



వైసీపీ హయాంలో దోచుకున్న సొమ్ము విదేశీ వ్యాపారాల్లో పెట్టుబడి

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దోచుకుని, ఆ సొమ్మును విదేశాల్లోని వ్యాపారాల్లో పెట్టుబడిగా పెట్టారని మంత్రి కొల్లు రవీంద్ర ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయని, నాడు జరిగిన ఆర్థిక అక్రమాల మూలాలు నేడు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో దోచుకున్న సొమ్మును దక్షిణాఫ్రికాలోని మద్యం, మైనింగ్ వ్యాపారాల్లో పెట్టుబడిగా పెట్టారని విమర్శించారు. అలాగే, మాజీ ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలకంగా పనిచేసిన వ్యక్తులు ఫిలిప్పీన్స్, థాయిలాండ్, మలేషియా వంటి దేశాలకు నిధులను మళ్లించారని ఆరోపించారు. ఆ సొమ్మును తిరిగి దేశంలోకి తెచ్చుకోవడానికి సాఫ్ట్‌వేర్ కంపెనీలు, సూట్‌కేస్ కంపెనీలను సృష్టించి, పెట్టుబడుల రూపంలో మార్చారని, కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నిధులు మళ్లించి షోరూమ్‌లు, భూములు కొనుగోలు చేశారని పేర్కొన్నారు. తన అడుగులకు మడుగులొత్తే అనుయాయులకు వందల కోట్లు దోచిపెట్టారని ఆరోపించారు. ఇటీవల జగన్మోహన్ రెడ్డి సమీప బంధువు వివాహంలో కేవలం మద్యం కోసమే వందల కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. మరోవైపు, ఆస్తిలో వాటా అడిగినందుకు సొంత చెల్లిని, తల్లిని ఇంటి నుంచి బయటకు పంపడమే కాకుండా, మేనకోడలి వివాహానికి కూడా సహకరించలేదని ఆరోపించారు.

గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన 'జే బ్రాండ్స్' మద్యం కారణంగా రాష్ట్రంలో దాదాపు 30 వేల మందికి పైగా మహిళలు చిన్న వయసులోనే వితంతువులుగా మారారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. నాసిరకం మద్యం వల్ల అనేకమందికి కిడ్నీ, లివర్ సమస్యలు, బ్రెయిన్ స్ట్రోక్‌లు వచ్చి ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. ఐదేళ్ల పాటు సాగించిన దాడులు, విధ్వంసాలు, దోపిడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడిందని,డిపాజిట్లు కూడా దక్కవనే భయంతోనే ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

జగన్ అవినీతి బాగోతాలపై వెబ్ సిరీస్ తీస్తే అంతం ఉండదు

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలు, దోపిడీలే ఆ పార్టీకి రాజకీయంగా సమాధి కట్టబోతున్నాయని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. నాడు ఓబులాపురం గనుల అక్రమాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ పుస్తకం విడుదల చేసి పోరాడాయని, ఆ కేసులో ఆలస్యమైనా న్యాయస్థానం నుంచి ఖచ్చితమైన తీర్పు వచ్చిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ నేతలు సాగించిన మద్యం దోపిడీ, పేదల భూముల ఆక్రమణలు, విధ్వంసాలపై తాము కేవలం వాస్తవాలను మాత్రమే ప్రజల ముందు ఉంచుతున్నామని స్పష్టం చేశారు. నాడు తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారాన్ని అడ్డం పెట్టుకుని జగన్మోహన్ రెడ్డి సూట్‌కేస్ కంపెనీలు సృష్టించారన్న తమ ఆరోపణలు నిజమని తేలాయని అన్నారు. వైసీపీ నేతల అవినీతి బాగోతాలపై వెబ్ సిరీస్ తీస్తే దానికి అంతం ఉండదని, అది ఒక అంతులేని కథలా సాగుతుందని వ్యాఖ్యానించారు. గతంలో కొన్ని కోర్టులు, విదేశీ విశ్వవిద్యాలయాలు సైతం ఈ అవినీతిని 'ది బిగ్గెస్ట్ స్కామ్'గా అభివర్ణిస్తూ, ఒక సాధారణ నేరస్థుడి కంటే 'ఆర్థిక ఉన్మాది' అత్యంత ప్రమాదకారి అని వ్యాఖ్యానించిన విషయాన్ని గుర్తు చేశారు. అవినీతి కేసుల్లో తనకు సంబంధం లేదని చెబుతూ, స్వయానా తండ్రినే దోషిగా నిలబెట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదని విమర్శించారు.

రాష్ట్రంలో దోచుకున్న ప్రజాధనాన్ని దక్షిణాఫ్రికా, థాయిలాండ్, ఫిలిప్పీన్స్ వంటి దేశాలకు తరలించి పెట్టుబడులు పెట్టారని ఆరోపించారు. అక్కడి ప్రభుత్వాలు కూడా వారి కార్యకలాపాలపై దాడులు నిర్వహించాయని పేర్కొన్నారు. గతంలో విదేశీ కంపెనీల ద్వారా పెట్టుబడుల పేరుతో సాక్షి, భారతీ సిమెంట్స్, భారతీ స్టీల్స్ వంటి సంస్థల్లోకి డబ్బులు మళ్లించి షేర్ విలువలు పెంచుకున్న తరహాలోనే, ఇప్పుడు విదేశాల్లో దొంగ సాఫ్ట్‌వేర్ కంపెనీలు సృష్టించి తిరిగి ఆ సొమ్మును దేశంలోకి తెచ్చుకోవడం వారికి నిత్యకృత్యంగా మారిందని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

చైతన్యరథం

పంచాయతీ ఎన్నికల్లో వైసీపీకి మరోసారి ప్రజలు గుణపాఠం చెప్పాలి

- కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలి
- గ్రామస్థాయికి అభివృద్ధి, సంక్షేమ పాలనను తీసుకెళ్లాలి
- కూటమి పార్టీల ముఖ్య నేతలతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష



నంద్యాల (చైతన్య రథం): రానున్న పంచాయతీ ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు మరోసారి తగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ పాలనకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి బలపరిచిన అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి, గ్రామాల అభివృద్ధికి మద్దతు తెలపాలని కోరారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. కోయిలకుంట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోయిలకుంట్ల మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి పార్టీల ముఖ్య నాయకులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల ఎంపిక, పార్టీల మధ్య సమన్వయం, అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులతో చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజాదరణ కలిగి, ప్రజాసేవ పట్ల నిబద్ధతతో పాటు స్థానిక సమస్యలపై అవగాహన ఉన్న సమర్థులైన అభ్యర్థుల ఎంపికకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని, కూటమి పార్టీల నాయకుల అభిప్రాయాలతో సమష్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతోందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని వివరించారు. ప్రభుత్వ ప్రగతి, ప్రజా సంక్షేమ లక్ష్యాలను ప్రతి గ్రామంలోని ప్రజలకు వివరించి, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా కూటమి శ్రేణులు నిలవాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో కూటమి పార్టీల మధ్య ఎలాంటి విభేదాలకు తావులేకుండా ఐక్యతతో ముందుకు సాగాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని, నాయకులు, కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తూ ఎన్నికల ప్రక్రియను సమర్థంగా నిర్వహించాలని సూచించారు. పంచాయతీలు గ్రామీణ ప్రగతికి పునాదులని, ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేసే నాయకత్వం అవసరమని మంత్రి అన్నారు. ప్రజల నమ్మకాన్ని పొందిన అభ్యర్థులను గెలిపించుకునే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పటిష్ట ప్రణాళికతో ఎన్నికల బరిలోకి దిగాలని కూటమి శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఎన్డీఏ కూటమి పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పలమనేరు ముసలమడుగు కుంకీ ఏనుగుల శిబిరానికి అపూర్వ స్పందన

- పర్యాటకులతో కళకళలాడుతున్న అటవీ ప్రాంతం..
- రెండు నెలల్లోనే 9 వేలకు పైగా సందర్శకులు..
- రాష్ట్రంలోనే ప్రత్యేక పర్యాటక కేంద్రంగా గుర్తింపు
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చొరవతో ప్రముఖ ఎకో-టూరిజం కేంద్రంగా ఎదుగుతున్న ముసలమడుగు



అమరావతి (చైతన్య రథం): ఆకాశాన్ని తాకే పచ్చని చెట్లు.. చుట్టూ పరిసరాల గుండా వీచే చల్లటి గాలి.. అంతలోనే భూమి కంపించినట్టు వచ్చే భారీ అడుగుల చప్పుడు.. ఒకదాని వెనుక ఒకటి రాజసంగా నడుచుకుంటూ వచ్చే గజరాజులు.. ఇదంతా ఏదో దట్టమైన అటవీ ప్రాంతంలో కనిపిస్తున్న దృశ్యం కాదు.. చిత్తూరు జిల్లా పలమనేరులోని నూతన పర్యాటక కేంద్రమైన ముసలమడుగు కుంకీ ఏనుగుల శిబిరంలో ప్రతిరోజూ కనువిందు చేస్తున్న అద్భుత దృశ్యం. అడవి బిడ్డలైన ఏనుగులతో సాన్నిహిత్యం పెంచుకునేందుకు, వాటి జీవనశైలిని దగ్గర నుంచి చూసేందుకు ప్రకృతి ప్రేమికులు ఇక్కడికి పోటెత్తుతున్నారు.

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా 2025 నవంబరు 9న ఘనంగా ప్రారంభమైన ఈశిబిరం ఇటీవలే ప్రజలసందర్శనార్థం పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. సందర్శకుల సౌకర్యార్థం ఇక్కడ అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేయడంతో పర్యాటకుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతోంది. ఈ శిబిరం ప్రారంభమైన నాటి నుంచి కేవలం రెండునెలల వ్యవధిలోనే 9,784 మంది పర్యాటకులు సందర్శించడం విశేషం. దీని ద్వారా ప్రభుత్వానికి రూ. 4.5లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. కేవలం కొద్ది రోజుల్లోనే ఈ స్థాయిలో ఆదరణ లభించడం ఈ ప్రాంత పర్యాటక సామర్థ్యానికి నిదర్శనం.ఏపీలో మరెక్కడా లేనివిధంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న ముసలమడుగు శిబిరం డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ చొరవతో త్వరలోనే దక్షిణ భారతదేశంలోనే ఒక ప్రధాన ఎకో–టూరిజం హబ్‌గా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అపారమైన అటవీ సంపద, ఇక్కడ లభించే ప్రశాంత వాతావరణం పర్యాటకులకు సరికొత్త అనుభూతిని పంచుతున్నాయి.

ఈ ప్రాముఖ్యతను గుర్తించిన పర్యాటక, అటవీ అధికారులు ఈ ప్రాంతాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తద్వారా రాబోయే రోజుల్లో ఇక్కడకు వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత భారీగా పెరుగుతుందని ఆశిస్తున్నారు. ఈ అద్భుతమైన ప్రాజెక్ట్‌ను విజయవంతంగా తీర్చిదిద్దడంలో కృషి చేసిన అంకితభావం గల అనంతపురం కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్, చిత్తూరు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్, వారి పూర్తి బృందం చేసిన కృషి ఎంతో అభినందనీయం. పర్యాటకులు సెలవు రోజుల్లో తమ కుటుంబంతో కలిసి ఒక రోజంతా ప్రకృతి ఒడిలో, ఏనుగుల మధ్య ఆనందంగా గడపాలనుకుంటే పలమనేరు ముసలమడుగు కుంకీ ఏనుగుల శిబిరం సరైన వేదిక అని స్వయంగా అక్కడ అనుభూతులు పొందిన పర్యాటకులు చెబుతున్నారు. రాబోయే వారాంతంలో మీ ప్రయాణాన్ని కూడా ఇక్కడికి ప్లాన్ చేసుకుని, ఈ అద్భుత అనుభూతిని మీ సొంతం చేసుకోవాలని పర్యాటక శాఖ అధికారులు సూచిస్తున్నారు.



పంచాయతీ ఎన్నికల రెండో దశకు నోటిఫికేషన్ జారీ

ఈ నెల 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ..

29న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

విజయవాడ (చైతన్య రథం), నవంబరు 16: రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల రెండో దశ నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) నోటిఫికేషన్ జారీ చేసింది. ఈనెల 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠ వెల్లడించారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబరు 29న పోలింగ్ నిర్వహించి, అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా నవంబరు 21వ తేదీ ఉదయం 8 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన చేపడతారు. తిరస్కరించిన నామినేషన్లపై నవంబరు 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అప్పీళ్లకు అవకాశం కల్పించారు. నవంబరు 23న అప్పీళ్లను పరిష్కరిస్తారు. నవంబరు 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించు కోవచ్చు. అనంతరం అదే రోజు మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు.

నవంబరు 29వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 2గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి ఫలితాలను వెల్లడిస్తారు. ఓట్ల లెక్కింపు అనంతరం ఉపసర్పంచ్ ఎన్నికను కూడా నిర్వహించనున్నారు. అవసరమైన ప్రాంతాల్లో నవంబరు 30వ తేదీన రీపోలింగ్ నిర్వహించి, అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు. కాగా, రెండో దశ ఎన్నికల షెడ్యూల్‌లో విశాఖపట్నం జిల్లాకు ఎన్నికలు నిర్వహించడం లేదని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మూడో దశలో విశాఖపట్నం జిల్లాలోని నాలుగు మండలాలకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు వెల్లడించింది.

బాపట్ల మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులదే ఘన విజయం

-కూటమి ప్రభుత్వ పాలనపై రాష్ట్రవ్యాప్తంగా సానుకూలత

- ఛైర్మన్ అభ్యర్థి సునీల్‌కు భారీ విజయం ఖాయం

- బాపట్ల అభివృద్ధికి సునీల్ కట్టుబడి ఉన్నారు

- మీడియాతో మంత్రి అనగాని సత్యప్రసాద్

బాపట్ల (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చడమే కాకుండా, హామీ ఇవ్వని పథకాలను సైతం అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ పాలన పట్ల రాష్ట్రవ్యాప్తంగా సానుకూల స్పందన ఉందని, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు కూటమి పార్టీలకు ఘన విజయాలు అందిస్తున్నారని తెలిపారు. బాపట్ల మున్సిపాలిటీలో కూటమి అభ్యర్థులందరూ కచ్చితంగా విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. బాపట్లలో మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. బాపట్ల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి సునీల్‌కు భారీ విజయం ఖాయమన్నారు. సునీల్ స్థానికేతరుడంటూ కొందరు చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. తమ మాదిరిగానే సునీల్ కూడా తన పురిటి గడ్డ అయిన బాపట్ల అభివృద్ధికి కట్టుబడి ఉన్న నాయకుడని స్పష్టం చేశారు. మానవతా దృక్పథం, సామాజిక స్పృహ, ప్రజల పట్ల బాధ్యత కలిగిన వ్యక్తి సునీల్ అని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే వర్మతో కలిసి ఒక బృందంగా పనిచేస్తూ బాపట్ల ప్రజల అభ్యున్నతికి సునీల్ కృషి చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇతర ప్రాంతాల్లో వ్యాపారాలు నిర్వహిస్తున్నప్పటికీ, తన సంపాదనలో ఎక్కువ భాగాన్ని బాపట్ల ప్రజల కోసం ఖర్చు చేస్తున్నారని పేర్కొన్నారు. బాపట్ల అభివృద్ధిపై నిబద్ధత కలిగిన సునీల్‌కు ప్రజల మద్దతు లభిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

2024 ఎన్నికలతో పోలిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలకు ప్రజలు మరింతగా విజయాలు అందించారని మంత్రి అన్నారు. కూటమి పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు సమర్థంగా జరుగుతోందని, స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో సానుకూలత ఉందని, ఆ ఆదరణ ఎన్నికల్లో ప్రతిబింబిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చడంతో పాటు, హామీ ఇవ్వని కార్యక్రమాలను కూడా అమలు చేస్తోందని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గతంలో జగన్ రెడ్డి తన పాలనలో ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి అభ్యర్థులను బాపట్ల ప్రజలు ఆదరించి గెలిపించాలని మంత్రి కోరారు.

చైతన్యరథం

సీఐఐ సమ్మిట్.. సూపర్ హిట్

- రూ.32.49 లక్షల కోట్ల పెట్టుబడులు.. 22.8 లక్షల ఉద్యోగావకాశాలు
- చంద్రబాబు దార్శనికత.. లోకేష్ దూకుడైన కార్యాచరణ.. పెట్టుబడుల గమ్యస్థానంగా ఏపీ
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు స్పష్టీకరణ



అమరావతి(చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి విజయ వంతమైందని, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడంలో కీలక పాత్ర పోషించిందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికత, మంత్రి నారా లోకేష్ కార్యా చరణతో ఆంధ్రప్రదేశ్ అంతర్జాతీయపెట్టుబడుల గమ్య స్థానంగా ఎదుగుతోందని తెలిపారు. రెండున్నరేళ్లలోనే రాష్ట్రానికి మొత్తం రూ.32.49లక్షల కోట్ల పెట్టుబడుల కు సంబంధించి 1,017సంస్థలతో ఒప్పందాలు కుద రడం, తద్వారా 22.8లక్షల ఉద్యోగావకాశాలు అందు బాటులోకి వచ్చే అవకాశం ఏర్పడటం విశేషమన్నారు. గతంలో 714సంస్థలతో రూ.22.60లక్షలకోట్ల పెట్టు బడులు, 19.3లక్షల ఉద్యోగాలకు ఒప్పందాలు జరగ గా, తాజాగా జరిగిన సీఐఐ సదస్సు, ప్రాంతీయ సద స్సుల ద్వారా మరో 303 సంస్థలతో రూ.9,88,957 కోట్ల పెట్టుబడులు, 3,48,309 ఉద్యోగాలకు సంబం ధించి ఒప్పందాలు కుదిరాయని వివరించారు.

పెట్టుబడుల ఆకర్షణలో ఏపీకి ప్రత్యేక గుర్తింపు

2025-26లో దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25.3 శాతం వాటాతో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి నిదర్శనమని పల్లా అన్నారు. 2026లో రెండు త్రైమాసికాల్లో 18 శాతం పెట్టుబడుల వాటాతో రెండో స్థానాన్ని సాధిం చిందని తెలిపారు. ఐదు దేశాల్లో 11 రోడ్‌షోలు నిర్వహించడం, కాకినాడ, విశాఖపట్నం, అమరావతి, తిరుపతి, అనంతపురంలో ప్రాంతీయ పెట్టుబడుల సదస్సులు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు పెట్టుబడులను తీసుకురావడానికి ప్రభు త్వం కృషిచేసిందన్నారు.రిలయన్స్, గ్రీన్‌కో, పంచశీల్, కియా వంటి ప్రముఖ సంస్థల నుంచి భారీ పెట్టు బడుల ప్రతిపాదనలు రావడం రాష్ట్రంపై పారిశ్రామి కవేత్తలకు పెరిగిన విశ్వాసాన్ని తెలియజేస్తోందన్నారు. టీసీఎస్, కాగ్నిజెంట్, ఝూజూ, సుజ్లాన్, ప్రీమియర్ ఎనర్జీస్ వంటి సంస్థలతోపాటు శ్రీసిటీలోని పలు తయారీ పరిశ్రమలు కార్యకలాపాలు ప్రారంభించడం పెట్టుబడులను కార్యరూపంలోకి తీసుకురావడంలో ప్రభుత్వం చూపుతున్న చొరవకు నిదర్శనమని పేర్కొన్నారు.

3ఎస్ విధానంతో పెట్టుబడిదారులకు భరోసా

స్పీడ్, స్టెబిలిటీ, సర్వీస్ అనే 3ఎస్ విధానంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పల్లా తెలిపారు. పెట్టుబడుల ఒప్పందాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా,పరిశ్రమల స్థాపన,అనుమతులు, ప్రోత్సాహకాలు, ఉద్యోగాల కల్పన వరకు వేగంగా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, విజన్‌కు మంత్రి నారా లోకేష్ కార్యాచరణ తోడవడంతో పెట్టుబడిదారుల్లో రాష్ట్రంపై నమ్మకం మరింత బలపడుతోందని చెప్పారు. పెట్టుబడిదారులకు భవిష్యత్తులో ఎలాంటి పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఇన్వెస్టర్స్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలని ప్రభుత్వం యోచిస్తోందని, దీనికి కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా తీసుకోనున్నట్లు తెలిపారు. పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పించి, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.

జగన్‌రెడ్డి పాలనలో దెబ్బతిన్న పెట్టుబడిదారుల విశ్వాసం

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనుసరించిన విధానాలు రాష్ట్ర పారిశ్రామిక ప్రతిష్ఠను దెబ్బతీశాయని పల్లా విమర్శించారు. పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పించడంలో విఫలమై, పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని దెబ్బతీశారని ఆరోపించారు. గొడ్డలి పార్టీ పాలనలో రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకురావడం కంటే రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో పరిశ్రమల స్థాపన, యువతకు ఉద్యోగాల కల్పనపై జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో ప్రజలకు వివరించాలని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో రాష్ట్రానికి వచ్చిన పరిశ్రమలు, పెట్టుబడుల ద్వారా ఏర్పడిన అవకాశాలను కొనసాగించాల్సిన సమయంలో వైసీపీ ప్రభుత్వం అనుసరించిన విధానాలు పారిశ్రామిక రంగానికి నష్టం కలిగించాయని అన్నారు. నేడు అదే రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ, లక్షలాది ఉద్యోగావకాశాలకు మార్గం సుగమం చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు గత ఐదేళ్ల పాలనలో పారిశ్రామిక రంగానికి చేసిన మేలు ఏమిటో జగన్ రెడ్డి సమాధానం చెప్పాలని పల్లా డిమాండ్ చేశారు.

పీ4తో సామాజిక బాధ్యతకు పెద్దపీట

పెట్టుబడులు, పారిశ్రామికాభివృద్ధితోపాటు సామాజిక బాధ్యతకు కూడా కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పల్లా తెలిపారు. పీ4 కార్యక్రమంలో హీరో మోటార్స్ ద్వారా 1,120 మంది విద్యార్థులకు రూ.32.48 కోట్ల సాయం, ఐటీసీ ద్వారా 25 వేల బంగారు కుటుంబాలకు చేయూత అందించడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడుల ప్రతిపాదనలను పరిశ్రమలుగా కార్యరూపంలోకి తీసుకురావడం, స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించడం, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగా పారిశ్రామికాభివృద్ధిని విస్తరించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో మరింత వేగంగా ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

యర్రంరెడ్డిగారిపల్లెలో టీడీపీ నాయకులపై వైసీపీ నేతల దాడి

- మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలోనే దాడి జరిగిందని ఆరోపణ
- నామినేషన్‌కు వెళ్తున్న టీడీపీ శ్రేణులను అడ్డగించి, కారు ధ్వంసం చేయడం హేయమైన చర్య
- వైసీపీ దాష్టికాలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన పర్చూరి అశోక్ బాబు



అమరావతి (చైతన్య రథం): ప్రజల్లో వైసీపీ నాయకులపై వ్యతిరేకత పెరుగుతున్నకొద్దీ వారి దాష్టికాలు కూడా పెరిగిపోతున్నాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ సృష్టిస్తున్న అల్లర్లను ఆయన తీవ్రంగా ఖండించారు. అన్నమయ్య జిల్లా రామాపురం మండలం యర్రంరెడ్డి గారిపల్లెలో టీడీపీ నాయకులపై వైసీపీ శ్రేణులు దాడి చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలోనే ఈ దాడి జరిగిందని ఆరోపించారు.నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తున్న టీడీపీ నాయకులను మార్గ మధ్యంలో అడ్డగించి, వారి కారును(నంబర్ ఏపీ40 సీవీ4266) ధ్వంసం చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. జగన్‌రెడ్డి ఆదేశాల మేరకే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అల్లర్లకు పాల్పడుతోందని అశోక్‌బాబు దుయ్యబట్టారు. ఈ ఘటనకు సంబం ధించిన సీసీటీవీ ఫుటేజీ, ధ్వంసమైన కారు ఫొటోల ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు అందజేసి ఫిర్యాదు చేశారు. దాడికి బాధ్యులైన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

తుపాను ముప్పు..

- 377మంది గర్భిణులు ఆసుపత్రులకు తరలింపు
- ప్రసవ గడువు సమీపించిన 3,478 మంది గుర్తింపు..
- ఇప్పటివరకు 171 మందికి ప్రసవాలు
- 699 వైద్య బృందాలు సిద్ధం..
- అత్యవసర వైద్య సేవలకు ప్రత్యేక ఏర్పాట్లు

అమరావతి (చైతన్యరథం): తుపాను హెచ్చరికల నేపథ్యంలో తల్లీబిడ్డల ఆరోగ్య పరిరక్షణకు వైద్యారోగ్య శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈనెల 14నుంచి 24వ తేదీ వరకు ప్రసవ గడువు ఉన్న 3,478 మంది గర్భిణులను గుర్తించగా, వారిలో 377 మందిని సమీపంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు తరలించింది. ఇప్పటివరకు ఆసుపత్రులకు తరలించిన గర్భిణుల్లో 171 మంది ప్రసవించినట్లు అధికారులు వెల్లడించారు. తుపాను సమయంలో తల్లీబిడ్డలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సిబ్బందిని అప్రమత్తం చేశారు. తుపాను ప్రభావిత 15 జిల్లాల్లో వైద్యారోగ్య శాఖ అన్ని ముందస్తు ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 994 ప్రభుత్వ వైద్య సదుపాయాల్లో 282 వైద్య కేంద్రాలు తుపాను ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందని గుర్తించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్య సేవలు అందించేందుకు 699 వైద్య బృందాలను సిద్ధంగా ఉంచారు.

అత్యవసర వైద్య సేవల కోసం 108 అంబులెన్సులు, తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు (102), సంచార వైద్య వాహనాలు (104) అందుబాటులో ఉంచారు. 88 తీర ప్రాంత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మరోవైపు 955 వైద్య కేంద్రాల్లో విద్యుత్ సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అందుబాటులో ఉంచారు. వైద్యారోగ్య శాఖ చేపట్టిన తుపాను సన్నద్ధత చర్యలు, గర్భిణుల తరలింపు, అత్యవసర వైద్య ఏర్పాట్ల వివరాలను కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కె.వి.ఎన్. చక్రధర్ బాబు వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా శాఖాపరంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఆక్వాన్ తుపానుపై విద్యుత్ శాఖ అప్రమత్తం

- ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి..
- అధికారులకు ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి ఆదేశం

అమరావతి (చైతన్య రథం): ఆక్వాన్ తుపాను నేపథ్యంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, విద్యుత్ వ్యవస్థకు నష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి పుల్లారెడ్డి క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో తుపాను సన్నద్ధత చర్యలపై సమీక్షిస్తూ, ఈ నెల 17, 18 తేదీల్లో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం, వాలిన విద్యుత్ స్తంభాలను సరిచేయడం, వదులుగా ఉన్న విద్యుత్ వైర్లను బిగించే పనులను తప్పనిసరిగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి సబ్ డివిజన్ పరిధిలో కనీసం రెండు లోడ్ల 9.1 మీటర్ల విద్యుత్ స్తంభాలు, ఒక లోడ్ 8 మీటర్ల విద్యుత్ స్తంభాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. స్థానిక సెక్షన్ కాంట్రాక్టర్లు, ఆర్‌డిఎస్ఎస్ కాంట్రాక్టర్ల ద్వారా అవసరమైన సిబ్బందిని సమీకరించి, వారి సంప్రదింపు వివరాలను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా, విద్యుత్ స్తంభాల ఏర్పాటు, మరమ్మతు పనుల కోసం పోల్ డిగ్గర్లు, జీజదీలు తదితర యంత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

తుపాను ప్రభావం పూర్తిగా తగ్గే వరకు విద్యుత్ శాఖ సిబ్బందికి సెలవులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. తుపాను సమయంలో విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే తక్షణమే స్పందించి, సాధ్యమైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేలా అధికారులు, సిబ్బంది పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని సీఎండీ పి పుల్లారెడ్డి ఆదేశించారు.



రొయ్య రైతుల పేరుతో..

జగన్‌ది కపట ప్రేమ.. సాక్షిది విషప్రచారం!

- జగన్, సాక్షి కలిసి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం సిగ్గుచేటు
- రైతుల కష్టాలను రాజకీయాలకు వాడుకోవడం జగన్ బిగజారుడుకు నిదర్శనం
- తుఫాను బాధిత ఆక్వా రైతులకు అండగా కూటమి ప్రభుత్వం.. రూ.3.96 కోట్ల నష్టం అంచనా
- సెప్టెంబర్‌లో రొయ్యల ధర కిలో రూ.280కి చేరిన విషయం సాక్షికి కనిపించలేదా?
- 75 వేల ఆక్వా విద్యుత్ కనెక్షన్లకు రూ.1,300 కోట్ల రాయితీ.. ఇవి జగన్‌కు కనిపించవా?
- ప్రపంచ మార్కెట్‌లో ధరలు తగ్గితే రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం రాజకీయ దివాలాకోరుతనం
- రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఘాటు విమర్శలు



అమరావతి (చైతన్య రథం): రొయ్య రైతులపై కపట ప్రేమ ఒలకబోస్తూ గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్, సాక్షి పత్రిక కలిసి కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారానికి తెరలేపారని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. రైతుల కష్టాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ, ప్రభుత్వం చేపడుతున్న చర్యలను దాచిపెట్టి తప్పుడు కథనాలు ప్రచురించడం సిగ్గుచేటన్నారు. ఆర్నాబ్, మురసు తుఫానులతో 1,071 మంది ఆక్వా రైతులకు చెందిన 1,720.90 హెక్టార్లలో నష్టాన్ని గుర్తించి, ఎన్డీఆర్ఎఫ్ నిబంధనల ప్రకారం రూ.3.96 కోట్ల నష్టం అంచనా వేసి కేంద్రానికి పరిహార ప్రతిపాదనలు పంపామని తెలిపారు. తుఫానులకు ముందే రైతులను అప్రమత్తం చేసి నష్టనివారణ చర్యలు చేపట్టామని, ఇన్ని చర్యలు తీసుకుంటుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సాక్షి ఎలా రాస్తుందని ప్రశ్నించారు.

గత ప్రభుత్వ హయాంలో 100 కౌంట్ రొయ్యల ధర కిలో రూ.200 నుంచి రూ.210పరిధిలో ఉండగా, ఈ ఏడాది సెప్టెంబర్‌లో రూ.280కి చేరిన విషయం జగన్‌కు, సాక్షికి కనిపించలేదా అని మంత్రి నిలదీశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్, సరఫరా, ఎగుమతుల పరిస్థితులతో ధరల్లో హెచ్చు తగ్గులు వస్తాయని, ప్రపంచ మార్కెట్ పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. రైతులకు మెరుగైన ధరలు అందించేందుకు ఫార్మ్‌గేట్ ప్రైస్ మానిటరింగ్ కమిటీ ద్వారా పర్యవేక్షణ చేపడుతున్నామని,మేతధరలపై ప్రతి 45రోజులకు రైతు సంఘాలు, కంపెనీలతో సమీక్షిస్తున్నామని తెలిపారు. రైతులకు లాభం చేకూర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, వాస్తవాలను వక్రీకరించి భయాందోళనలు సృష్టించడం జగన్, సాక్షికే చెల్లిందని విమర్శించారు.

ఆక్వా రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సాక్షిఎందుకు దాచిపెడుతోందని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 75 వేల ఆక్వా విద్యుత్ కనెక్షన్లకు రూ.1,300కోట్ల మేర రాయితీ కల్పిస్తూ, అర్హులైన రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50కే అందిస్తున్నామని వివరించారు. రైతుల సాగు వ్యయం తగ్గించడం, గిట్టుబాటు ధరలు అందించడం, ఎగుమతి అవకాశాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతుల సమస్యలను ఎత్తిచూపితే స్వాగతిస్తామని,కానీ వారి కష్టాలను అడ్డుపెట్టుకొని రాజకీయ ప్రయోజనాల కోసం అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. జగన్, వైసీపీ, సాక్షి ఎన్ని దుష్ప్రచారాలు చేసినా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆక్వారైతులకు అండగా నిలుస్తుందని, రైతుల సంక్షేమం విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

మిర్చి దొంగ అప్పిరెడ్డిని పరామర్శించడానికి వచ్చి

పోలీసులపై గొడ్డలి మురా దాడి

- ప్రతిపక్ష హోదాకు కూడా నోచుకోని వైసీపీ తన దౌర్జన్య వైఖరిని మార్చుకోలేదు
- బాధితులను పరామర్శించాలి కానీ, నేరస్తులను కాదు
- 19 కేసులున్న లేళ్ల అప్పిరెడ్డి నిర్దోషి అయితే కోర్టులో నిరూపించుకోవాలి
- వైసీపీ నేతలకు క్రమశిక్షణ నేర్పించాలి
- ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఘాటు విమర్శలు

మంగళగిరి (చైతన్య రథం): ప్రతిపక్ష హోదా కూడా దక్కని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల వైఖరిలో మార్పు రావడం లేదని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు విమర్శించారు. అధికారం ఉన్నా, లేకపోయినా చట్టాలను ఉల్లంఘించడం, దౌర్జన్యాలకు పాల్పడటం, ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం గొడ్డలి పార్టీ నేతలకు అలవాటుగా మారిందని మండిపడ్డారు. నేరస్తులను, నిందితులను పరామర్శించే సంస్కృతి వైసీపీకే చెల్లిందని, ప్రజాస్వామ్యంలో బాధితులను పరామర్శించాలి తప్ప నిందితులను కాదని హితవు పలికారు.
మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైసీపీ అజెండా ఏంటో రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే స్పష్టంగా అర్థమైందన్నారు. దౌర్జన్యం, దోపిడీ, అరాచకం సృష్టించడం, తమకు అడ్డువచ్చిన వారిని అణచివేయడం, ఆస్తులను విధ్వంసం చేయడం వంటివి వారి దినచర్యలో భాగమైపోయాయని విమర్శించారు. ప్రజలు తగిన బుద్ధి చెప్పినా వారి ప్రవర్తనలో మార్పు రాలేదని పేర్కొన్నారు. ఇప్పటికే 19 కేసులు ఉన్న నిందితుడు లేళ్ల అప్పిరెడ్డి, ఎన్నికల నియమ నిబంధనలకు విరుద్ధంగా ఓట్లతో నిండి ఉన్న బ్యాలెట్ బాక్స్‌ను అక్రమంగా తన స్వాధీనంలో ఉంచుకున్నారని ఆరోపించారు. దీనిని అడ్డుకోబోయిన పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బందిపై దౌర్జన్యానికి దిగారని పేర్కొన్నారు. ఈ చట్టవ్యతిరేక చర్యపై పోలీసులు కేసు నమోదు చేయగా, న్యాయస్థానం ఆయనకు రిమాండ్ విధించిందన్నారు. రిమాండ్‌లో ఉన్న నిందితుడిని కలిసేందుకు జైలు నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న ఒకరిద్దరిని మాత్రమే లోపలికి పంపిస్తారని వివరించారు.

అయితే, సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన అనుయాయులు నిబంధనలను తుంగలో తొక్కి పెద్ద ఊరేగింపుగా వచ్చి, కాన్వాయ్ మొత్తాన్ని లోపలికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. నిబంధనల ప్రకారం వారిని అడ్డుకోబోయిన పట్టాభిపురం ఎస్ఐ రామాంజనేయులుపై దాడి చేసి గాయపరచడం అత్యంత దారుణమన్నారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారిపైనే ఇలా దౌర్జన్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఏమాత్రం సహించదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

ప్రజాస్వామ్య విలువలకు తూట్లు పొడుస్తున్న వైసీపీ

ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాలకు, నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన వైసీపీ నాయకులు, అందుకు విరుద్ధంగా అధికారులపై దాడులకు పాల్పడటం అత్యంత దారుణమని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు విమర్శించారు. రాష్ట్రంలో ఎల్-నినో ప్రభావంతో పాటు ఇటీవల రెండుసార్లు సంభవించిన తుఫానుల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి బిక్కుబిక్కుమంటున్నారని తెలిపారు. ఒక రాజకీయ పార్టీగా ప్రజల మధ్య ఉండి, బాధితులను పరామర్శిస్తూ ప్రభుత్వానికి తగిన సలహాలు, సూచనలు ఇవ్వాల్సిన వైసీపీ నేతలు, అందుకు భిన్నంగా కేసుల్లో ఇరుక్కున్న నిందితులను పరామర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో సత్తెనపల్లిలో బెట్టింగ్ రాజాను పరామర్శించే క్రమంలో పోలీసుల సూచనలను బేఖాతరు చేస్తూ కాన్వాయ్ నడపడం వల్ల సింగయ్య అనే దళిత కార్యకర్త ప్రాణాలు కోల్పోయారని, పిడుగురాళ్లలోనూ ఇటువంటి ఘటనలే పునరావృతమయ్యాయని గుర్తు చేశారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కనీస క్రమశిక్షణ నేర్పించాలని, చట్టాన్ని గౌరవించేలా వారికి దిశానిర్దేశం చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఓటు వేయకుండా ధర్నాలు చేయడం, నామినేషన్ల ప్రక్రియలో నిబంధనలకు విరుద్ధంగా వందలాది మందితో లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడం, అడ్డుకున్న అధికారులపై దౌర్జన్యానికి దిగడం వంటి చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.



గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన పలు ఘటనలను ప్రస్తావిస్తూ, వైసీపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ప్రజా ఆస్తి అయిన 'ప్రజా వేదిక'ను ఏ కారణంతో కూల్చివేశారు? మాస్క్ అడిగినందుకు డాక్టర్ సుధాకర్‌ను ఎందుకు వేధింపులకు గురిచేశారు? మద్యం ధరల గురించి ప్రశ్నించిన ఓంకార్ మరణానికి, ఇసుక ధరలపై ప్రశ్నించిన వరప్రసాద్‌కు శిరోముండనం చేయడానికి కారణాలేంటి? తెలుగుదేశం పార్టీ జెండాను దించనందుకు చంద్రయ్యను నడిరోడ్డుపై హత్య చేయడానికి దారితీసిన పరిస్థితులేంటి? అని ప్రశ్నించారు. గతంలో జరిగిన ఈ ఘటనలన్నింటినీ విస్మరించి, నేడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం వైసీపీ నేతలకు తగదన్నారు. ఇకనైనా చట్టానికి లోబడి ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని హితవు పలికారు.

బాధితులను వదిలి నిందితులను పరామర్శించడం వైసీపీకే చెల్లింది

ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టాలకు, నియమ నిబంధనలకు లోబడి నడుచుకోవాల్సిన వైసీపీ నేతలు, దౌర్జన్యాలతో వ్యవస్థలను భ్రష్టు పట్టించాలని చూడటం సరికాదని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు హితవు పలికారు. నిందితుడిని పరామర్శించే పేరుతో జైలు నిబంధనలను ఉల్లంఘించి, పోలీసు అధికారులను గాయపరచడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. వైసీపీ నేతలపై తమకు ఎలాంటి వ్యక్తిగత ద్వేషాలు లేవని, ప్రజాస్వామ్యం పది కాలాల పాటు వర్ధిల్లాలంటే ప్రతి ఒక్కరూ నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. తాము చెప్పిందే జరగాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటామంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. లేళ్ల అప్పిరెడ్డిపై ఇప్పటికే 19 కేసులు ఉన్నాయని, ఆయన నిర్దోషి అయితే పార్టీ తరపున న్యాయపరంగా నిరూపించుకోవాలని సూచించారు. గతంలో రైతులకు ఉపయోగపడే మిర్చి యార్డు దగ్ధం ఘటన, కోల్డ్ స్టోరేజీల బాగోతాలు, సొసైటీలు, డ్వాక్రా సంఘాల్లో అక్రమాలు, అలాగే తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై జరిగిన దౌర్జన్యం వంటి కేసుల్లో ఆయన పేరు వినిపించిందని గుర్తు చేశారు. ఇటీవల తన అనుచరులతో వచ్చి బ్యాలెట్ బాక్స్‌ను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం వల్లే పోలీసులు కేసు నమోదు చేశారని, న్యాయస్థానం రిమాండ్ విధించిందని పేర్కొన్నారు.

పార్టీ నాయకుడిని పరామర్శించడానికి వెళ్లినప్పుడు జైలు నిబంధనలు, అధికారులు విధించే షరతులకు లోబడి వ్యవహరించాలని సూచించారు. గతంలో చంద్రబాబు నాయుడు 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు, ములాఖత్‌లకు వెళ్లిన నాయకులంతా అత్యంత క్రమశిక్షణతో, పద్ధతిగా వ్యవహరించారే తప్ప ఎక్కడా దౌర్జన్యాలకు పాల్పడలేదని, అధికారులను గాయపరచలేదని చెప్పారు. నిబంధనలను తుంగలో తొక్కి, అడ్డువచ్చిన అధికారులపై దాడులు చేయడం ద్వారా వైసీపీ నేతలు నేరాలకు పాల్పడిన వారవుతారే తప్ప, ప్రజా క్షేమం కోరే నాయకులు కాలేరని అన్నారు. ఇలాంటి చర్యల ద్వారా భావితరాలకు ఎలాంటి సంకేతాలు ఇవ్వాలనుకుంటున్నారో వైసీపీ నాయకులే ఆలోచించుకోవాలని వ్యాఖ్యానించారు. ఇకనైనా ఇలాంటి దౌర్జన్యాలను మానుకుని, తప్పు చేసిన నిందితుల కోసం కాకుండా ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజల సమస్యల కోసం పోరాడాలని, నిజమైన బాధితులను పరామర్శించాలని ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించారు.

బ్రిక్స్ జీవనశైలి వారోత్సవాల్లో

వైద్యారోగ్య శాఖకు అగ్రస్థానం

- 50,080 కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రథమ స్థానం..
- 6.28 లక్షల మందికి అవగాహన
- రాష్ట్రవ్యాప్తంగా 19.52 లక్షల మంది భాగస్వామ్యం..
- అధికారులకు మంత్రి సత్యకుమార్ అభినందనలు

అమరావతి (చైతన్య రథం): బ్రిక్స్ సుస్థిరజీవనశైలి వారోత్సవాల నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్యశాఖ రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, పర్యావరణ పరిరక్షణ, వనరుల పొదుపుపై అవగాహన కల్పించేందుకుచేపట్టిన కార్యక్రమాలను విస్తృతంగా, సమన్వయంతో నిర్వహించి ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. నవంబరు 1 నుంచి 7వ తేదీ వరకు 21 ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 96,891కార్యక్రమాలు నిర్వహించగా, 19,52,137మంది పాల్గొన్నారు. ఇందులో వైద్యారోగ్యశాఖ ఒక్కటే 50,080 కార్యక్రమాలు నిర్వహించి 6,28,151 మందిని భాగస్వాములను చేసింది. ఈ ఘనత సాధించిన వైద్యారోగ్యశాఖ అధికారులను రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అభినందించారు. ఈ వివరాలను ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు వెల్లడించారు.

50,080 కార్యక్రమాలతో ప్రథమ స్థానం

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమాల్లో వైద్యారోగ్యశాఖ 50,080 కార్యక్రమాలతో అగ్రస్థానంలో నిలిచింది. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ 5,684 కార్యక్రమాలతో రెండో స్థానంలో ఉండగా,పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ 16.8 శాతం, నైపుణ్యాభివృద్ధిశాఖ 8.9శాతం, మహిళా శిశు సంక్షేమ శాఖ 6.1శాతం వాటాతో వరుసగా మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచాయి. ఇతర శాఖలతో పోలిస్తే వైద్యారోగ్యశాఖ అత్యధిక కార్యక్రమాలు నిర్వహించి తన ఆధిక్యాన్ని చాటుకుంది. వైద్యారోగ్య శాఖలోని వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈకార్యక్రమాలు విజయవంతమయ్యాయని కమిషనర్ చక్రధర్‌బాబు తెలిపారు.ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులు, జిల్లా, ఏరియా ఆసుపత్రులు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ వైద్య కేంద్రాలు, ఉప కేంద్రాల వరకు అన్ని స్థాయిల్లోని వైద్య సంస్థలు చురుగ్గా పాల్గొన్నాయని వివరించారు.

లైఫ్ పోర్టల్‌లో కార్యక్రమాలకు సంబంధించిన వివరాల నమోదు (డేటా ఎంట్రీ)లోనూ వైద్యారోగ్య శాఖ రాష్ట్రంలో ప్రథమ స్థానాన్ని సాధించింది. విద్యుత్ ఆదా, నీటి పొదుపు, సుస్థిర ఆహార విధానాలు, వ్యర్థాల తగ్గింపు, ఆరోగ్యకరమైన జీవనశైలి, ఎలక్ట్రానిక్ వ్యర్థాల తగ్గింపు, ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్‌కు దూరంగా ఉండటం వంటి ఏడు ప్రధాన అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్, బ్రిక్స్ రాష్ట్ర నోడల్ అధికారి జె. విజయలక్ష్మి తెలిపారు.

మూడు శాఖల్లో 68.7 శాతం భాగస్వామ్యం

వైద్యారోగ్య శాఖ తర్వాత గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌శాఖలో 3,83,776మంది,పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలో 3,28,619 మంది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ మూడు శాఖల ఆధ్వర్యంలో మొత్తం 13,40,546 మంది భాగస్వాములయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాల్లో పాల్గొన్న మొత్తం 19,52,137 మందిలో వీరి వాటా 68.7 శాతం కావడం విశేషం.

శబరిమల యాత్రకు విస్తృత ఏర్పాట్లు

- ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు చైర్మన్ జయకుమార్
- "పరిశుభ్రమైన శబరిమల.. పవిత్రమైన శబరిమల" ఈ ఏడాది నినాదం

అమరావతి (చైతన్య రథం): ఏటా మాదిరిగానే ఈ ఏడాదీ శబరిమల ఉత్సవానికి విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్టు తిరువనంతపురం ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షులు కె.జయకుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌కు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ప్రతిఏటా అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారులైన భక్తులు శబరిమలను సందర్శించుకోవడం జరుగుతోందని గుర్తుచేశారు. మరో కొద్ది రోజుల్లో రెండు నెలల పాటు జరిగే శబరిమల పండుగ మహోత్సవం ప్రారంభం కానున్న నేపథ్యంలో భక్తులకు సంతృప్తికరమైన యాత్రా అనుభవాన్ని అందించేందుకు ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు విస్తృతమైనఏర్పాట్లు చేసిందని తెలిపారు. గతంలో గుర్తించిన పలు లోపాలను సరిదిద్దడం జరిగిందని, ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చామని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. కొత్త పారిశుద్ధ్య విధానాన్ని ప్రవేశపెట్టడంతోపాటు మరుగుదొడ్ల వినియోగాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకొచ్చామని, వాటిని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేకంగా ఒక ప్రొఫెషనల్ ఏజెన్సీకి వాటి నిర్వహణ బాధ్యతను అప్పగించి,వారి సేవలను వినియోగిస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న భక్తుల అవసరాలకు అనుగుణంగా తగినంత పరిమాణంలో అరవణ ప్రసాదం అందుబాటులో ఉంచనున్నామని జయకుమార్ స్పష్టం చేశారు.

"పరిశుభ్రమైన శబరిమల..పవిత్రమైన శబరిమల" అనేది ఈఏడాది ప్రధాన ఇతివృత్తంగా నిర్ణయించి విస్తృతమైన ఏర్పాట్లు చేసినట్టు చైర్మన్ జయకుమార్ వెల్లడించారు. పంపా నది వద్ద అయ్యప్ప భక్తులు వదిలివేసే పాత దుస్తులను తొలగించడం ఒక సవాలుగా ఉందని తెలిపారు. నదిలో పాత దుస్తులను వదిలివేయడం భక్తులకు సంప్రదాయంగా వస్తోందని, అయితే ఈ ఆచారానికి ఎలాంటి మతపరమైన లేదా ఆచార సంబంధమైన ప్రాముఖ్యత లేదని పేర్కొన్నారు. కావున ఈ అలవాటును మానుకునేలా అయ్యప్ప భక్తులను నిరుత్సాహపరచాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ ముఖ్యమైన సందేశాన్ని ప్రభుత్వ మీడియా ద్వారా అయ్యప్పభక్తులకు విస్తృతంగా తెలియజేయాలని కోరుతున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వ్రాసినలేఖలో జయకుమార్ తెలియజేశారు. ఈ ఏడాది శబరిమల యాత్ర విజయవంతంగా నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించాలని ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షులు జయకుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్‌కు విజ్ఞప్తి చేశారు.

విశాఖ సీఐఐ సదస్సుపై 'విశాలాంధ్ర' విషం!

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పెట్టుబడులు అత్యంత కీలకం. పరిశ్రమలు వస్తే ఉపాధి పెరుగుతుంది. ఉపాధి పెరిగితే ప్రజల ఆదాయాలు మెరుగుపడతాయి. రాష్ట్ర ఆదాయం పెరిగితే సంక్షేమ పథకాలకు, మౌలిక సదుపాయాలకు మరిన్ని నిధులు అందుబాటులోకి వస్తాయి. ఈ ఆర్థిక సూత్రాన్ని అర్థం చేసుకోకుండా రాజకీయ కక్షతో అభివృద్ధిని చూడలేక విషం కక్కడం దురదృష్టకరం. విశాఖ వేదికగా జరిగిన సీఐఐ అంతర్జాతీయ భాగస్వామ్య సదస్సుపై విశాలాంధ్రలో వెలువడిన 'బాబు డాబు' అంటూ కథనం చూస్తే అదే అనిపిస్తోంది. రాష్ట్రానికి పెట్టుబడులు రావడం, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూడడం, భవిష్యత్తు పరిశ్రమలకు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటి అంశాలను సానుకూలంగా చూడాల్సింది పోయి, వాటన్నింటినీ అంకెల గారడీగా, ప్రచార ఆర్భాటంగా చిత్రీకరించడం ఎంతవరకు సమంజసం? ప్రజాపక్షమని చెప్పుకునే ఈ కుటిల పత్రికలు ప్రజలకు ఉపాధి, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పారిశ్రామిక భవిష్యత్తు గురించి ఆలోచించకపోవడం వారి దౌర్భాగ్య స్థితికి అద్దంపడుతున్నాయి. పెట్టుబడుల ప్రతిపాదన పరిశ్రమలుగా మారడానికి సమయం పడుతుంది. కానీ రాష్ట్రానికి పెట్టుబడులు రావడమే నేరం అన్నట్లుగా రోత రాతలు రాయడానికి కొందరికి క్షణం కూడా పట్ట లేదు. చంద్రబాబుపై రాజకీయ కక్షతో రాష్ట్ర ప్రగతిని అడ్డుకొనే రోత రాతలు రాయడం ఏమిటి? రాష్ట్రం బాగుపడితేనే ప్రజలు బాగుపడటం, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం మీకు కంటగింపుగా ఉందా?

కమ్యూనిస్టుల పత్రికలు వారి మిత్రపక్ష పత్రిక సాక్షితో పోటీ!

చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించిన రూ.32.49 లక్షలకోట్ల పెట్టుబడి ప్రతిపాదనలను చూసి విమర్శలు గుప్పిస్తున్న విశాలాంధ్ర...వాటి వెనుక ఉన్న ప్రాజెక్టుల పురోగతిని ఎందుకు విస్మరించింది? 2024 జూన్ నుంచి రాష్ట్రానికి వచ్చిన 714పెట్టుబడి ప్రతిపాదనల్లో 526 ప్రాజెక్టులు అమలు దిశగా పురోగమిస్తున్నాయి. వీటి విలువ సుమారు రూ.17.10 లక్షల కోట్లు. ప్రాజెక్టుల సంఖ్య ఆధారంగా ఇది 74శాతం మార్పిడి రేటు ఉంది. మరోవైపు 303 ప్రాజెక్టులు రూ.7.30 లక్షల కోట్ల పెట్టుబడితో గ్రౌండింగ్ దశకు చేరాయి. ఇవన్నీ ప్రభుత్వ ప్రకటనలే కాదు... పరిశ్రమల శాఖ వెల్లడించిన ప్రాజెక్టుల పురోగతి గణాంకాలు. ఈ వాస్తవాలను పక్కనపెట్టి ఒక్క పరిశ్రమ కూడా పూర్తి కాలేదంటూ రోత రాతలు రాయడం ఏ రకమైన జర్నలిజమో వారికే తెలియాలి. అబద్దాలు, వంకర రాతలు రాయడంలో కమ్యూనిస్టు పత్రికలు వారి మిత్రపక్ష పత్రిక సాక్షితో పోటీపడుతున్నాయి.

సదస్సుకు విద్యార్థులు, ఉద్యోగులు రాకూడదనే నిబంధన ఉందా?

పెట్టుబడి ప్రతిపాదన, ప్రభుత్వ అనుమతి, భూమి కేటాయింపు, నిర్మాణం, యంత్రాల ఏర్పాటు, ఉత్పత్తి ప్రారంభం అనేవి వేర్వేరు దశలు. ఒక భారీ పరిశ్రమ ఏర్పాటు కావడానికి నెలలు, కొన్నిసార్లు సంవత్సరాలు పడుతుంది. ఈ కనీస అవగాహన కూడా లేకుండా ఒప్పందాలు చేసుకున్న మరుసటి రోజే పరిశ్రమలు ఉత్పత్తి ప్రారంభించాలన్నట్టు రాతలురాయడం హాస్యాస్పదం. పెట్టుబడులు రావడానికి ప్రభుత్వ కృషి అవసరం. వాటిని పరిశ్రమలుగా మార్చడానికి పరిపాలనా చిత్తశుద్ధి, మౌలిక సదుపాయాలు, పారిశ్రామికవేత్తల నిబద్ధత అవసరం. ఈ ప్రక్రియను అర్థం చేసుకోకుండా విమర్శలు చేయడం ద్వారా రాష్ట్రానికి మీకు ఒరిగేదేమిటి? సీఐఐ సదస్సుకు కళాశాల విద్యార్థులు హాజరయ్యారని, ప్రైవేటు ఉద్యోగులు ప్రతినిధులుగా పాల్గొన్నారని విమర్శించారు. అసలు విద్యార్థులు అంతర్జాతీయ పారిశ్రామిక సదస్సుకు హాజరు కావడంలో తప్పేముంది? రేపటి పారిశ్రామికవేత్తలు, శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు, ఉద్యోగులు నేటి విద్యార్థులే కదా? ప్రపంచ పారిశ్రామిక రంగంలో వస్తున్న మార్పులు, కొత్త సాంకేతికత, ఉపాధి అవకాశాల గురించి వారు తెలుసుకోవడం తప్పా? విద్యార్థులకు భవిష్యత్తు అవకాశాలను పరిచయం చేయడం ప్రచార ఆర్భాటమా? ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సదస్సుకు హాజరైతే ఏ విధంగా అభ్యంతరకరమవుతుంది? అసలు పెట్టుబడిదారుల సదస్సులకు విద్యార్థులు, ఉద్యోగులు, పారిశ్రామిక ప్రతినిధులు రాకూడదనే నిబంధన ఎక్కడైనా ఉందా? విమర్శించడానికి ఏ అంశం దొరక్కపోతే చివరకు హాజరైన విద్యార్థుల గురించి కూడా అనుమానాలు సృష్టిస్తూ పిచ్చి రాతలు రాయడం దిగజారుడుతనానికి నిదర్శనం కాదా?

అంతర్జాతీయ గుర్తింపు కంటే చంద్రబాబును విమర్శించడమే లక్ష్యంగా...

31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 58 దేశాలకు చెందిన ప్రతినిధులు, అంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలు, ప్రభుత్వ ప్రతినిధులు హాజరయ్యారు. భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ప్రశంసించారు. గ్రీన్ ఎనర్జీ, కృత్రిమ మేధస్సు, సెమీ కండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, పోర్టులు, ఏరోస్పేస్, ఆధునిక తయారీ రంగాల్లో రాష్ట్రం పారిశ్రామిక కేంద్రంగా ఎదిగే అవకాశాలను ఆయన ప్రస్తావించారు. పెట్టుబడి ఒప్పందాలను క్షేత్రస్థాయి ఫలితాలుగా మార్చాలని కూడా సూచించారు. అంటే పెట్టుబడులను ఆహ్వానించడమే కాదు,వాటినికార్యరూపంలోకి తీసుకురావాలన్న బాధ్యత కూడా గుర్తుచేశారు.కానీ 'విశాలాంధ్ర'కథనంలో మాత్రం అంతర్జాతీయ గుర్తింపు కంటే చంద్రబాబును విమర్శించడానికే ప్రాధాన్యత ఇచ్చారు..

'బాబు-డాబు' కథనంతో అభివృద్ధి నిరోధక బుద్ధి

రాష్ట్రంలో ఆరుపోర్టుల సరకు నిర్వహణ సామర్థ్యం 346 మిలియన్ టన్నులకు చేరింది. రామాయపట్నం, మచిలీపట్నం,మూలపేట పోర్టుల నిర్మాణం...కాకినాడ గేట్‌వే, దుగరాజపట్నం నౌకా నిర్మాణ క్లస్టర్ వంటి ప్రణాళికలు భవిష్యత్తులో పారిశ్రామిక రంగానికి కొత్త అవకాశాలను సృష్టించనున్నాయి. భోగాపురం విమానాశ్రయం,అమరావతి అభివృద్ధి,రైల్వే కారిడార్లు, పారిశ్రామిక పార్కులు రాష్ట్రాన్ని పెట్టుబడులకు అనుకూలమైన గమ్యస్థానంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగం. పెట్టుబడిదారుడు ఒక రాష్ట్రాన్ని ఎంచుకునేటప్పుడు కేవలం ప్రభుత్వ ఆహ్వానాన్ని మాత్రమే చూడడు. అక్కడ భూమి ఉందా? నీటి వసతి ఉందా? విద్యుత్ అందుబాటులో ఉందా? రవాణా సదుపాయాలు ఎలా ఉన్నాయి? నైపుణ్యం కలిగిన మానవవనరులు ఉన్నాయా? ప్రభుత్వ విధానాల్లో స్థిరత్వం ఉందా? అనే అంశాలను పరిశీలిస్తాడు. ఈ అవసరాలను గుర్తించి చంద్రబాబు ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. వీటిని బాబు – డాబు అంటూ కథనం రాయడం ద్వారా అభివృద్ధి నిరోధక బుద్ధిని బయటపెట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో నిరుద్యోగం ఒకటి. లక్షలాది మంది యువత ఉద్యోగాల కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్తున్నారు. 2026 నవంబరు నాటి ప్రాజెక్టుల నివేదిక ప్రకారం 714 ప్రతిపాదనలకు సుమారు 19.2లక్షల ఉద్యోగాల కల్పన సామర్థ్యం ఉంది. ఇవి అంచనా అవకాశాలే అయినప్పటికీ వాటిని నిజమైన ఉద్యోగాలుగా మార్చడానికి ప్రభుత్వం కృషిచేస్తోంది.ఆకృషిని ప్రోత్సహించాల్సిందిపోయి పెట్టుబడుల ప్రయత్నాన్నే అపహాస్యం చేయడం యువత భవిష్యత్తుకు మేలు చేస్తుందా.


రోత రాతలతో పత్రికా విలువలకు ఘోరీ కట్టడమే అవుతుంది!

దేశంలో కమ్యూనిస్టు పార్టీలు నేడు తమ రాజకీయ ప్రాధాన్యాన్ని కోల్పోతున్న పరిస్థితి. దేశవ్యాప్తంగా వారి ఎన్నికల ప్రాబల్యం తగ్గుతున్నా, తమ విమర్శనాత్మక వైఖరిని సమీక్షించుకోవట్లేదు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపడటానికి పరిశ్రమలు, ఉద్యోగాలు, పెట్టుబడులు అవసరమనే వాస్తవాన్ని గుర్తించకుండా పెట్టుబడులన్నీ మోసం, అంకెల గారడీ అని, పారిశ్రామిక సదస్సులన్నీ ప్రచారమే అన్నట్లు నీచపు రాతలురాయడం ప్రజాపక్షమా? చంద్రబాబుపై విమర్శలు చేయడానికి జగన్ రాజకీయ వాదనలనే మరో రూపంలో వినిపించడం వల్ల కమ్యూనిస్టు సిద్ధాంతాలకు జరిగే మేలు ఏమిటి? కేవలం రాజకీయ కక్షతో పెట్టుబడుల ప్రయత్నాలను అపహాస్యం చేయడం సమర్థనీయమా? పెట్టుబడులపై ప్రశ్నించండి, ఒప్పందాల అమలును నిలదీయండి. అంతేతప్ప రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయనే అక్కసుతో వాటిని అంకెల గారడీగా చిత్రీకరించడం, విద్యార్థుల భాగస్వామ్యాన్ని అపహాస్యం చేయడం, అంతర్జాతీయ సదస్సును రాజకీయ విమర్శలకు వేదికగా మార్చడం పత్రికా విలువలకు ఘోరీ కట్టడమే అవుతుంది.

- నీరుకొండ ప్రసాద్

కోస్తాంధ్రకు అక్వాన్ ముప్పు

- నెల్లూరు-తుని మధ్య తుపాను తీరం దాటే అవకాశం
- గురువారం అతి తీవ్ర తుపానుగా బలపడే అంచనా..
- గంటకు 145 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం
- కోస్తాంధ్రకు భారీ నుంచి అత్యంత భారీ వర్ష సూచన..
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ హెచ్చరిక



విజయవాడ (చైతన్య రథం): బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను క్రమంగా బలపడుతోంది. దక్షిణ మధ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన తీవ్ర వాయుగుండం తుపానుగా బలపడిందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీనికి అక్వాన్‌గా నామకరణం చేసినట్లు తెలిపారు. గత ఆరు గంటలుగా గంటకు 10 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న తుపాను, మంగళవారం సాయంత్రానికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందన్నారు.

ప్రస్తుతం ఈతుపాను చెన్నైకి 610 కి.మీ., మచిలీపట్నానికి 660 కి.మీ., విశాఖపట్నానికి 670కి.మీ., ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని వివరించారు. ప్రస్తుత వాతావరణ అంచనాల ప్రకారం పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ గురువారం ఉదయానికి అతితీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉందన్నారు.శుక్రవారం మధ్యాహ్నానికి నెల్లూరు–తుని మధ్యతీరందాటే అవకాశముందని వెల్లడించారు. తీరందాటే సమయంలో గంటకు 120–130కి.మీ. వేగంతో, గరిష్ఠంగా 145కి.మీ. వేగంతో బలమైన గాలులు వీచే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సముద్రం అలజడిగా ఉండి అలలు ఎగసిపడే అవకాశంఉన్నందున మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని స్పష్టం చేశారు.

కోస్తాంధ్రకు భారీ వర్ష సూచన

అక్వాన్ తుపాను ప్రభావంతో ఎల్లుండి నుంచి కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్‌జైన్ తెలిపారు. గురు,శుక్రవారాల్లో అత్యంత భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తుపాను ప్రభావం చూపే జిల్లాల యంత్రాంగాన్ని ఇప్పటికే అప్రమత్తం చేశామని పేర్కొన్నారు.

జిల్లాలవారీగా వర్ష సూచన

గురువారం ఏలూరు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ బలమైన ఈదురుగాలులతో అత్యంత భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, గుంటూరు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీనుంచి అతి భారీవర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం,అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఎన్టీఆర్, పల్నాడు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు.

శుక్రవారం ఏలూరు, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, బాపట్ల జిల్లాల్లో అక్కడక్కడ బలమైన ఈదురుగాలులతో అత్యంత భారీవర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, పోలవరం, ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని పేర్కొన్నారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. కోస్తాంధ్ర తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు వ్యవసాయ పనుల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ప్రజలకు ముందస్తు హెచ్చరికలు.. జాగ్రత్తలు

తుపాను ముప్పునేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రఖర్ జైన్ సూచించారు. తుపాను ప్రభావంవల్ల ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు. తుపానుకు ముందు ఎలాంటి పుకార్లను నమ్మకుండా ప్రశాంతంగా ఉండాలని, భయాందోళనలకు గురికావద్దని సూచించారు. మొబైల్ ఫోన్లను పూర్తిగా ఛార్జింగ్ చేసుకుని, విపత్తుల నిర్వహణ సంస్థ, ఆర్టీజీఎస్, ఐఎండీ పంపే వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తుండాలన్నారు. విలువైన పత్రాలు, సర్టిఫికెట్లను వాటర్‌ప్రూఫ్ కవర్లలో భద్రపరుచుకోవాలని, కనీసం ఒక వారానికి సరిపడా ఆహార పదార్థాలు, తాగునీటితో అత్యవసర కిట్ సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఇంటి పైకప్పు, తలుపులు, కిటికీలు సురక్షితంగా ఉన్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలని సూచించారు.

తుపాను సమయంలో ఇంట్లోని విద్యుత్ మెయిన్ స్విచ్‌ను ఆఫ్ చేసి, గ్యాస్ కనెక్షన్లను తొలగించి, తలుపులు, కిటికీలను గట్టిగా మూసి ఉంచాలన్నారు. ఇల్లు సురక్షితంగా లేదని భావిస్తే ముందుగానే పునరావాస కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, భవనం ఆకస్మికంగా దెబ్బతినే సూచనలు కనిపిస్తే బలమైన టేబుల్ లేదా బెంచ్ కింద తలదాచుకోవాలని తెలిపారు. వరద ముప్పు ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారులు సూచించిన వెంటనే ఎత్తైన, సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని కోరారు. తుపాను సమయంలో బయట ఉంటే దెబ్బతిన్న లేదా పాత భవనాల్లోకి వెళ్లకూడదని, చెట్లు, హోర్డింగులు, విద్యుత్ స్తంభాలకింద నిలబడరాదని హెచ్చరించారు. తుపాను ప్రభావం తగ్గిన తర్వాతకూడా జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ప్రఖర్‌జైన్ సూచించారు. అధికారిక ప్రకటన వెలువడే వరకు పునరావాస కేంద్రాలను విడిచి ఇళ్లకు వెళ్లవద్దన్నారు. తెగిపడిన విద్యుత్ తీగలు, విరిగిన విద్యుత్ స్తంభాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, నీటిలో తడిసిన లేదా దెబ్బతిన్న ఎలక్ట్రానిక్ వస్తువులను ఎలక్ట్రీషియన్‌తో తనిఖీ చేయించిన తర్వాతే వినియోగించాలని స్పష్టం చేశారు.

సహాయం కోసం టోల్‌ఫ్రీ నంబర్లు

తుపాను కారణంగా ఏ సమస్య ఎదురైనా 9552300009 నంబర్‌లోని 'మన మిత్ర'సేవ ద్వారా వెంటనే అధికారులకు తెలియజేయవచ్చని ప్రఖర్ జైన్ తెలిపారు. అత్యవసర సహాయం, సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థకు చెందిన 112, 1070, 18004250101 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలని సూచించారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని స్పష్టం చేశారు. తమ పడవలు,తెప్పలను సురక్షిత ప్రాంతాల్లో బలమైన తాళ్లతో గట్టిగా కట్టి ఉంచాలని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ సూచించారు.

సంక్షేమ వసతి గృహాల్లో
2.65 లక్షల మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు

- 3,218 మందిలో రక్తహీనత.. 4,436 మందికి చర్మవ్యాధులు గుర్తింపు
- తుపానుల అనంతరం రెండు వారాలపాటు ప్రత్యేక వైద్య శిబిరాలు..
- 2,148 వసతి గృహాల్లో పరీక్షలు
- పరిశుభ్రత, తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారుల సూచన

అమరావతి (చైతన్య రథం): తుపానుల అనంతరం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థుల ఆరోగ్యపరిరక్షణకు వైద్యారోగ్యశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా నవంబరు 1 నుంచి 13వతేదీ వరకు రెండు వారాల పాటు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 2,148సంక్షేమ వసతి గృహాల్లోని 2,65,556 మంది విద్యార్థులకు జ్వరాలు, రక్తహీనత, చర్మ, శ్వాసకోశ, దంత తదితర ఆరోగ్య సమస్యలపై పరీక్షలు చేశారు. ఆయా వసతిగృహాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యులు, పారామెడికల్ సిబ్బంది ఈ పరీక్షల్లో పాల్గొన్నారు. అవసరమైన విద్యార్థులకు అక్కడికక్కడే చికిత్స అందించడంతోపాటు, మరికొందరికి తదుపరి వైద్యసేవలను కొనసాగిస్తున్నారు.సాధారణంగా స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారుల పర్యవేక్షణలో ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తుండగా,వరుస తుపానుల నేపథ్యంలో ఈసారి ప్రత్యేకంగా విస్తృత స్థాయిలో పరీక్షలు చేపట్టారు.

4,436 మందికి చర్మవ్యాధులు

వైద్య పరీక్షల్లో 4,436 మంది విద్యార్థులకు చర్మవ్యాధులు ఉన్నట్లు గుర్తించారు. పరీక్షలు చేయించుకున్న వారిలో ఇది 1.67 శాతం. మరో 961 మందికి శ్వాసకోశ సంబంధిత వ్యాధులు (0.36 శాతం), 2,750 మందికి దంత సమస్యలు (1.03 శాతం), 85 మందికి అతిసార వ్యాధులు (0.03 శాతం) ఉన్నట్లు వెల్లడైంది. మలేరియా కేసులు 14 (0.01 శాతం), టైఫాయిడ్ కేసులు 8 (0.01 శాతం) నమోదయ్యాయి. ఒక్క డెంగీ కేసు కూడా నమోదు కాలేదు. అదేవిధంగా 3,218 మంది విద్యార్థుల్లో రక్తహీనత (1.21 శాతం), మరో 1,842 మందిలో ఇతర ఆరోగ్య సమస్యలు (0.69 శాతం) ఉన్నట్లు వైద్య పరీక్షల్లో గుర్తించారు.

జిల్లాల్లో ప్రత్యేక ఆరోగ్య సమస్యలు

జిల్లాలవారీగా నిర్వహించిన పరీక్షల్లో కొన్ని ప్రాంతాల్లో ప్రత్యేక ఆరోగ్య సమస్యలు వెలుగుచూశాయి. కాకినాడ జిల్లాలో 15,165 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, చర్మవ్యాధులు, దంత సమస్యలు, రక్తహీనత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఏలూరు జిల్లాలో 14,918 మందికి పరీక్షలు నిర్వహించగా, శ్వాసకోశ, చర్మవ్యాధులతోపాటు ఇతర ఆరోగ్య సమస్యలు వెలుగుచూశాయి. అనకాపల్లి జిల్లాలో 11,030 మందికి పరీక్షలు నిర్వహించగా, చర్మవ్యాధులు ప్రధానంగా నమోదయ్యాయి. పోలవరం జిల్లాలో 27,281 మందికి పరీక్షలు నిర్వహించి చర్మ, దంత సమస్యలతోపాటు మలేరియా, టైఫాయిడ్ కేసులను గుర్తించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలో 10,691 మందికి పరీక్షలు నిర్వహించగా, చర్మ, దంత సమస్యలు, మలేరియా, అతిసార కేసులు నమోదయ్యాయి. ఆరోగ్య సమస్యలు గుర్తించిన విద్యార్థులకు సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

442 వసతి గృహాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడాలి

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు వసతి గృహాల్లో తాగునీటి నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార భద్రత, పరిసరాల పరిస్థితులను వైద్య బృందాలు క్షుణ్ణంగా పరిశీలించాయి. నివేదిక ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 1,706 వసతి గృహాల్లో పారిశుద్ధ్య పరిస్థితులు బాగుండగా, మరో 442 వసతి గృహాల్లో మెరుగుపరచాల్సిన అవసరం ఉందని గుర్తించారు. మరుగుదొడ్ల నిర్వహణకు సంబంధించి 1,238 వసతి గృహాల్లో పరిస్థితులు బాగున్నట్లు తేలింది. మరో 896 వసతి గృహాల్లో మరుగుదొడ్ల నిర్వహణను మెరుగుపరచాల్సి ఉందని, 14 చోట్ల మరుగుదొడ్లు అందుబాటులో లేవని లేదా మరమ్మతులు అవసరమని నివేదికలో పేర్కొన్నారు.


తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక సూచనలు

వసతి గృహాల్లో సురక్షిత తాగునీటి సరఫరాను నిర్ధారించేందుకు క్రమం తప్పకుండా నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని, తగినంత క్లోరినేషన్ చేపట్టడంతోపాటు నీటి సరఫరాను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులు సూచించారు. మరుగుదొడ్లు, చేతులు కడుక్కునే సదుపాయాలను సక్రమంగా నిర్వహించాలని, పారిశుద్ధ్య ప్రమాణాలను పటిష్ఠంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వంటశాలల పరిశుభ్రత, ఆహార నిల్వ, వంట తయారీ విధానాల్లో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. దోమల వృద్ధి కేంద్రాలను పూర్తిస్థాయిలో తొలగించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు దోమల నియంత్రణ చర్యలను వేగవంతం చేయాలని తెలిపారు.

వసతి గృహాల్లో వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, అనుమానిత వ్యాధి కేసులు ఎక్కువ సంఖ్యలో నమోదైనా లేదా కేసులసంఖ్య అసాధారణంగా పెరిగినా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యాధుల వ్యాప్తిని అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు సమర్పించిన నివేదికలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు, ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ ఆర్. వెంకటరమణ పేర్కొన్నారు.

‘పల్లె పండుగ’లతో రెండేళ్లలోనే రూ.32వేల కోట్లు ఖర్చు

- గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మారుస్తున్న కూటమి ప్రభుత్వం
- ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా పలు పథకాల అమలు
- గత ప్రభుత్వ హయాంలో రూ.9వేల కోట్ల నిధులను దారిమళ్లించిన గొడ్డలి పార్టీ



వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలతోపాటు పంచాయతీలనూ నిర్వీర్యం చేశారు. అధికారాలు, నిధులు, విధులను కాగితాలకే పరిమితం చేసి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తేనే దేశాభివృద్ధి సాధ్యమనే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్వర్యంలో డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అడుగులు వేస్తున్నారు. అందులో భాగంగానే 2024 ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13,326 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి వరల్డ్ రికార్డు సాధించారు. అదే విధంగా పల్లె పండుగ 1, 2, 3 ద్వారా గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మార్చడానికి, మౌలిక వసతులను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గత ఐదేళ్ల పాలనలో పంచాయతీ నిధులు రూ.9వేల కోట్లను దారి మళ్లించి పల్లెలను, గ్రామ పరిపాలనను నిర్వీర్యం చేశారు. కనీసం బ్లీచింగ్ చల్లడానికి కూడా నిధుల్లేకుండా చేశారు. గాడి తప్పిన పంచాయతీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది.

15 ఆర్థిక సంఘం నిధులు జమ

కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.9వేల కోట్లను దారి మళ్లించి గ్రామీణాభివృద్ధిపై గొడ్డలివేటు వేసింది వైసీపీ ప్రభుత్వం. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4,200 కోట్లు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి బాటలు వేసింది కూటమి ప్రభుత్వం.

పల్లె పండుగలు 1,2,3

గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని కూటమి ప్రభుత్వం రూ.31,685 కోట్లతో పల్లె పండుగ 1, 2, 3 ద్వారా గ్రామాల ముఖచిత్రాన్ని మార్చేస్తోంది. ఈ కార్యక్రమాల ద్వారా ఇప్పటికే 12,500 సీసీ రోడ్లు, 19,100 బీటీ రోడ్లు నిర్మించగా 60,264 మిని గోకులాలు ఏర్పాటు చేశారు. 1,04,000 ఎకరాల్లో ఉద్యానవన మొక్కల పెంపకం చేపట్టి 97వేల నీటి కుంటలు (ఫార్మ్ పాండ్లు), పశువుల తాగునీటి అవసరాల కోసం 15,500 నీటి తొట్టెలు నిర్మించారు. గ్రామాల్లో పారిశుధ్యం కోసం 82వేల వ్యక్తిగత సోక్ పిట్లు కూడా నిర్మించారు. మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పల్లె పండుగ-2, 3 ద్వారా రూ.110 కోట్ల వ్యయంతో 1,000 కి.మీ. మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.అదే సమయంలో ‘అడవితల్లి బాట’-1, 2ద్వారా రూ.3,083 కోట్లతో 3,215కి.మీ. రోడ్ల లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. ఇప్పటికే 1,974 కి.మీ. రోడ్లు పూర్తి చేసి డోలీ రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చే దిశగా కృషి కొనసాగుతోంది.

వీబీజీ-రామ్‌జీ గ్రామీణ శ్రామికులకు వరం:

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం 2025లో తీసుకొచ్చిన కొత్త చట్టం వీబీజీ-రామ్‌జీ (విక్షిత్ భారత్-రోజ్‌గార్, అజీవిక మిషన్- గ్రామీణ్) గ్రామీణ శ్రామికులకు వరంగా మారుతోంది. గతంలో అమలులో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేస్తూ... గ్రామీణ ప్రజలకు మరింత బలమైన ఉపాధి హామీ, త్వరితగతిన వేతన చెల్లింపులు, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే దీని ముఖ్య లక్ష్యం. వీబీజీ-రామ్‌జీ పథకం కింద కేంద్రం ప్రభుత్వం 60శాతం నిధులు రూ.2,226 రాష్ట్రవాటా రూ.1,484 కోట్లు ఖర్చు చేశారు. గతంలో ఎంజీఎన్ఆర్‌జీఏ కింద ఒక్కో గ్రామీణ కుటుంబానికి సంవత్సరానికి 100 రోజులు పనులు మాత్రమే ఉండేవి. వీబీజీ-రామ్‌జీ పథకంలో 125 రోజులకు పెంచారు. ఈ పథకం గ్రామీణ పేదలు, రోజువారీ కూలీల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో మైలురాయిగా నిలుస్తుంది.

గత వైసీపీ ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకంలో తప్పుడు మస్తర్ల ద్వారా రూ.1,300 కోట్లు దోచుకున్నారు. నరేగా నిధుల దుర్వినియోగంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫేషియల్ మస్తర్ల ద్వారా అవినీతికి అడ్డుకట్ట వేసింది.

ప్రజల దాహార్తి తీర్చే ‘జల్‌జీవన్ మిషన్’:

ఇంటింటికీ తాగునీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జల్‌జీవన్ మిషన్ (జేజేఎం)ను గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసింది. రాష్ట్రంలో 95.44 లక్షల కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉండగా 2024 జూన్ నాటికి కేవలం 39 లక్షల కనెక్షన్లు మాత్రమే ఇచ్చారు. కేంద్రం విడుదల చేసిన రూ.26,823 కోట్లలో కేవలం రూ.2,255 కోట్లు మాత్రమే వినియోగించుకుని, మిగిలిన రూ.24,568 కోట్లు మురగపెట్టారు. కూటమి ప్రభుత్వం కేంద్రానికి చేసిన విజ్ఞప్తి మేరకు 95.44 లక్షల కుళాయి కనెక్షన్లు ఇవ్వడానికి గడువును 2028 జూలై 31 వరకు పొడిగించారు. కూటమి ప్రభుత్వం సమూల మార్పులతో గ్రామాల్లోని ప్రతి ఇంటికీ 365 రోజులు నిరంతరం తాగునీరు అందించేందుకు రూ.36,156 కోట్లతో విస్తృత ప్రణాళిక రూపొందించింది. సమీప జలాశయాలు, నదుల నుంచి 77,243 కి.మీ, పైపులైన్ల ద్వారా నీటిని తరలించే వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.

‘స్వచ్ఛ’ రథాలు

గ్రామాల్లో తడి చెత్తతో సంపద కేంద్రాల్లో ఎరువులు తయారు చేయిస్తున్న ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యల పరిష్కారానికి స్వచ్ఛ రథాలను ప్రవేశపెట్టింది. వీటి ద్వారా గడిచిన 16 నెలల్లో కోట్ల విలువైన 2.18 కోట్ల కిలోల ఘన వ్యర్థాలను సేకరించారు. పాత ఇనుము, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ బాటిళ్లు, స్టీల్ వస్తువులను సేకరించి.. బదులుగా గ్రామీణులకు పప్పు, ఉప్పు, చింతపండు, సబ్బులు వంటి ఇతర నిత్యావసర వసువుల అందజేత విజయవంతంగా సాగుతోంది. ఇతర రాష్ట్రాలు సైతం ఆదర్శంగా తీసుకుని స్వచ్ఛ రథాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాయి.

గ్రామీణ ప్రజలపై నెలకు రూ.60 చొప్పున చెత్త పన్ను విధించి దోచుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 81లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పన్ను రద్దు చేసి ఆ చెత్తను క్లియర్ చేస్తోంది.

రైతులను మోసం చేసిన జగన్

పంటలకు మద్దతు ధరల కోసం కేవలం రూ.880 కోట్లు మాత్రమే ఖర్చు చేసి రైతులను మోసం చేశాడు జగన్. కూటమి ప్రభుత్వం రెండేళ్లలోనే రూ.1,200 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసింది. పంటల బీమా క్రాప్ ఇన్యూరెన్స్)ను మూడేళ్లపాటు చెల్లించకుండా కాలయాపన చేశారు. కూటమి ప్రభుత్వం పంటల బీమాను పునరుద్ధరించి గత ప్రభుత్వం వదిలేసిన రూ.2వేల కోట్ల బకాయిలను దశవారీగా చెల్లిస్తోంది.

సాగునీటి ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యం

వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను నిలిపివేసి డయాఫ్రమ్‌వాల్ దెబ్బతినేలా చేశారు. కనీస నిర్వహణ లేక అన్నమయ్య, గుండ్లకమ్మ ప్రాజెక్టులు దెబ్బతిన్నాయి. కూటమి ప్రభుత్వం పోలవరం కొత్త డయాఫ్రమ్‌వాల్ పనులను వేగవంతం చేయడంతో పాటు వెలిగొండ, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కృషి చేస్తోంది. రాబోయే మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులను రూ.35వేల కోట్లతో పూర్తిచేసి 17 లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించాలని, మరో 33.40 లక్షల ఎకరాలను స్థిరీకరించాలని ప్రణాళిక రూపొందించింది.

సెంటు పట్టా పేరుతో పేదల భూములు దోచుకున్న గొడ్డలి పార్టీ ముఠా

వైసీపీ పాలనలో ‘సెంటు పట్టా’ పథకం పేరుతో పేదల భూములను దోచుకున్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామని, గ్రామాల్లోని ప్రభుత్వ భూములు, అసైన్డ్ ల్యాండ్లు, పేదల పేరిట ఉన్న స్థలాలను కబ్జా చేసి తమ పార్టీ నేతలు, కాంట్రాక్టర్లు పంచుకున్నారు. ఈ పథకం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా రూ.7వేల కోట్లకు పైగా ప్రజాధనం, భూములు దుర్వినియోగమయ్యాయి. నిజమైన పేదలకు ఇళ్లు కట్టించకుండా, స్థలాలు కేటాయించకుండా కేవలం రాజకీయ లబ్ధి, స్వలాభం కోసం ఈ పథకాన్ని ఉపయోగించుకున్నారు. ఫలితంగా వేలాది మంది పేదలు ఇళ్లు లేకుండా, స్థలాలు లేకుండా నిరాశకు గురయ్యారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే 5.5 లక్షల ఇళ్లను పంపిణీ చేసి, నిజమైన పేదలకు నివాసాలు కల్పిస్తూ గత పాలనలో జరిగిన మోసానికి చరమగీతం పాడింది.

పట్టాదారు పాస్ పుస్తకంపై జగన్ దిష్టిబొమ్మ


తరతరాలుగా రైతులకు సంక్రమించిన భూముల పట్టాదారు పాస్ పుస్తకాలు, సరిహద్దు రాళ్లపై కూడా జగన్ మోహన్ రెడ్డి తన ఫొటోను ముద్రించుకుని రూ.700 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారు. రైతుల హక్కు పత్రాలను కూడా తన వ్యక్తిగత ప్రచార సాధనంగా మార్చుకున్నారు. ఇది కేవలం అహంకారం కాదు, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన నిదర్శనం. రంగుల పిచ్చితో గ్రామ సచివాలయాలు, పంచాయతీ భవనాలపై పార్టీ రంగులు, సింబల్స్ వేయించి రూ.1,300 కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే జగన్ ఫొటోతో ఉన్న పాస్ పుస్తకాలను పక్కనపెట్టి, సరిహద్దు రాళ్లపై ఉన్న ఫొటోలను తొలగించి రాజముద్రతో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తోంది. ఇప్పటికే దాదాపు 33 లక్షల కొత్త పాస్ పుస్తకాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేసింది.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్

గత ప్రభుత్వం ప్రజల ఆస్తులపై కన్నువేసి, భూములను లాక్కోవాలనే దుర్బుద్ధితోనే ‘ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్’ అనే నల్ల చట్టాన్ని తీసుకొచ్చింది. రీ-సర్వే పేరుతో పేద, మధ్య తరగతి రైతుల రికార్డులను తారుమారు చేసి తమ వర్గానికి చెందిన బడా నాయకుల పేరిట రాసుకునేందుకు పెద్ద కుట్ర రచించారు. నీతి ఆయోగ్ నిబంధనలను పక్కనపెట్టి తమకు తొత్తులుగా ఉండే అధికారులను టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లుగా నియమించుకునేలా చట్టాన్ని మార్చేశారు. పైగా భూ వివాదాల్లో కోర్టుల జోక్యాన్ని పూర్తిగా తొలగించి రైతుల హక్కులను ఆ అధికారుల దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడేలా చేశారు. ఈ ప్రమాదాన్ని గ్రహించిన కూటమి నాయకత్వం, అధికారంలోకి రాగానే దీన్ని రద్దు చేస్తామని ప్రజలకు మాటిచ్చింది. చెప్పినట్లే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే తొలి సంతకాలతోనే ఈ చట్టాన్ని రద్దు చేశారు.

గత పాలకుల నిర్వాకంతో పంచాయతీల ప్రగతి కుంటుపడింది. కూటమి ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కంకణం కట్టుకుంది. ప్రతి గ్రామీణ కుటుంబాన్ని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. కార్పొరేషన్, మున్సిపల్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమికి ఏకపక్ష మద్దతు తెలిపిన ప్రజలు పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమికి జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.



సర్పంచిగా టీడీపీ అభ్యర్థి గురజాన శ్రీదేవి ఏకగ్రీవం



పార్వతీపురం (చైతన్యరథం): మండలంలోని సూడిగం గ్రామ సర్పంచిగా గురజాన శ్రీదేవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమె భర్త చంద్రమౌళి దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీలో నాయకులుగా కొనసాగుతున్నారు. ప్రతి ఎన్నికల్లోనూ పార్టీ గెలుపున కోసం తన వంతు కృషి చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవం జరిగితే గ్రామ అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నజరానా ప్రకటించారు. దీంతో గ్రామస్థులు గ్రామాభివృద్ధిని ఆకాంక్షించి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి శ్రీదేవిని ఏకగ్రీవంగా సర్పంచ్గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీదేవి, చంద్రమౌళి దంపతులను ఎమ్మెల్యే విజయ్ చంద్ర అభినందించారు. ప్రభుత్వ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.

50 వైసీపీ కుటుంబాలు టీడీపీలోకి చేరిక



పార్వతీపురం (చైతన్యరథం): బలిజిపేట మండల కేంద్రంలోని కీలకపాత్ర పోషించిన 50 వైసీపీ కుటుంబాలు సోమవారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. టీడీపీ అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు బూరాడ రామ్మోహనరావు, కెల్ల శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో వీరంతా టీడీపీలో చేరారు. పార్వతీపురం టీడీపీ కార్యాలయంలో సోమవారం టీడీపీలోకి చేరిన వ్యక్తులకు ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో బలిజిపేటకు చెందిన కెల్ల పెదప్పారావు, కెల్ల చిన్నారావు, కెల్ల నారాయణరావు, నరసింగరావు, కెల్ల అప్పారావు, చోడవరపు చిట్టి అప్పారావు, పిసిని సత్యం, కెల్ల శ్రీనివాసరావు, సుబ్బారావు, నాగరాజు, కెల్ల రాము, చోడవరపు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలకు ముగ్ధులై వైసీపీని వీడి టీడీపీలో చేరుతున్నట్టు వారు ప్రకటించారు. అలాగే నారన్నాయుడువలసకు చెందిన ఆబోతుల భాస్కరరావుతోపాటు మరో తొమ్మిది కుటుంబాలు వైసీపీని వీడి ఆ గ్రామ మాజీ సర్పంచి సోము వెంకటరమణ ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.

అభివృద్ధికి అడ్డుపడటం సరికాదు : ఎమ్మెల్యే కళా



చీపురుపల్లి (చైతన్యరథం): విశాఖపట్నంలో ఇటీవల జరిగిన సీఐఐ ఇండస్ట్రియల్ సమిట్ విజయవంతం కావడంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఓర్వలేక రాష్ట్ర అభివృద్ధికి ఆటంకం కలిగించేలా వ్యాఖ్యలు చేయడం తగదని మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత జగన్మోహన్రెడ్డి, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీరును ఎండగట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి వేగవంతమైందని, గతంలో కుదుర్చుకున్న రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాల్లో కొన్ని ఇప్పటికే ప్రారంభమయ్యాయని, మిగిలిన వాటికి ప్రభుత్వం భూసేకరణ పూర్తి చేసిందని కళావెంకటరావు స్పష్టం చేశారు. ఐదేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమను గానీ, విద్యాసంస్థను గానీ తీసుకురాకుండా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన వైసీపీ నేతలు.. నేడు పేదలకు సంక్షేమం అందుతుంటే, రాష్ట్రానికి పరిశ్రమలు వస్తుంటే చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా రాష్ట్రం అభివృద్ధికి సహకరించాలని, అడ్డుపడే ప్రయత్నాలు చేస్తే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని కిమిడి కళావెంకటరావు హెచ్చరించారు.

సర్పంచ్ అభ్యర్థిగా గుబ్బల సత్యవేణి నామినేషన్



జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): జంగారెడ్డిగూడెం మండలం గురువాయిగుడేం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా గుబ్బల సత్యవేణి సోమవారం కూటమి నాయకులతో కలిసి నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అధికార పార్టీ తరఫున పోటీ చేస్తున్న సర్పంచ్తో పాటు వార్డు నెంబర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని, గురువాయిగుండం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టెక్కలి క్రీడాకారులకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు


- అంతర్జాతీయ వేదికపై టెక్కలి క్రీడాకారుల సత్తా.. గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు!
- క్రీడాకారులు, కోచ్ను అభినందించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి (చైతన్యరథం): టెక్కలి ప్రాంతానికి చెందిన టైక్వాండో క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించి భారతదేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా చాటడం గర్వకారణమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. సోమవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గుర్తింపు పొందిన టెక్కలి ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం టైక్వాండో క్రీడాకారులు, శిక్షకుడు నర్సిపురం శేఖర్ బృందాన్ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2026 ఆగస్టు 9న తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన టైక్వాండో పోటీల్లో టెక్కలి ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రానికి చెందిన క్రీడాకారులు, కోచ్ నర్సిపురం శేఖర్తో పాటు మెండ తపస్వి (బ్లాక్ బెల్ట్), తమిరె జ్ఞానదీప్, అట్టాడ మహీధర్ నాయుడు పాల్గొని అరుదైన ప్రపంచ రికార్డు సాధన కోసం తమ ప్రతిభను చాటారు. ఈ ఘనతను అధికారికంగా ధ్రువీకరిస్తూ లండన్, యునైటెడ్ కింగ్డమ్లోని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ సర్టిఫికెట్లు, బంగారు పతకాలను పంపించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. టెక్కలి ప్రాంత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారుల కృషి, పట్టుదలతో పాటు కోచ్ శేఖర్ అందించిన శిక్షణ అభినందనీయమని పేర్కొన్నారు. ఈ విజయం టెక్కలి ప్రాంతానికే కాకుండా యావత్ భారతదేశానికి గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం

- కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుసే అవకాశం



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ముప్పు పొంచి ఉంది. ఇటీవల అర్నబ్, మురసు తుపానులతో నష్టం వాటిల్లింది. ప్రస్తుతం అక్వాన్ తుపాను కోస్తాంధ్రపై తీవ్ర ప్రభావం చూపనుందని అధికారులు తెలిపారు. బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం క్రమంగా బలపడుతూ తుపానుగా మారుతోంది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండం చెన్నైకి 720 కిలోమీటర్లు, విశాఖపట్నంకు 820 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. దక్షిణ, మధ్య పశ్చిమ బంగాళాఖాతంలోకి ప్రవేశించాక ఇది తుపానుగా మారే అవకాశం ఉండగా, ఇరాన్ సూచించిన ప్రకారం ఈ తుపానుకు 'అక్వాన్'గా నామకరణం చేశారు. అక్వాన్ తుపానుగా మారి, నేడు సాయంత్రానికి ఇది తీవ్ర తుపానుగా బలపడే అవకాశం ఉంది. ఆ తర్వాత మరో రెండ్రోజుల్లో మరింత ఉద్ధృతమై ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదిలే సూచనలు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ హెచ్చరికలతో తీరప్రాంత జిల్లాల అధికారులు అప్రమత్తమయ్యారు. ఆగ్నేయ, దానికి ఆనుకుని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండం వేగంగా బలపడుతోంది. గడిచిన ఆరు గంటల్లో గంటకు 8 కిలోమీటర్ల వేగంతో కదులుతున్న ఈ తీవ్ర వాయుగుండం ఒడిశాలోని గోపాల్పూర్కు 940 కి.మీ. దూరంలో కేంద్రీకృతమై ఉందని ఏపీఎస్డీఎంఏ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడించారు. దక్షిణమధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలోకి ప్రవేశించాక సోమవారం సాయంత్రానికి తుపానుగా బలపడిందని, నవంబర్ 17న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఆ తరువాత 48 గంటల్లో అతి తీవ్ర తుపానుగా రూపొంది కోస్తాంధ్ర తీర ప్రాంతానికి చేరుకునే సూచనలు ఉన్నాయని పేర్కొన్నారు. అక్వాన్ తుపాను ప్రభావంతో ఈ నెల 18 నుంచి గురువారం, శుక్రవారాల్లో కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవడంతో పాటు బలమైన ఈదురుగాలులు వీస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ శాఖ హెచ్చరించింది. ఈ తుపాను పరిస్థితుల్లో కోస్తా తీరప్రాంత ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని.. అలాగే రైతులు తమ వ్యవసాయ పనుల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. సముద్రం అల్లకల్లోలంగా ఉన్నందున మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లరాదని విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలు జారీ చేసింది.

నేరస్తులకే వైసీపీ నేతల పరామర్శలు : ఎమ్మెల్యే నసీర్

- రాష్ట్రంలో ప్రజల గురించి వైసీపీకి పట్టనే పట్టదు
- నామినేషన్లను అడ్డుకుంటే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయగలిగేవారా ?
- రామచంద్రారెడ్డికి, సజ్జలకు చట్టం గురించి తెలియదా ?



గుంటూరు (చైతన్యరథం): ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నేతలు తమ పద్ధతి మార్చుకోవడం లేదని, మిర్చి దొంగ అప్పిరెడ్డిని పరామర్శించడానికి వచ్చి పోలీసులపై దాడి చేయడం హేయమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ మండిపడ్డారు. సోమవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదాకు కూడా నోచుకోని వైసీపీ ఇంకా తన దౌర్జన్య వైఖరిని మార్చుకోలేదన్నారు. పోలీసులు పచ్చ చొక్కాలు తొడుక్కొని ఉంటే స్థానిక ఎన్నికల్లో వైసిపి కనీసం పోటీ చేయగలిగేదా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అంటూ ఎమ్మెల్యే నసీర్ ప్రశ్నించారు. నిందితులను పరామర్శించే సంస్కృతి వైసీపీకే చెల్లిందని ఎద్దేవా చేశారు. 19 కేసులు ఉన్న లేళ్ల అప్పిరెడ్డి నిర్దోషి అయితే కోర్టులో నిరూపించుకోవాలని హితవు పలికారు. పార్టీ నాయకులకు, కార్యకర్తలకు జగన్మోహన్ రెడ్డి కనీస క్రమశిక్షణ నేర్పించాలన్నారు. వైసీపీ అజెండా ఏంటో రాష్ట్ర ప్రజలకు ఇప్పటికే స్పష్టంగా అర్థమైందని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బుద్ధి చెప్పారని అన్నారు. ఓట్లతో నిండి ఉన్న బ్యాలెట్ బాక్స్ను అప్పిరెడ్డి అక్రమంగా తన స్వాధీనంలో ఉంచుకున్నారని. బ్యాలెట్ బాక్స్ లపై ఎన్నికల అధికారులు సంతకాలు ఉంటాయనే విషయం తెలియదా అని ప్రశ్నించారు. కేవలం అనుమతి ఉన్న ఒకరిద్దరిని మాత్రమే జైలులోకి అనుమతిస్తారని, సజ్జల రామకృష్ణారెడ్డి , ఆయన అనుయాయులు కాన్వాయ్ మొత్తాన్ని లోపలికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారని తెలిపారు. అడ్డుకోబోయిన పట్టాభిపురం ఎస్ఐ రామాంజనేయులుపై దాడికి పాల్పడటం దారుణం అన్నారు. సకల శాఖల మంత్రిగా పని చేసిన సజ్జలకు ఆ మాత్రం చట్టం గురించి తెలియదా అని నిలదీశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే వైసిపి అవాకులు చవాకులు పేలుతుందని మండిపడ్డారు. తుఫానులు, ఎల్ నిలో వంటి ప్రకృతి వైపరీత్యాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను పరామర్శించకుండా జైలులో ఉన్న నిందితుల దగ్గరకు మాత్రమే వైసీపీ నాయకులు వెళ్తారని విమర్శించారు. స్థానిక సంస్థల్లో ప్రజలు 95 కూటమికి మద్దతుగా నిలిచారన్నారు. చట్టాలను గౌరవించకపోతే వైసీపీకి తగిన శాస్తి జరుగుతుందని ఎమ్మెల్యే నసీర్ హెచ్చరించారు.

రాజమహేంద్రవరం అభివృద్ధికి కూటమికి ప్రజల అండ కావాలి

●కూటమి ప్రభుత్వ రెండున్నరేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

●చైర్మన్ అభ్యర్థి శ్రీదేవి సహా అన్ని డివిజన్లలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం అభివృద్ధికోసం కూటమికి ప్రజల అండ కావాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 18వ డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జానకిరామయ్యను ఆదరించి, తమ విలువైన ఓటుతో గెలిపించాలని ప్రజలను కోరారు. చైర్మన్ అభ్యర్థి శ్రీదేవి మరియు అన్ని డివిజన్లలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తున్న తీరును ప్రజలకు వివరించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక భద్రత, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణాల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ బేరీజు వేసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలు, స్థానిక సమస్యలపై అవగాహన కలిగి, ప్రజలకు అందుబాటులో ఉంటూ డివిజన్ అభివృద్ధికి కృషి చేసే ప్రజాప్రతినిధుల ఎంపిక ఎంతో కీలకమని.. రాష్ట్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు స్థానిక సంస్థల ద్వారా మరింత సహకారం అందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజమహేంద్రవరం నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజల భాగస్వామ్యం కీలకమని, ఎన్నికల్లో అభ్యర్థుల పనితీరు, నిబద్ధత, ప్రజలకు అందుబాటులో ఉండే స్వభావం వంటి అంశాలను పరిశీలించి తమ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వినుకొండలో వైభవంగా శ్రీవారి పంచమ వార్షిక పుష్పయాగ మహోత్సవం



వినుకొండ (చైతన్యరథం): పట్టణంలో శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి సేవాసమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామివారి పంచమ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్తీక మాస శుక్లపక్ష సప్తమి, స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు, వైదిక కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించగా అనంతరం స్వామివారి పంచమ వార్షిక పుష్పయాగ మహోత్సవం భక్తజనుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు శాంతి, సౌభాగ్యాలకు దోహదపడతాయని పేర్కొన్నారు. గత ఐదేళ్లుగా నిరంతరాయంగా స్వామివారి వార్షికోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ట్రస్ట్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

వైసీపీకి భారీ షాక్.. టీడీపీలోకి వలసల జోరు!

●బెజ్జం రాజాజీ, నక్క నాగరాజు, అందె జ్ఞానకుమారితో పాటు 110 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరిక

●మంగళగిరిలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమానికి ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నామని వెల్లడి



మంగళగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ నాయకత్వంలో నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారు. ఈ క్రమంలో తాజాగా వైసీపీకి చెందిన కీలక నాయకులతో పాటు 16, 24, 25వ డివిజన్లకు చెందిన 110 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నాయి. వైసీపీ నేత, మాజీ కౌన్సిలర్ బెజ్జం రాజాజీ, వైఎస్సార్ టీయూసీ పట్టణ అధ్యక్షుడు నక్క నాగరాజు, దిగుడుబావి రామాలయం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అందె జ్ఞానకుమారి తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరితో పాటు ఆయా డివిజన్లకు చెందిన 110 వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరడం విశేషం. ఈ సందర్భంగా టీడీపీ పాలిట్ బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పార్టీ కండువాలు కప్పి నూతనంగా పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానించారు.

అంబాపురం, నిడమానూరులో కూటమి అభ్యర్థుల నామినేషన్లు

●అంబాపురం సర్పంచ్ అభ్యర్థిగా మండల అరుణ నామినేషన్

●నిడమానూరు సర్పంచ్ అభ్యర్థిగా బండి వెంకట్రావు (నాని) నామినేషన్



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ రూరల్ మండలంలోని అంబాపురం, నిడమానూరు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు సర్పంచ్ పదవులకు నామినేషన్లు దాఖలు చేశారు. అంబాపురం సర్పంచ్ అభ్యర్థిగా మండల అరుణ, నిడమానూరు సర్పంచ్ అభ్యర్థిగా బండి వెంకట్రావు (నాని) నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు అందజేశారు. అంబాపురంలో నామినేషన్ కార్యక్రమంలో భాగంగా పాముల కాలువ నుంచి గ్రామ పంచాయతీ కార్యాలయం వరకు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. నిడమానూరులో బండి వెంకట్రావుతో పాటు గ్రామంలోని 16 వార్డులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా నామినేషన్లు సమర్పించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు అభ్యర్థులను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థుల గెలుపునకు కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, సమిష్టి కృషితో విజయం సాధించాలని సూచించారు.

ఏపీని భయపెడుతున్న బీపీ, షుగర్ కేసులు

● కొత్తగా 12 లక్షల మందికి బీపీ, 11 లక్షల మధుమేహ కేసులు నమోదు



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధిక రక్తపోటు (BP), మధుమేహం (Diabetes) కేసులు ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. గతేడాది సెప్టెంబరు 17 నుంచి ఈ ఏడాది నవంబరు 10 వరకు వైద్య ఆరోగ్యశాఖ నాలుగో విడతలో నిర్వహించిన 'ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) సర్వే 4.0'లో విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూశాయి. ఈ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 12,23,185 మందికి బీపీ, 11,58,632 మందికి షుగర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. వీటితో పాటు కొత్తగా 3,339 మందికి నోటి క్యాన్సర్, 9,171 మంది మహిళలకు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులు బయటపడ్డాయి.

ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) సర్వే 4.0'లో భాగంగా 18 ఏళ్లు దాటిన 2.85 కోట్ల మందికి బీపీ, మధుమేహం, నోటి క్యాన్సర్ పరీక్షలు, 1.46 కోట్ల మంది మహిళలకు రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సమగ్ర నివేదికను ఆరోగ్యశాఖ కమిషనర్ చక్రధర్‌బాబు శనివారం ఉదయం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు సమర్పించారు.

తూర్పుగోదావరిలో అత్యధికం

కొత్త కేసులతో కలిపి రాష్ట్రంలో మొత్తం బీపీ బాధితుల సంఖ్య 59.63 లక్షలకు (జనాభాలో 13.93 శాతం), షుగర్ బాధితుల సంఖ్య 48.95 లక్షలకు (జనాభాలో 11.45 శాతం) చేరుకుంది. ముఖ్యంగా వీరిలో 34 లక్షల మందికి బీపీ, షుగర్ రెండూ ఉన్నట్లు గుర్తించడం గమనార్హం. జిల్లాల వారీగా పరిశీలిస్తే తూర్పుగోదావరి, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో బీపీ కేసులు అత్యధికంగా నమోదవగా; తూర్పుగోదావరి, ఎన్టీఆర్, పశ్చిమగోదావరి, కడప, ఏలూరు జిల్లాల్లో మధుమేహ బాధితులు ఎక్కువగా ఉన్నట్లు సర్వే స్పష్టం చేసింది.

60 ఏళ్లు పైబడిన వారిలో 47.60 శాతం నమోదు

వయసుల వారీగా విశ్లేషిస్తే 60 ఏళ్లు దాటిన వారిలోనే అత్యధికంగా బీపీ, షుగర్ సమస్యలు ఉన్నట్లు తేలింది. 60 ఏళ్లు పైబడిన వారిలో 47.60 శాతం మందికి (28,38,552 మంది) బీపీ, 43.39 శాతం మందికి (21,24,428 మంది) షుగర్ ఉన్నట్లు నిర్ధారణ అయింది. అలాగే 50-59 ఏళ్ల మధ్యలో 17,41,147 మందికి బీపీ, 14,76,353 మందికి షుగర్; 40-49 ఏళ్ల మధ్యలో 9,99,833 మందికి బీపీ, 9,22,583 మందికి షుగర్ బయటపడింది. ఇక యువతలోనూ ఈ వ్యాధుల తీవ్రత కనిపిస్తోంది; 30-39 ఏళ్ల మధ్యలో 2,89,865 మందికి బీపీ, 2,86,680 మందికి షుగర్ ఉండగా, 20-29 ఏళ్ల వయసులో 81,983 మంది బీపీ, 75,431 మంది షుగర్‌తో బాధపడుతున్నారు. 18-19 ఏళ్ల మధ్య వయసున్న యువతలో సైతం 11,827 మందికి బీపీ, 10,360 మందికి మధుమేహం ఉన్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది.

బెజవాడ దుర్గమ్మ సేవలో మహిళా మంత్రులు



విజయవాడ (చైతన్యరథం): ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనక దుర్గమ్మను రాష్ట్ర హోం శాఖ మంత్రి అనిత, బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి జి. సంధ్యారాణి సోమవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం పండితులు మంత్రులకు వేద ఆశీర్వచనం అందజేశారు. వారికి దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వి.కె. శీనా నాయక్ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. అనంతరం మల్లేశ్వరుడిని దర్శించుకుని పూజా మండపం వద్ద సాధారణ భక్తులతో కలిసి దేవస్థానం ఉచిత ప్రసాదం స్వీకరించారు.

అభివృద్ధికి పట్టం కట్టండి... ఎమ్మెల్యే కోండ్రు

రాజాం (చైతన్యరథం): రాజాం పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ అన్నారు. సోమవారం బొబ్బిలి జంక్షన్ నుంచి పాత బస్టాండ్ జంక్షన్ మీదుగా నామినేషన్ కేంద్రం వరకు తేదేపా ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరిగింది. జనసేన చైర్మన్ అభ్యర్థి సౌజన్యలతతో పాటు కూటమి కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే నామినేషన్ కేంద్రం వరకు వెళ్లారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇప్పటికే సుమారు రూ.100 కోట్లతో పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కూటమికి మున్సిపల్ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ప్రజలు కూటమి అభ్యర్థులను ఆశీర్వదించి అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్విని, పొగిరి సురేష్ బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలి : మేయర్ లక్ష్మీ అపర్ణ

●పాత గుంటూరులోని శ్రీ గణపతి, అగస్తేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు... అయ్యప్పలకు అన్నప్రసాదాలు అందజేత



గుంటూరు (చైతన్యరథం): పాత గుంటూరులోని శ్రీ గణపతి, అగస్తేశ్వర స్వామి వార్ల దేవస్థానాన్ని గుంటూరు నగర మేయర్ కోవెలమూడి లక్ష్మీ అపర్ణ సోమవారం దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సిరిసంపదలతో వర్ధిల్లాలని, నగరం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. దైవానుగ్రహంతో ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే శక్తి, ప్రజాసేవలో నిరంతరం ముందుకు సాగే సంకల్పం కలగాలని ప్రార్థించారు.

అయ్యప్పస్వామి దేవస్థానంలో అన్నప్రసాదాలు వడ్డించి మేయర్

గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని అయ్యప్పస్వామి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమంలో గుంటూరు నగర మేయర్ కోవెలమూడి లక్ష్మీ అపర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అయ్యప్ప స్వామి మాలధారులకు అన్నప్రసాదాలు వడ్డించి, సేవా కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. అయ్యప్ప స్వామి అనుగ్రహంతో గుంటూరు నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు.

ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నాయకత్వంలో గుడివాడ అభివృద్ధి

● గుడివాడ మున్సిపల్ అభ్యర్థిగా కరుణ నామినేషన్... అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి



గుడివాడ (చైతన్యరథం): గుడివాడ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా కూటమి పార్టీలు బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మరీదు కరుణ సోమవారం ఘనంగా నామినేషన్ దాఖలు చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో నామినేషన్ ర్యాలీ సందడిగా సాగింది. ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక కార్యాలయానికి చేరుకున్న చైర్‌పర్సన్ అభ్యర్థి మరీదు కరుణ తొలుత ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ స్టేట్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, కూటమి ముఖ్య నాయకుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము, రావి తదితర కూటమి పెద్దలు అందించిన టీడీపీ బీ-ఫామ్‌ను భర్త రోహిణితో కలిసి కరుణ తీసుకున్నారు. ఈ సందర్భంగా కరుణ దంపతులకు కూటమి పెద్దలు అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాము, రావి వెంకటేశ్వరరావు, ఇతర కూటమి నాయకులతో కలిసి మరీదు కరుణ టీడీపీ ప్రచార రథంపై నామినేషన్ కేంద్రం ఆర్డీవో కార్యాలయానికి బయలుదేరారు. ప్రజావేదిక నుంచి ప్రారంభమైన ర్యాలీకి దారి పొడవునా వ్యాపారులు, స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. నెహ్రూ చౌక్ సెంటర్‌లో భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి కాలినడకన ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ర్యాలీ ఆసాంతం ఎమ్మెల్యే రాము, రావి, మరీదు కరుణ....ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. గుడివాడ పట్టణంలోని 48 వార్డులకు చెందిన కూటమి కౌన్సిలర్ అభ్యర్థులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీకి మరింత సందడిని తీసుకొచ్చారు. ప్రజావేదిక నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు దారి పొడవున... కూటమి శ్రేణుల ఉత్సాహం కనిపించింది. ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న మరీదు కరుణ మరోసారి ఎమ్మెల్యే రాము, రావి వెంకటేశ్వరరావు ఆశీస్సులు తీసుకుని, వారి సమక్షంలో ఆర్డీవో జి. బాలసుబ్రహ్మణ్యంకు తన నామినేషన్ పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మరీదు కరుణ భావోద్వేగంతో మాట్లాడుతూ.... ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన తనకు గుడివాడ పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడంతో పాటు, ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశాన్ని కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తనపై నమ్మకం ఉంచి చైర్‌పర్సన్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రామన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని చెప్పారు.

ఏపీలో కొత్తగా మరో 4 యూనివర్సిటీలు

● రూ.3,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు... 18వేల మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి



షూలిని యూనివర్సిటీ ఆఫ్ బయోటెక్నాలజీ

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా మరో నాలుగు యూనివర్సిటీలు ఏర్పాటు చేయనున్నారు. రెండు డీమ్డ్ వర్సిటీలు ఆఫ్ క్యాంపస్‌లతో పాటుగా రెండు ప్రైవేట్ యూనివర్సిటీలు రానున్నాయి. ఏపీ ప్రభుత్వంతో ఈ నాలుగు వర్సిటీలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఈ వర్సిటీలు ఎన్ఐఆర్ఎఫ్-2025 జాతీయ ర్యాంకింగ్‌లో టాప్-70 జాబితాలో ఉంటాయంటున్నారు. ఈ నాలుగు వర్సిటీల ద్వారా మొత్తం రూ.3,500 కోట్లు పెట్టుబడులు రానున్నాయి. అమరావతి, విశాఖపట్నాల్లో రెండు యూనివర్సిటీలు ఏర్పాటు చేసేందుకు ఆమోదం వచ్చింది.. మిగిలిన రెండు వర్సిటీలు ఎక్కడ ఏర్పాటు చేయాలన్నది స్పష్టత రావాల్సి ఉంది. ఈ వర్సిటీలు ఏర్పాటు చేస్తే ప్రత్యక్షంగా సుమారు 6 వేల మందికి, పరోక్షంగా 12వేల మందికి ఉపాధి లభిస్తుందని చెబుతున్నారు. ఈ వర్సిటీల ఏర్పాటుకు 200 ఎకరాల వరకు భూమి కావాలి. అమరావతిలో గ్లోబల్ యూనివర్సిటీ సిస్టమ్స్ (జీయూఎస్) ప్రైవేటు వర్సిటీని ఏర్పాటు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యాశాఖతో ఎంవోయూ చేసుకుంది. జీయూఎస్ ఇంటర్నేషనల్ స్థాయిలో ఉన్నత విద్యాసంస్థగా గుర్తింపు ఉంది. జీయూఎస్ పరిధిలో 36 విద్యాసంస్థలు ఉన్నాయి. అమరావతిలో ఈ వర్సిటీ కోసం రెండు విడతల్లో 50 ఎకరాల భూమిని (30+20) అందించాలని అధికారులు ప్రతిపాదించారు. జీయూఎస్ రూ.2వేల కోట్లు పెట్టుబడితో.. ప్రత్యక్షంగా 1,600, పరోక్షంగా 3వేల మందికి ఉపాధి కల్పించనుంది. ఎన్ఐఆర్ఎఫ్-2025 ర్యాంకింగ్‌లో 45వ స్థానంలో ఉంది.

అలాగే ఏపీలో ప్రైవేట్ యూనివర్శిటీ ఏర్పాటు చేసేందుకు హిమాచల్‌ప్రదేశ్‌లోని సోలన్‌లోని షూలిని యూనివర్సిటీ ఆఫ్ బయోటెక్నాలజీ, మేనేజ్‌మెంట్ సైన్సెస్ ఒప్పందం చేసుకుంది. ఈ వర్శిటీ ఎక్కడ ఏర్పాటు చేయాలన్నది స్పష్టత లేదు. ఈ వర్సిటీ రూ.500 కోట్ల పెట్టుబడితో 30-50 ఎకరాలు భూమి అవసరమవుతుందని ప్రతిపాదించింది. ఈ వర్శిటీ సంస్థ ఏర్పాటుతో ప్రత్యక్షంగా 1,500, పరోక్షంగా 3 వేల మందికి ఉపాధి లభించనుంది. ఎన్ఐఆర్ఎఫ్-2025 ర్యాంకింగ్‌లో 69 స్థానంలో ఉంది. విశాఖపట్నంలో పంజాబ్ పాటియాలాలోని టీఐఈటీ (థాపర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ) ఆఫ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. దీనికి డీమ్డ్ టు బి యూనివర్సిటీ హోదా ఉండగా.. ఆఫ్ క్యాంపస్ ఏర్పాటు చేస్తోంది. విశాఖపట్నంలో 50 ఎకరాలు అవసరమని విద్యా సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదించింది. రూ.500 కోట్ల పెట్టుబడితో ప్రత్యక్షంగా 1,400, పరోక్షంగా 3వేల మందికి ఉపాధి కల్పించనుంది. ఎన్ఐఆర్ఎఫ్-2025 ర్యాంకింగ్‌లో 26వ స్థానంలో నిలిచింది.

నర్సీ మోంజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్

ఎన్ఎంఐఎంఎస్ (నర్సీ మోంజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్) ఆఫ్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ప్రస్తుతం డీమ్డ్ టు బి యూనివర్సిటీగా ఉండగా.. డీమ్డ్ వర్సిటీకి అనుబంధంగా మరో క్యాంపస్ ఏర్పాటు చేస్తుంది. రాష్ట్రంలో ఎక్కడ ఏర్పాటు చేయాలన్నది స్పష్టత లేదు. ఈ వర్శిటీ ఏర్పాటుకు 30 నుంచి 50 ఎకరాల వరకు భూమి అవసరం. రూ.500 కోట్లు పెట్టుబడితో ప్రత్యక్షంగా 1,500, పరోక్షంగా 3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. ఎన్ఐఆర్ఎఫ్-2025 ర్యాంకింగ్‌లో 52వ స్థానంలో నిలిచింది.

రేపటి నుంచి పంచాయతీ నామినేషన్లు... రెండో విడత షెడ్యూల్ రిలీజ్... విశాఖకు మాత్రం బ్రేక్

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్ అయింది. నవంబర్ 18 నుంచి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ నవంబర్ 20వ తేదీ వరకు కొనసాగుతుంది. పోలింగ్ నవంబర్ 29న జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజలు ఓట్లు వేయవచ్చు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. అనంతరం గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థుల పేర్లను వెల్లడిస్తారు. దీంతో గ్రామాల్లో రాజకీయాల వేడి రాజుకోనుంది. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో ఎన్నికల కోలాహలం మళ్లీ ప్రారంభమైంది. రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక నోటిఫికేషన్, పూర్తి షెడ్యూల్ రిలీజ్ కావడంతో పల్లె రాజకీయాలు ఒక్కసారిగా హీట్ ఎక్కాయి. అయితే ఈ రెండో విడత సమరంలో విశాఖపట్నం జిల్లాకు మాత్రం తాత్కాలిక బ్రేక్ పడింది.

రేపటి నుంచే నామినేషన్ల పర్వం...

పంచాయతీ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ఉత్సాహం చూపుతున్న అభ్యర్థులు ఎల్లుండి అంటే అంటే నవంబర్ 18 నుంచి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుంది. ఈ ప్రక్రియ నవంబర్ 20వ తేదీ వరకు కొనసాగుతుంది. నామినేషన్ల ఘట్టం ముగిసిన మరుసటి రోజే.. అంటే నవంబర్ 21న ఉదయం 8 గంటల నుంచి అధికారుల సమక్షంలో డాక్యుమెంట్ల పరిశీలన జరుగుతుంది. ఒకవేళ ఏమైనా సాంకేతిక కారణాలతో నామినేషన్లు తిరస్కరణకు గురైతే, అభ్యర్థులు ఆందోళన పడకుండా నవంబర్ 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఉన్నతాధికారులకు అప్పీల్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. ఈ అప్పీళ్లపై 23వ తేదీన విచారణ జరిపి పరిష్కరిస్తారు. అలాగే నామినేషన్లు వెనక్కి తీసుకోవాలనుకున్న, పోటీ తప్పుకోవాలనుకున్న వారికి నవంబర్ 24 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఆ గడువు ముగిసిన వెంటనే ఏ ఊర్లో ఎవరెవరు బరిలో నిలిచారన్న ఫైనల్ లిస్ట్‌ను అధికారికంగా ప్రకటిస్తారు. దీంతో ప్రచార హోరు తారస్థాయికి చేరనుంది.



29న పోలింగ్.. అదే రోజు ఫలితం...

రెండో విడత అసలైన పోలింగ్ నవంబర్ 29న జరగనుంది. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజలు ఓట్లు వేయవచ్చు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుంది. అనంతరం గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థుల పేర్లను వెల్లడిస్తారు. అదే వేడిలో ఉప సర్పంచ్ ఎన్నికను కూడా నిర్వహిస్తారు. ఎక్కడైనా అవాంతరాలు ఎదురైతే నవంబర్ 30న రీపోలింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటించడం జరుగుతుంది.

విశాఖకు వెయిటింగ్...

ఇదెలా ఉంటే... ఈ రెండో దశ ఎన్నికల హడావుడి నుంచి విశాఖపట్నం జిల్లాను మినహాయించడం జరిగింది. ప్రస్తుతం విడుదల చేసిన షెడ్యూల్‌లో విశాఖకు చోటు దక్కలేదు. విశాఖ పల్లె వాసులు తమ నాయకుడిని ఎన్నుకోవడానికి కాస్త ఓపిక పట్టక తప్పదు. మూడో విడతలో విశాఖపట్నం జిల్లాలోని నాలుగు మండలాలకు పోలింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. మొత్తానికి ఎల్లుండి నుంచి రాష్ట్రంలోని గ్రామాల్లో ప్రతి వీధి రాజకీయ చర్చలతో మార్మోగడం ఖాయం.

మేయర్ అభ్యర్థిగా పేరం ఏడుకొండలు నామినేషన్ దాఖలు

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ మేయర్ పదవికి కూటమి బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పేరం ఏడుకొండలు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు పాదయాత్రగా వెళ్లి నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా పేరం ఏడుకొండలు మాట్లాడుతూ తనకు మేయర్ అభ్యర్థిత్వాన్ని కేటాయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నగర అభివృద్ధికి, ప్రజాసేవకు అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు గుత్తికొండ ధనుంజయరావు, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్, మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నుల పండువగా యాగపుష్పాల ఊరేగింపు

9 టన్నుల వినియోగం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర వెల్లడి

తిరుమల (చైతన్యరథం): కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆలయంలో కార్తిక మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని



నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు సోమవారం ఘనంగా జరిగింది. తిరుమలలోని కల్యాణవేదిక సమీపంలోని ఉద్యాన విభాగంలో పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సి. హెచ్. వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, ఉద్యాన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది, శ్రీవారి సేవకులతో కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకెళ్లారు. అనంతరం తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో తెలియక ఏమైనా దోషాలు జరిగి ఉంటే ఆ దోష నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తిక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కల్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుంచి తితిదే పునరుద్ధరించి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పుష్పయాగం కోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామన్నారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుంచి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని ఈవో తెలిపారు.



కావలిలో కూటమి చైర్మన్ అభ్యర్థి

గుండ్లపల్లి భరత్ కుమార్ నామినేషన్

పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కూటమి నేతలు



కావలి (చైతన్యరథం): ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సమక్షంలో కూటమి నేతలతో కలిసి కూటమి అభ్యర్థి భరత్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. కావలి మున్సిపాలిటీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు. కావలి పట్టణాన్ని కనకపట్నంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

44 వార్డుల్లోనూ కూటమి జెండా ఎగరాలని అందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. తనకు ఇచ్చిన భారీ మెజార్టీ తరహాలోనే భరత్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. కూటమి చైర్మన్ గెలిస్తే కావలి అభివృద్ధి మరింత వేగవంతమవుతుందన్నారు. ఈ నెపథ్యంలో ఎన్నికల ప్రచార హోరెత్తించాలన్నారు. ప్రతి ఇంటి ముంగిటకు కూటమి నాయకులు, కార్యకర్తలు వెళ్లాలన్నారు. కావలి ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి సహకారంతో కావలి పట్టణంలో అభివృద్ధి చేసి చూపిస్తామని కూటమి చైర్మన్ భరత్ కుమార్ హామీ ఇచ్చారు. మైనారిటీల సంక్షేమానికి, షాదీ మంజిల్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తామన్నారు. బీసీ అభ్యర్థికి అవకాశం కల్పించడం కూటమి సామాజిక న్యాయానికి నిదర్శనమని జనసేన నేత సుకుమార్ రెడ్డి పేర్కొన్నారు.

అభిమాన నాయకుడికి ఆత్మీయ స్వాగతం

రాయచోటి (చైతన్యరథం): తమ అభిమాన నాయకుడు సుగవాసి ప్రసాద్ బాబు విచ్చేసిన సందర్భంగా సహదేవ దంపతులు, కుటుంబ సభ్యులు, అభిమానులు నృత్య కళాకారులతో ఘన స్వాగతం పలికారు. డీజే పాటల హోరు, బాణసంచా పేలుళ్లతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సుగవాసి ప్రసాద్ బాబు గారికి ఘనంగా గజమాల వేసి, శాలువా కప్పి ఆత్మీయంగా సత్కరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు సహదేవ దంపతులను, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి నూతన గృహప్రవేశ శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన గృహం సుఖసంతోషాలకు, సిరిసంపదలకు నిలయంగా మారాలని ఆకాంక్షించారు. నాయకుడిపై అభిమానం... అతిథ్యంలో ఆప్యాయత గౌరవ సత్కారంలో ఆత్మీయత... ఈ వేడుకలో కొండ్రెడ్డి సహదేవ కుటుంబం చూపిన అభిమానానికి సుగవాసి ప్రసాద్ బాబు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రజలతో మమేకమవుతూ... ప్రతి కుటుంబ శుభకార్యంలో భాగస్వాములవుతూ... అభిమానుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.





రైల్వే స్టేషన్ ఆవరణలో మాక్ డ్రిల్



తాడిపత్రి (చైతన్యరథం): తాడిపత్రి రైల్వే స్టేషన్ ఆవరణలో ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మాక్ డ్రిల్ చేపట్టారు. ప్రమాదం జరిగినప్పుడు క్షతగాత్రులను కిందకు దించడం, ప్రథమ చికిత్స అందించి శిబిరాలకు తరలించే చర్యలను ప్రయోగాత్మకంగా చూపారు. అనంతరం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా మాట్లాడారు. ప్రమాదవశాత్తూ రైల్వే ప్రమాదం జరిగితే సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రయాణికులకు అందించాల్సిన సేవల గురించి అవగాహన కల్పించేందుకు ఈ మాక్ డ్రిల్ను నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో రైల్వే, రాష్ట్ర ప్రభుత్వంలోని పలు విభాగాల నుంచి సుమారు 700 మంది సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.



అన్నమయ్య జిల్లాలో ఆగని వైసీపీ మూకల దౌర్జన్యాలు

రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు టీడీపీ ఏపీ ప్రధాన కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు ఫిర్యాదు



రాజంపేట (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా యర్రంరెడ్డిగారిపల్లెలో వైసీపీ శ్రేణుల దాష్టికాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు తెలుగుదేశం పార్టీ ఏపీ ప్రధాన కార్యదర్శి పరుచూరి అశోక్ బాబు సోమవారం ఫిర్యాదు చేసినట్లు రాజంపేట కూటమి నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మీడియాతో మాట్లాడారని తెలిపారు. మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలోనే టీడీపీ నాయకులపై వైసీపీ కేడర్ దాడి చేసిందని ఆరోపించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల ప్రకారమే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీ నాయకులు గుండాగిరి చేస్తున్నారని ధ్వజమెత్తారు. నామినేషన్‌కు వెళ్తున్న టీడీపీ శ్రేణులను అడ్డగించి దాడి చేయడం హేయమైన చర్య అని ఆగ్రహించారు. వైసీపీ నాయకులకు ప్రజా వ్యతిరేకత పెరుగుతున్న కొద్దీ వారి దాష్టికాలు పెరిగిపోతున్నాయని అశోక్ బాబు ధ్వజమెత్తారు.



మరో ముప్పై ఏళ్ళు కూటమిదే హవా

నంద్యాల పార్లమెంటు సభ్యురాలు బైరెడ్డి శబరి ధీమా

నందికొట్కూరు (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. సోమవారం నందికొట్కూరు మున్సిపాలిటీ 29, 30వ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలతో ఎంపీ సమావేశమయ్యారు. నందికొట్కూరులో గత ఎన్నికల్లో టీడీపీ ఓటమికి గల కారణాలపై సమీక్ష జరిపారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాయలసీమను రత్నాల సీమగా మారుస్తున్నామని తెలిపారు. రాబోయే 30, 40 ఏళ్ల పాటు నందికొట్కూరులో టీడీపీ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. బయటి నుంచి వచ్చి పెత్తనం చేస్తే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరంటూ ఎంపీ వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడతామని.. ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదని ఎంపీ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఈరోజు నందికొట్కూరులో ఎంపీ పర్యటించారు. ఈ సందర్భంగా హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జమ్మి చెట్టు వద్ద నూతన శివాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ శబరి హామీ ఇచ్చారు.

కాయ తొలుచు పురుగుతో కంది రైతుల ఆందోళన



అనంతపురము (చైతన్యరథం): (చైతన్యరథం): కాయ తొలుచు పురుగు ఉధృతం కావడంతో కంది రైతులు ఆందోళన చెందుతున్నారు. పూత, కాయలు ఏర్పడే దశలో ఆశించే ఈ కాయ తొలుచు పురుగు వల్ల పంటకు తీవ్రనష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 3800ఎకరాల్లో కందిపంటను సాగు చేశారు. ఎల్‌నినో నేపథ్యంలో వేరుశనగ, పత్తి తదితర పంటలను బాగా నష్టపోయిన రైతులు కందిపంటపైనే ఆశలు పెట్టుకున్నారు. ప్రస్తుతం కంది పూత, కాయలు ఏర్పడే దశలో ఉంది. ప్రారంభంలోనే కందిపంటను కాయ తొలుచు పురుగు ఆశించడంతో రైతులు పురుగు నివారణకు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది. కందిమొక్కల ఆకులు, పూలు దెబ్బతినడం, లేతకాయలపై రంధ్రాలు కనిపిస్తాయి. కాయలు ఎండిపోవడం, గింజల నాణ్యత తగ్గడం, మొక్కలపై ఆకుపచ్చ రంగులో ఉండే లార్వాలు కనిపిస్తాయి. కాయ తొలుచు పురుగు మొదట ఆకులు, పూత, మొగ్గలను ఆశించి నష్టం కలిగిస్తుంది. అనంతరం కాయలు ఏర్పడే సమయంలో కాయలకు రంధ్రాలుచేసి లోపల ఉన్న గింజలను తింటుంది. దీంతో కాయలు దెబ్బతినడం, గింజలు సరిగా వృద్ధి చెందకపోవడంతో దిగుబడి తగ్గుతుంది. కంది రైతులు తమ పొలాలను తరచూ పరిశీలిస్తూ పురుగు గుడ్లు, చిన్నలార్వాలను గుర్తించి నాశనం చేయాలి. ఎకరాకు సుమారు 20ఫెరోమాన్ ఉచ్చులు ఏర్పాటుచేసి పురుగు ఉధృతిని గమనించాలి. పురుగులను తినేందుకు ఎకరాకు 20పక్షి స్థావరాలు ఏర్పాటు చేసుకోవాలి. వేప ఆధారిత మందులు, జీవ నియంత్రణ పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు వ్యవసాయశాఖ సిఫారసుల మేరకు ఎమామెక్టిన్ బెంజోయెట్ 5ఎస్‌జీ లేదా స్పైనోసాడ్ 45 ఎస్‌సి వంటి పురుగు మందులను లేబుల్ సూచనల ప్రకారం ఉపయోగించాలి. కాయతొలుచు పురుగు నివారణకు ఇండోక్సాకార్బ్-1 ఎంఎల్, కోరాజెన్- 0.4ఎంఎల్, ఫెన్యురాన్-1.2ఎంఎల్, డెల్టామెత్రిన్-1ఎంఎల్ వీటిలో ఏదో ఒక రకం మందును లీటరు నీటికి కలిపి సూచించిన మోతాదులో పిచికారీ చేయాలి. ఒకే మందును పదేపదే వాడకుండా మందుల మార్పిడిని పాటించాలి. కందిపంటలో కాయతొలుచు పురుగు నివారణకు ముందస్తు జాగ్రత్తలే కీలకం. పురుగు ఉధృతి పెరిగిన తర్వాత మందులు పిచికారీ చేయడం కంటే ప్రారంభదశలోనే గుర్తించి సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం మేలు.



పాడి రైతులకు బాసటగా పశుగ్రాస పెంపకం

వీబీ జీరామ్‌జీ ద్వారా కొత్త పథకం అమలు



ఒంగోలు (చైతన్యరథం): పాడి రైతులకు బాసటగా నిలిచేలా ప్రభుత్వం మరో పథకాన్ని ఈ ఏడాది అమలు చేయనుంది. పశుపోషకులకు గ్రాసం ఇక్కట్లు తీర్చేందుకు భారీ రాయితీతో పశు గ్రాస పెంపకం కార్యక్రమాన్ని చేపడుతోంది. వీబీ జీరామ్‌జీ (ఉపాధి) పథకం ద్వారా దీనిని అమలు చేయనుంది. రెండేళ్లలో గరిష్ఠంగా ఒక్కో లబ్ధిదారునికి ఎకరాకు రూ.69,781 అందనుంది. గతంలో పాడిరైతులకు ఉపకరించేలా ఉపాధి పథకం మెటీరియల్ కోటా నిధులతో పెద్దఎత్తున పశువుల షెడ్ల నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టిన విషయం విదితమే. ఒక్కో లబ్ధిదారునికి రూ.2లక్షల వరకు అందుకోసం రాయితీగా ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఆ కార్యక్రమం విజయవంతంగా అమలుచేయగా జిల్లాలో మూడువేలకుపైగా షెడ్ల నిర్మాణాలు జరిగాయి. కాగా ప్రస్తుత సీజన్‌లో పశు గ్రాసం పెంపును ఉపాధి ద్వారా అమలుకు ప్రభుత్వం నిర్ణయిం చింది. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో చాలా జిల్లాల్లో ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు లేక పంటలు సాగు కాలేదు. కనీస స్థాయిలో కూడా పశుగ్రాస పంటలు సాగే కాక, చాలా ప్రాంతాల్లో పొలాల్లో పచ్చిగడ్డి కూడా దొరక్క పాడి పశువులు అల్లాడుతున్నాయి. దీంతో సమస్యను అధిగమించేందుకు వీబీ జీరామ్‌జీ పథకం నిధులతో పశు పోషకులు పశుగ్రాసం పెంపకం చేసుకునేలా ఊతం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

పశుగ్రాసం పెంపునకు ప్రోత్సాహం

ఆ పథకం కింద జాబ్ కార్డు కలిగిన చిన్న, సన్నకారు అలాగే ఎస్సీ,ఎస్టీ రైతులకు చెందిన వ్యక్తిగత భూముల్లో రెండేళ్లపాటు పశుగ్రాసం సాగు, నిర్వహణకు ఆర్థిక సహాయం అందివ్వనున్నారు. రెండు పశువులు ఉన్న వారికి పావు ఎకరం, ఐదు పశువుల వరకు అర ఎకరం, ఐదు కన్నా ఎక్కువ పశువులు ఉన్న వారికి ఎకరా వరకు పశు గ్రాసం సాగుకు రాయితీ అందివ్వనున్నారు. అలా ఎకరాకు గరిష్ఠంగా రెండేళ్లలో రూ.69,781 మేర రాయితీగా నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు జమకానుంది. మేలురకం పశుగ్రాస విత్తనాలు సరఫరాతోపాటు సాగు విధానంపై శిక్షణ కూడా ఇవ్వనున్నారు. పశుసంవర్ధకశాఖ ద్వారా లబ్ధిదారులైన పశుపోషకుల ఎంపిక, వారికి శిక్షణ ఇస్తారు.

డ్వామా ద్వారా వీబీ జీరామ్‌జీ కింద నిధులు సమకూర్చుతారు. కాగా జిల్లాలో ఇప్పటికే 1,466 మంది లబ్ధిదారులను పశుసంవర్ధకశాఖ అధికారులు గుర్తించారు. వారికి సంబంధించిన 1,210 ఎకరాలలో పశుగ్రాసం సాగుకు ప్రతిపాదించారు. ఆ మేరకు రైతువారీ జాబితాలను డ్వామా కార్యాలయానికి పంపారు.

ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

ప్రస్తుతం ఎన్నికలక కోడ్ అమలు నేపథ్యంలో అధికారికంగా మంజూరు ఉత్తర్వులు కాస్తంత ఆలస్యమైనప్పటికీ ఎంపికైన లబ్ధిదారుల గ్రాసం సాగుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఇదిలాఉండగా సామూహికంగా పశు గ్రాసం సాగుకు అవకాశం ఉన్నచోట గరిష్ఠంగా పది ఎకరాలలో సాగు చేసేందుకు కూడా భారీ రాయితీతో అవకాశం ఇవ్వనున్నారు. ఏదైనా గ్రామంలో ప్రభుత్వ లేదా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖకు చెందిన ఖాళీ భూముల్లో బహువార్షిక పశుగ్రాస పంటలు సాగుకు ముందుకు వచ్చే గ్రామంలోని డ్వాక్రా సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, గ్రామీణ ఇతర సహకార సంస్థలకు ఈ రాయితీ మొత్తాలను ఇచ్చే అవకాశం ఉంది. పశు గ్రాస సాగుకు ముందు, కోతల తర్వాత నిర్దేశిత యాప్‌లో జియోట్యాగింగ్ ఫొటోలు అప్‌లోడ్ ద్వారా అక్రమాలను అరికట్టేలా ప్రభుత్వం ఆదేశించింది.

‘ఐఐటీ ఢిల్లీ’ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శాంటాక్లారా వేదికగా సమావేశం... 140 మందికి పైగా హాజరు

‘ఐఐటీ ఢిల్లీ 2.0’ భవిష్యత్ ప్రణాళికలపై కీలక చర్చ... ఎంఐటీని సందర్శించిన ప్రతినిధి బృందం

కాలిఫోర్నియా/శాంటాక్లారా: ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) ఢిల్లీకి చెందిన 140 మందికి పైగా పూర్వ విద్యార్థులు కాలిఫోర్నియాలోని శాంటాక్లారాలో అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో సమావేశమయ్యారు. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా, శాంటాక్రజ్ (UCSC) సిలికాన్ వ్యాలీ ఎక్స్‌టెన్షన్ క్యాంపస్ వేదికగా జరిగిన ఈ సమ్మే ళనంలో పూర్వ విద్యార్థులంతా పాత జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.



ఐఐటీ ఢిల్లీ డైరెక్టర్ ప్రొఫెసర్ రంగన్ బెనర్జీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం చేపట్టిన మూడు నగరాల అమెరికా పర్యటనలో భాగంగా ఈ మొదటి సమావేశం జరిగింది. అంతర్జాతీయ పూర్వ విద్యార్థుల నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడం, రాబోయే దశాబ్ద కాలపు ప్రణాళికలపై చర్చించడం ఈ పర్యటన ప్రధాన ఉద్దేశం. అమెరికాలోని వివిధ రంగాల్లో స్థిరపడిన ప్రవాస భారతీయులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భారతీయ విద్యాసంస్థల అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంపొందించే దిశగా ఈ కార్యక్రమం సాగింది.

ఈ కార్యక్రమంలో ‘ఐఐటీ ఢిల్లీ 2.0’ అంశంపై మేఫీల్డ్ మేనేజింగ్ పార్ట్‌నర్ నవీన్ చద్దాతో కలిసి డైరెక్టర్ రంగన్ బెనర్జీ ప్రత్యేక చర్చలో పాల్గొన్నారు. సంస్థ దీర్ఘకాలిక దృక్పథం, రాబోయే దశాబ్దపు రోడ్‌మ్యాప్, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొంటూ విద్యాపరమైన ప్రతిష్ఠను మరింత ముందుకు తీసుకెళ్లే మార్గాలను వారు వివరించారు. విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులతో బలమైన సంబంధాలను కొనసాగించడం ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు.

ఈ సెషన్‌లో ఐఐటీ ఢిల్లీ సీనియర్ ప్రతినిధులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రొఫెసర్ వివేక్ బువా (డిప్యూటీ డైరెక్టర్, స్ట్రాటజీ అండ్ ప్లానింగ్) సంస్థ ప్రాధాన్యతలను వివరించారు. ప్రొఫెసర్ నీలాంజన్ సేన్‌రాయ్ (డీన్, పూర్వ విద్యార్థుల సంబంధాలు) పూర్వ విద్యార్థుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై ప్రసంగించారు.

యూసీఎస్‌సీ సిలికాన్ వ్యాలీ ఎక్స్‌టెన్షన్ ఆతిథ్యం ఇచ్చిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఐఐటీ ఢిల్లీ ఎండోమెంట్ ఫండ్ (U.S.) అధ్యక్షురాలు రంజిత నందా సహా పలువురు వాలంటీర్లు కీలక పాత్ర పోషించారు.

పర్యటనలో భాగంగా రంగన్ బెనర్జీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ప్రఖ్యాత ఎంఐటీ (MIT) స్క్వార్జ్‌మన్ కాలేజ్ ఆఫ్ కంప్యూటింగ్‌ను సందర్శించింది. ఉన్నత విద్య, పరిశోధనల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పెరుగుతున్న కంప్యూటింగ్ ప్రభావంపై ఇరు సంస్థల ప్రతినిధులు చర్చించారు. విద్యా విభాగాల్లో ఏఐ ఏకీకరణతో పాటు వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను ఏ విధంగా సిద్ధం చేయవచ్చనే అంశాలపై వారు సమీక్షించారు.

వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 601ఎ

గవర్నర్‌గా వివేకానంద

2027 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులు

దుబాయ్: వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 601ఎ (యూఏఈ) నూతన గవర్నర్‌గా దుబాయ్‌లోని ప్రముఖ వ్యాపారవేత్త వివేకానంద బాలుసా ఎన్నికయ్యారు. రానున్న 2027 సంవత్సరానికి నిర్వహించిన ఎన్నికల్లో ఆయన గవర్నర్‌గా ఎంపికయ్యారు.

వైశ్యులు వాణిజ్య, వర్తక రంగాలకే పరిమితం కాకుండా విదేశాల్లోనూ తమ సేవా నిరతి, సత్తా చాటుతున్నారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి భక్తులంటే అహింస, త్యాగం, ఆత్మగౌరవం, నిస్వార్థ సేవా స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తారు. ఈ ఆశయా లను ఖండాంతరాల్లోనూ కార్యాచరణలో చూపిస్తూ వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ ముందుకు సాగుతోంది. ముఖ్యంగా వైశ్యులు అధిక సంఖ్యలో నివసించే యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని సేవా సంఘాల్లో వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ 601-ఎ చురుకైన పాత్ర పోషిస్తూ తెలుగు సమాజంలో గౌరవప్రదమైన గుర్తింపు పొందింది.

ప్రముఖుల సమక్షంలో ఎన్నిక

వాసవీ క్లబ్ అంతర్జాతీయ అధ్యక్షుడు సిద్ధ సూర్యప్రకాశ్ అధ్యక్షతన అంతర్జాతీయ మాజీ



అధ్యక్షుడు రవిచంద్రన్ సమక్షంలో ప్రస్తుత డిస్ట్రిక్ట్ గవర్నర్ నోకల మురళీకృష్ణ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ జరిగింది. దుబాయ్‌లోని ప్రవాస తెలుగు ప్రముఖుల్లో ఒకరిగా, సౌమ్యుడిగా వివేకానందకు మంచి పేరుంది. ఈ సందర్భంగా నూతన గవర్నర్ వివేకానంద బాలుసా మాట్లాడుతూ... వాసవీ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా సభ్యులందరి భాగస్వామ్యంతో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తానని పేర్కొన్నారు. వివేకానంద ఎన్నిక పట్ల దుబాయ్ సహా ఇతర ఎమిరేట్స్‌లోని ప్రవాస భారతీయులు, క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు.



అమెరికాలో దీపావళి వేడుకలు



హ్యూస్టన్‌లో దిశా యూఎస్ఏ ఆధ్వర్యంలో...



ఇల్లినాయిస్‌లో ఉత్తరాఖండ్ అసోసియేషన్ ఆఫ్ చికాగో ఆధ్వర్యంలో...

హ్యూస్టన్: దిశా యూఎస్ఏ (Disha USA) ఆధ్వర్యంలో జీఎస్‌హెచ్ ఈవెంట్ సెంటర్‌లో దీపావళి వేడుకలు జరిగాయి. గ్రేటర్ హ్యూస్టన్ నలుమూలల నుంచి 50 మంది ఎన్నికైన అధికారులు సహా సుమారు 500 మంది అతిథులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం దీప ప్రజ్వలనతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ‘స్వరసంగం స్కూల్ ఆఫ్ మ్యూజిక్’కు చెందిన విద్యార్థులు స్టవ్య అగర్వాల్, అథర్వ్ ద్వివేది, ప్రిష సింగ్, రిత్విక్ సింగ్, వరేణ్య అగర్వాల్... అమెరికా, భారతదేశాల జాతీయ గీతాలను ఆలపించి అలరించారు. టెక్సాస్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జిమ్మీ బ్లాక్‌లాక్ గౌరవ అతిథిగా విచ్చేశారు. చెడు చీకటిపై మంచి వెలుగు విజయం సాధిస్తుందని బ్లాక్ లాక్ దీపావళి సందేశాన్ని ఇచ్చారు. న్యాయవాది, ప్రముఖ పారిశ్రామికవేత్త రాఖీ ఇస్రానీ మాట్లాడుతూ ఓటు వేయడం, పదవులకు పోటీ చేయడం, పౌర జీవితంలో నిమగ్నమై ఉండటం ద్వారా మరింత మంది భారతీయులు, హిందువులు స్థానిక రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలని ఆమె కోరారు.

దిశా యూఎస్ఏ డాక్టర్ సేన్ పాఠక్‌కు జీవితకాల సేవా గుర్తింపు పురస్కారం ప్రదానం చేసింది. 1940లో ఉత్తరప్రదేశ్ లోని ఒక చిన్న గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జన్మించిన పాఠక్ (ఎండీ) ఆండర్సన్ క్యాన్సర్ సెంటర్లో ఐదు దశాబ్దాలకు పైగా పనిచేసి క్యాన్సర్ జన్యుశాస్త్రంలో ప్రపంచంలోని అగ్రశ్రేణి నిపుణుల్లో ఒకరిగా ఎదిగారు. గ్రేటర్ హ్యూస్టన్‌లోని మొట్టమొదటి హిందూ దేవాలయమైన హిందూ వర్షిప్ సొసైటీ వ్యవస్థాపక సభ్యునిగా హిందూ సమాజానికి దశాబ్దాల పాటు నిశ్శబ్ద సేవ చేశారు. పాఠక్ సామాజిక సేవ, శాస్త్రీయ కృషిని హ్యూస్టన్ గుర్తించింది.

ప్రధాన స్పాన్సర్లలో తారా క్యాపిటల్‌కు చెందిన ఉమా, గోపాల్ అగర్వాల్, శ్రద్ధ, రిషి భూతడ, కెల్లీ, ధవల్ ఠక్కర్, దిశా క్యాపిటల్‌కు చెందిన యోగేష్ ఠక్కర్, భారతి, డాక్టర్ దాసిక నరసింహం, సరోజ్, సుభాష్ గుప్తా, డాక్టర్ శిల్ప, మల్లా మేకల, దక్షిణ, ఉమ్ ఉన్నారు.

ఇల్లినాయిస్: ఉత్తరాఖండ్ అసోసియేషన్ ఆఫ్ చికాగో (UAC) ఆధ్వర్యంలో దీపావళి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పహాడి సంస్కృతిని చాటిచెప్తూ... మా నందాదేవీ డోలీ యాత్ర, సంప్రదాయ జానపద నృత్యాలు, పహాడీ ఫ్యాషన్ వాక్ నిర్వహించారు. భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొని సంప్రదాయబద్ధంగా వైభవంగా వేడుక నిర్వహించుకున్నారు. UAC అధ్యక్షుడు మోహన్ రావత్, బోర్డు సభ్యులు వినీత్ భండారి, హరీష్ చౌహాన్, ప్రశాంత్ పంత్, సౌరభ్ సింగ్, అనూప్ దబ్రాల్, వివేక్ రావత్, రవి రావత్, విశిష్ట అతిథులు డాక్టర్ అజిత్ పంత్, మనేష్ శాస్త్రి జ్యోతి ప్రజ్వలనతో వేడుకను ప్రారంభించారు. భారతీయ, అమెరికా జాతీయ గీతాలను ఆలపించారు. సతీమణి ఆర్తి రావత్‌తో కలిసి వచ్చిన అధ్యక్షుడు రావత్ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక భాగస్వామ్యం, సాంస్కృతిక పరిరక్షణ, సమిష్టి కృషి ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. భవిష్యత్ తరాల కోసం ఉత్తరాఖండ్ సంప్రదాయాలను, సాంస్కృతిక విలువలను సజీవంగా ఉంచడానికి సంఘం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఉత్తరాఖండ్ సమాజ సభ్యులు, వారి కుటుంబాలు, స్నేహితులు, విశిష్ట అతిథులు ఇల్లినాయిస్‌లోని అశ్యానా బాంకెట్స్‌లో సమావేశమయ్యారు. సంప్రదాయ జానపద నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, ఫ్యాషన్ వాక్, ఉత్తరాఖండ్ విశేషాలు, రాఫెల్ బహుమతుల ప్రదానంతో ఉత్సవాలు ఘనంగా జరిగాయి.

ఫ్రిస్కోలో జైన దేవాలయ శంకుస్థాపనకు

ఐఏఎన్‌టీకి ఆహ్వానం

డల్లాస్/ఫ్రిస్కో: టెక్సాస్‌లోని ఫ్రిస్కోలో నిర్మించనున్న నూతన జైన దేవాలయ శంకుస్థాపనకు ఇండియా అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్ (IANT)కు ప్రత్యేక ఆహ్వానం లభించింది. ఉత్తర టెక్సాస్ జైన సమాజం (JSNT) ఈ మేరకు ఐఏఎన్‌టీ ప్రతినిధులను సాదరంగా ఆహ్వానించింది. ఈ ఆహ్వానం పట్ల ఐఏఎన్‌టీ హర్షం వ్యక్తం చేస్తూ... ఇది తమ సంఘానికి దక్కిన అరుదైన అదృష్టమని పేర్కొంది. ఈ అద్భుతమైన మైలురాయి జైన సమాజం సంవత్సరాల అంకితభావం, విశ్వాసం, ఐక్యత, సామూహిక కలలకు నిలువెత్తు ప్రతీక అని ఐఏఎన్‌టీ కొనియాడింది. జీవితంలో ఒక్కసారి మాత్రమే లభించే ఇలాంటి అపురూప క్షణంలో, రాబోయే తరాలకు శాశ్వత వారసత్వాన్ని మిగిల్చే ఈ చారిత్రాత్మక సందర్భంలో భాగస్వాములైనందుకు ఎంతో గర్విస్తున్నట్లు తెలిపింది. జేఎస్ఎన్‌టీ నాయకత్వానికి, వాలంటీర్లకు, మద్దతుదారులకు, కమ్యూనిటీ సభ్యులందరికీ ఐఏఎన్‌టీ హృదయపూర్వక అభినందనలు తెలియజేసింది. ఈ నూతన ఆలయం భావితరాలకు శాంతి, ఆధ్యాత్మికత, ఐక్యత, సాంస్కృతిక వారసత్వానికి చిహ్నంగా నిలవాలని ఆకాంక్షించింది. రెండు సంస్థలు కలిసికట్టుగా మరింత బలమైన, ఐక్యత కలిగిన సమాజాలను నిర్మిస్తామని ఐఏఎన్‌టీ ప్రతినిధులు ప్రకటించారు.







కూతురికి భారం కావద్దని..
బతికుండగానే పెద్దకర్మ జరిపించుకున్న తండ్రి

సాధారణంగా ఎవరైనా మరణించిన 13,15 రోజుల తర్వాత పెద్దకర్మ నిర్వహించడం సాంప్రదాయం. కానీ, ఓ 80 ఏళ్ల వృద్ధుడు సంప్రదాయాలకు భిన్నంగా తానే స్వయంగా బతికుండగానే తన 'పెద్దకర్మ' వేడుకను నిర్వహించుకున్నారు. తనకు కొడుకులు లేరని,కూతురికి ఉన్న బాధ్యతలతో పాటు తాను మరో బరువు కాకూడదని భావించిన ఓ తండ్రి తాను బతికుండగానే పెద్దకర్మ జరిపించుకున్నారు. ఈ విచిత్ర ఘటన ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్ జిల్లాలో చోటుచేసుకుంది. జోరి గ్రామానికి చెందిన చౌదరి బాల్జోర్ సింగ్ పెద్దకర్మ నిర్వహించుకోగా ఆదివారం జరిగిన వేడుకకు సుమారు 900 మంది అతిథులు హాజరై సామూహిక విందులో పాల్గొన్నారు.

ఈవిచిత్ర నిర్ణయం వెనుక ఉన్న ఉద్దేశాన్ని బాల్జోర్ సింగ్ వివరిస్తూ..తాను మరణించిన తర్వాత కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు,వారి మధ్య గొడవలు రాకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. స్థానికచౌదరి కమ్యూనిటీ సభ్యులతోపాటు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర మంత్రి కేపీ మాలిక్ కూడా ఈ వేడుకకు హాజరవడం విశేషం. ప్రస్తుతం ఈవార్త సోషల్ మీడియాలోనూ, స్థానికంగానూ తీవ్రచర్చనీయాంశంగా మారింది.

ఎన్‌కౌంటర్‌లో లష్కర్ కమాండర్ హతం

జమ్మూకశ్మీర్‌లో తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో లష్కర్ ఈ తయ్యబా (ఎల్ఈటీ) కమాండర్ లతీఫ్ భట్ హతమయ్యాడు. అనంతనాగ్ జిల్లాలోని లారూ గ్రామంలో ఉగ్రవాదులు ఉన్నట్టు సమాచారం అందడంతో భద్రతా దళాలు భారీ ఆపరేషన్‌కు తెరతీశాయి. ఆ ప్రాంతం మొత్తాన్ని జల్లెడ పడుతున్న సమయంలో ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో మరణించిన మరో ఉగ్రవాది ఉమర్ అని భద్రతా దళాలు తెలిపాయి. సైన్యం, సీఆర్‌పీఎఫ్‌తో పాటు స్థానిక పోలీసుల స్పెషల్ ఆపరేషన్ గ్రూప్ కూడా ఉగ్రవాద ఏరివేత చర్యల్లో పాలుపంచుకుంది.



నవంబర్ 11న మీర్ బజార్ వద్ద సీఆర్‌పీఎఫ్ పోస్టుపై జరిగిన దాడికి కుట్రపన్నింది భట్ అని భద్రతా దళాలు తెలిపాయి. ఆ దాడిలో ముగ్గురు సీఆర్పీఎఫ్ సిబ్బంది గాయపడ్డారు. దాడి అనంతరం ఇద్దరు ఉగ్రవాదులు సమీపంలోని అడవిలోకి పారిపోయారు. గాయపడ్డ జవాన్లకు ఎలాంటి ప్రాణాపాయం లేదని సీఆర్‌పీఎఫ్ అధికారులు తెలిపారు. గాయపడ్డ వారిలో ఇద్దరు ఇప్పటికే కోలుకుని ఢిల్లీకి వెళ్లారని చెప్పారు.

ఛత్తీస్ గఢ్ మాజీ సీఎం కుమారుడి ఆస్తులు జప్తు

ఛత్తీస్ గఢ్ లో రూ.2,833 కోట్ల లిక్కర్ స్కాంకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు చేపట్టింది. ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకుడు భూపేశ్ బఘేల్ కుమారుడు చైతన్య బఘేల్ రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులో దాదాపు రూ.61కోట్ల విలువైన 355 ప్లాట్లను జప్తు చేసింది. దుర్గ్ జిల్లాలో ఉన్న విఠల్ గ్రీన్ ప్లాట్లను స్వాధీనపరుచుకొని, మెయిన్ గేట్ వద్ద ఇందుకు సంబంధించిన నోటీసులను ఉంచింది. ఈ ప్రాజెక్ట్‌లో మొత్తం 385 ప్లాట్లు ఉండగా వీటిలో 30 ఇప్పటికే విక్రయించారు. వాటిని చర్యల నుంచి మినహాయించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం (2019–2023) హయాంలో లిక్కర్ స్కాం జరిగినట్లు ఈడీ ఆరోపిస్తోంది. తాజా చర్యల నేపథ్యంలో భూపేశ్ బఘేల్ స్పందించారు. ఈడీకి వేరే పని లేదా? వార్తల్లో నిలవడానికి నోటీసులు అతికించారు. వారు బాగా పని చేస్తున్నామని బీజేపీ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలియజేయాలనుకుంటున్నారు. ఈ ఆస్తులను జప్తు చేయాలని ఇప్పటికే కోర్టు ఆదేశించింది. మేం ట్రైబ్యునల్‌ను ఆశ్రయించాం. మంగళవారం విచారణ జరగనున్న నేపథ్యంలో నా పరువుకు భంగం కలిగించేందుకే ఈ చర్యలు చేపట్టారని విమర్శలు గుప్పించారు.

భారత్ విదేశాంగ విధానంలో..
ఆసియాన్ దేశాలకు అత్యంత ప్రాధాన్యత: మోదీ

భారత్ విదేశాంగ విధానంలో ఆసియాన్ దేశాలతో సంబంధాలకు అత్యంత ప్రాధాన్యత ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తన 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'లో ఆసియాన్ దేశాల భాగస్వామ్యమే కీలకమని పేర్కొన్నారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాకు బయలుదేరే ముందు సోమవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 17న జరిగే 23వ ఆసియాన్–భారత్ శిఖరాగ్ర సమావేశం, 21వ తూర్పు ఆసియా సదస్సులో మోదీ పాల్గొంటారు. వాణిజ్యం, పెట్టుబడులు, రవాణా అనుసంధానం, సముద్ర భద్రత, సాంకేతికత వంటి రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించనున్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, సహకారంపై



తూర్పు ఆసియా సదస్సులో వివిధ దేశాధినేతలతో అభిప్రాయాలు పంచుకోనున్నట్లు మోదీ తెలిపారు.

ఈ పర్యటనలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు ఆస్ట్రేలియా, జపాన్ నేతలతో కలిసి క్వాడ్ శిఖరాగ్ర సమావేశంలోనూ పాల్గొనే అవకాశం ఉంది. చైనా ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో ఇండో–పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక సహకారం ఈ భేటీలో ప్రధాన అంశం కానుంది.

భారత్–ఆసియాన్ మధ్య వార్షిక వాణిజ్యం సుమారు 122 బిలియన్ డాలర్లకు చేరింది. రక్షణ రంగంలోనూ పెట్రోలింగ్ నౌకలు, రాడార్లు, డ్రోన్లు, హెలికాప్టర్లు, వైమానిక రక్షణ వ్యవస్థల వంటి అంశాల్లో సహకారాన్ని విస్తరించాలని భారత్ భావిస్తోంది. క్వాడ్ దేశాలు ఆర్థిక భద్రత, వ్యూహాత్మక మౌలిక సదుపాయాలపై కీలక నిర్ణయాలు ప్రకటించే అవకాశం ఉంది.

యుద్ధాల తీరు మారుతోంది
- విస్తరిస్తున్న యుద్ధక్షేత్రాలతో ఎవరూ సురక్షితం కాదు: సీడీఎస్ సుబ్రమణి

కాలంతోపాటు యుద్ధరంగ స్వరూపం పూర్తిగా మారిపోతోందని.. ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు సైన్యం తనను తాను మెరుగుపరుచుకుంటూనే ఉండాలని రక్షణ దళాల అధిపతి (సీడీఎస్) జనరల్ ఎన్ఎస్ రాజా సుబ్రమణి పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఉపగ్రహ ఆధారిత నిఘా, డ్రోన్లు ఆధునిక యుద్ధ స్వరూపాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా నానాటికీ విస్తరిస్తున్న ఆధునిక యుద్ధ భూమిలో ఎవరూ సురక్షితంగా ఉండే అవకాశం లేదని హెచ్చరించారు. దేశాల ఆర్థిక పరిస్థితులు, సాంకేతిక ఆధిపత్యంలో పెరుగుతున్న పోటీ, యుద్ధ క్షేత్రాల విస్తరణ వంటివి భవిష్యత్ సంఘర్షణల



స్వరూపాన్ని నిర్ధారించే కీలక అంశాలని తెలిపారు. ఢిల్లీలో జరిగిన ఏఎన్ఐ నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 3.0లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రస్తుతం యుద్ధ క్షేత్రం క్రమంగా విస్తరిస్తోంది. గతంలో దేశాలను ఓడించాలంటే సైనికులను మాత్రమే లక్ష్యంగా చేసుకునేవాళ్లు. ప్రస్తుతం దేశాన్ని అన్ని రకాలుగా బలహీనం చేయడానికి పరిశ్రమలు, నెట్‌వర్క్‌లు, విద్యుత్ కేంద్రాలు, పౌర నివాస ప్రాంతాలపైనా దాడులు చేస్తున్నారు. శత్రువులు దాడులను ఎదుర్కోవాలంటే బలమైన రక్షణ వ్యవస్థలు కావాలి. అయితే, తక్కువ ధరతో తయారు చేసిన డ్రోన్లను ఎదుర్కోవడానికి మిలియన్ డాలర్ల విలువైన క్షిపణిని ఉపయోగిస్తే.. యుద్ధ ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలహీనమైపోతుంది. ఇటీవల ఇరాన్ యుద్ధంలో అమెరికా తన పేట్రియాట్ క్షిపణులను వేగంగా ఖాళీ చేయడాన్ని మనం చూశాం. వాటిని తిరిగి సమకూర్చుకోవడానికి అగ్రరాజ్యానికి అనేక ఏళ్లు పడుతుంది. కాబట్టి అధునాతన పరికరాలతో పాటు.. చవకైన ఆయుధాలను, ఇతర పరికరాలను తయారు చేయడం కూడా ముఖ్యమన్నారు.

సైబర్ దాడులకు వీలుకాక.. వలపు వల
- వాయుసేన చీఫ్ మార్షల్ అశుతోశ్ దీక్షిత్

విదేశీ సైబర్ దాడులకు లొంగనంత సురక్షితంగా భారత మిలటరీ వ్యవస్థ, దాని పరిశోధన విభాగాలున్నాయని.. అందుకే విదేశీ ఇంటెలిజెన్స్ వలపు వలలు విసిరే మార్గాన్ని ఎంచుకుందని భారత వాయుసేన చీఫ్ మార్షల్ అశుతోశ్ దీక్షిత్ పేర్కొన్నారు. మిలటరీ కమ్యూనికేషన్



నెట్‌వర్క్ అనేది పబ్లిక్ నెట్‌వర్క్ నుంచి వేరుగా ఉంటుంది. దానిపై సైబర్ దాడికి పాల్పడడం అసాధ్యం. అందుకే సాంకేతికంగా దెబ్బతీయలేక.. హనీ ట్రాప్ పేరుతో మనుషులను విదేశీ ఇంటెలిజెన్స్ ఉపయోగిస్తోంది. పబ్లిక్ సెక్టార్ లాబోరేటరీ సిబ్బంది, ప్రైవేట్ సెక్టార్‌లోని డిఫెన్స్ కాంట్రాక్టర్లను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా వేదికగా ప్రేమ ప్రేరుతో ట్రాప్ చేస్తున్నారు. వలపు వలలు అనేవి ఇంటెలిజెన్స్ గూఢచర్యంలో ఒక భాగం. ఈ రోజుల్లో ఇది సోషల్ మీడియా వేదికగా జరుగుతుంది. మొత్తం గూఢచర్య మార్గాలను పరిగణనలోకి తీసుకుంటే హనీట్రాప్.. ఒక అంశం మాత్రమే. ఇలా చాలా ఉన్నాయి. ఇలాంటి వాటిపై నిరంతర దృష్టి పెడుతున్నాం. నిశితంగా పరిశీలిస్తూ.. కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నాం. మిలటరీ నెట్‌వర్స్‌పై సైబర్ దాడులకు పాల్పడలేరు. కానీ.. వ్యవస్థ లోపలి నుంచి ప్రమాదం పొంచి ఉంది. అందుకే దానికి సంబంధించి కొన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నాం. ట్రైనింగ్ ఇచ్చేటప్పుడే ఉద్యోగులకు ఈ విషయాలపై అవగాహణ కల్పిస్తున్నామని చీఫ్ మార్షల్ అశుతోశ్ తెలిపారు. మరోవైపు చైనాపై నిశితంగా నిఘా ఉంచినట్లు ఐఏఎఫ్ చీఫ్ వెల్లడించారు. అటు నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కోవడానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వైమానిక సామర్థ్యం పెంచేలా కొత్త ప్రణాళికలు జోడిస్తున్నామన్నారు.

స్నేహితుడితో బయటకు వెళ్లి..
అటవీ ప్రాంతంలో శవంగా మారిన
ఇండిగో ఉద్యోగిని

దీపావళి పండగ కోసం స్వగ్రామానికి వెళ్లిన ఇండిగో ఉద్యోగిని అనుమానాస్పద స్థితిలో మృతిచెందారు. ఈ ఘటన మహారాష్ట్ర సరిహద్దులోని గోండియా జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన వర్ష తుర్కర్ (35) కొన్నేళ్లుగా పుణె విమానాశ్రయంలోని ఇండిగో టికెట్ కౌంటర్లో పనిచేస్తున్నారు. దీపావళి కోసం తన రెండేళ్ల కుమార్తెతో కలిసి ఇటీవల బాలాఘాట్ జిల్లాలో ఉన్న తన పుట్టింటికి వెళ్లారు. శనివారం సాయంత్రం తన స్నేహితుడు నితేశ్ అగర్వాల్‌తో కలిసి వర్ష.. వైన్ గంగ నది వద్దకు వెళ్లారు. అయితే, కొంత సేపటి తర్వాత నితేశ్.. వర్ష కుటుంబసభ్యులకు ఫోన్ చేసి, మహారాష్ట్ర–మధ్యప్రదేశ్ సరిహద్దు సమీపంలోని అటవీ ప్రాంతంలో దుండగులు తమపై దాడి చేసినట్లు తెలిపాడు. వారు ఘటనా స్థలానికి చేరుకోగా వర్ష తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో అపస్మారక స్థితిలో కనిపించారు. వెంటనే ఆస్పత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు నిర్ధరించారు.



సమాచారం అందుకున్న పోలీసులు వర్ష మృతిపై కేసు నమోదుచేసి, దర్యాప్తు చేపట్టారు. ముసుగులు ధరించిన దుండగులు తమపై దాడి చేసి, దోపిడీకి పాల్పడ్డారని నితేశ్ చెప్తున్నప్పటికీ.. అతడికి ఎటువంటి గాయాలు కాకపోవడం పలు అనుమానాలకు దారితీస్తోంది. విచారణలో కూడా పొంతన లేని సమాధానాలు చెప్పడంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు. మృతురాలిపై పదునైన ఆయుధంతో దాడి జరిగినట్లు వెల్లడించారు. వర్ష భర్త ప్రస్తుతం ఇండోర్‌లో ఉన్నారు.

లక్ష మెర్క్యూట్ ఎఫ్‌పీవీ డ్రోన్లు

● అత్యాధునిక యుద్ధ హెలికాప్టర్లు, ఆయుధ సామగ్రి

● తుర్కియేతో పాక్ భారీ రక్షణ ఒప్పందం

ఆధునిక యుద్ధాల్లో డ్రోన్ల వినియోగం అత్యంత కీలకంగా మారింది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ తన మానవ రహిత యుద్ధ సామర్థ్యాన్ని భారీగా పెంచుకునేందుకు సిద్ధమైంది. ఇందులో భాగంగా తుర్కియేకి చెందిన రక్షణ సాంకేతిక సంస్థ పసిఫిక్ టెక్నాలజీ నుంచి ఏకంగా లక్ష మెర్క్యూట్ ఎఫ్‌పీవీ (ఫస్ట్ పర్సన్ వ్యూ) డ్రోన్లను కొనుగోలు చేయనుంది. ఈ మేరకు పాకిస్థాన్‌కు చెందిన నేషనల్ రేడియో అండ్ టెలికమ్యూనికేషన్ కార్పొరేషన్, టర్కీ సంస్థ మధ్య మూడేళ్ల ఒప్పందం కుదిరినట్లు రక్షణ రంగ నివేదికలు వెల్లడించాయి. ఆపరేషన్ సిందూర్‌లో భారత్ క్షిపణి, ఎయిర్ డిఫెన్స్ సామర్థ్యాల దెబ్బకు కుదేలైపోయి, ఆయుధ సంపత్తిని పెంచుకుంటున్న పాక్ ఈ క్రమంలో తన మిత్రదేశమైన తుర్కియే నుంచి ఏకంగా లక్ష మెర్క్యూట్ ఎఫ్‌పీవీ డ్రోన్లు, పలు మానవరహిత మిలిటరీ వ్యవస్థలను కొనుగోలు చేయనుంది.

ఈ ఒప్పందం ప్రకారం పది ఆల్బైన్ మానవ రహిత హెలికాప్టర్లు, 25 డుమ్‌రుల్ మినీ హెలికాప్టర్లు, 500 డీఎల్ఈ ఈ లాయిటరింగ్ మ్యూనిషన్, 230 కోర్గాన్ గ్రౌండ్ వ్యవస్థలు పాకిస్థాన్‌కు చేరనున్నాయి. పాకిస్థాన్‌లో వీటి తయారీ ఫ్యాక్టరీలను కూడా ఏర్పాటు చేయనున్నారు.

పాక్ కొనుగోలు చేయనున్న మెర్క్యూట్ ఎఫ్‌పీవీ డ్రోన్ల రేంజ్ 8 కిలోమీటర్లు. ఇవి గాల్లో 20 నుంచి 30 నిమిషాలు ప్రయాణించగలవు. వీటిలో అమర్చిన వార్ హెడ్‌లో విరజిమ్మేందుకు వీలుగా 1000 వరకు 8 ఎంఎం స్టీల్ బాల్స్ ఉంటాయి. డ్రోన్ పేలిన తర్వాత 20 మీటర్ల రేడియస్‌లో విధ్వంసం సృష్టిస్తాయి.

ఇక ఆల్బైన్ మానవ రహిత హెలికాప్టర్లు దాదాపు 300 కిలోల పేలుడు పదార్థాలను రాయలకు తీసుకెళ్లగలవు. దీనిలో దాడి చేయాల్సిన లక్ష్యం వంటివి ప్రోగ్రామ్ వేస్తే అది అటానమస్ గా పనిచేస్తుంది. ధర్మల్ విజన్ వ్యవస్థలు, నైట్ విజన్ టెక్నాలజీని దీనిలో వాడారు. డుమ్‌రుల్ వ్యవస్థను షార్ట్ రేంజ్ నిఘా, రాడి ఆపరేషన్లకు. వినియోగిస్తారు. 120 నిమిషాలు ఇది గాల్లో ఉండగలరు. ఇప్పటికే పాక్ తుర్కియే కలిసి 5 వ తరం ఫైటర్ జెట్లు తయారు చేయాలని నిర్ణయించాయి.

యుద్ధాల్లో క్షేత్రస్థాయిలో కీలక దారులకు ఎఫ్‌పీవీ డ్రోననే అత్యధికంగా వాడుతున్నారు ఎఫ్‌పీవీ అంటే ఫస్ట్ పర్సన్ వ్యూ డ్రోన్లు. వీటి ముందు భాగంలో ఓ కెమెరా ఉంటుంది. ఇది చిత్రీకరించిన దృశ్యాలను.. ఎఫ్‌పీవీ గాగుల్స్ లేదా వీఆర్ఎక్స్ మానిటర్లు ధరించిన నేరుగా చూస్తున్న ఆపరేటర్‌కు స్వయంగా యుద్ధ రంగంలో ఉన్నట్లే అనిపిస్తుంది. ఆపరేటర్ చేతిలోని రిమోట్‌తో డ్రోన్‌ను నియంత్రిస్తూ టార్గెట్‌ను గుర్తించి, నిర్ధారించి దాడి వేస్తారు. దీనిలో పెద్దగా సెన్సార్లు ఉండవు.. నియంత్రణ ఆపరేటర్ చేతిలోనే ఉంటుంది. పైలట్లు నేరుగా యుద్ధ రంగంలోకి




అడుగుపెట్టకుండా దాదాపు కనీసం 2 కిలోమీటర్ల నుంచి 8 కిలోమీటర్ల దూరంలో నుంచి దీనిని ఆపరేట్ చేయవచ్చు. దీంతో మోర్టార్లు, కాల్పుల నుంచి ఆపరేటర్లు బయటపడొచ్చు. ఆపరేటర్ రహస్య బంకర్‌లో దాక్కొని యాంటెనాను బయటపెడితే చాలు.. మిగిలిన పని రిమోట్‌గా జరిగిపోతుంది.

ప్రస్తుతం ఉక్రెయిన్, రష్యా దేశాలు సైనిక కొరత, నష్టాన్ని తగ్గించుకునేందుకు వీటిని విపరీతంగా వాడుతున్నాయి. ఈ డ్రోన్ ధర 500 అమెరికన్ డాలర్ల (రూ. 47,000) కంటే తక్కువగానే ఉంటుంది. చౌకగా ప్రత్యర్థిని ముప్పతిప్పలు పెట్టొచ్చు. ఈ డ్రోన్ విడిభాగాలు సివిలియన్ మార్కెట్లో తేలిగ్గా లభిస్తాయి. కొన్ని రకాల ఎఫ్‌పీవీ డ్రోన్లను జామింగ్‌ను తట్టుకునేలా అతిపల్చటి వైర్లతో తయారుచేస్తున్నారు.

జైల్లోనే చచ్చిపోతానేమో..!

- వైద్యం అందించాలని పాక్ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు ఇమ్రాన్ లేఖ



జైల్లో తన ఆరోగ్యం అంతకంతకూ క్షీణిస్తోందని పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. జైల్లో తనకు, తన భార్య బుష్రా బీబీకి సరైన వైద్యం దక్కడం లేదని, ఈ విషయంలో జోక్యం చేసుకోవాలంటూ ఆ దేశ సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు బహిరంగ లేఖ రాశారు. జైల్లోనే తాను మరణించవచ్చని లేఖలో పేర్కొన్నారు. ఇమ్రాన్ ఖాన్ లేఖను ఆయన లాయర్ సోషల్ మీడియాలో పంచుకున్నారు.

తన కుడి కంటి చూపు 85 శాతం మేర తగ్గిపోయిందని ఇమ్రాన్ ఖాన్ లేఖలో పేర్కొన్నారు. తనకు గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ ముప్పు కూడా ఉందని అన్నారు. తమకు సరైన వైద్య సాయం అందేలా చూడాలని గతంలోనే న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని ప్రస్తావించారు. అయినప్పటికీ జైలు అధికారుల తీరు వల్ల తమకు కావాల్సిన వైద్యసాయం అందట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 74 ఏళ్ల వయసున్న తాను జైల్లోనే మరణించవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. తనకూ, తన భార్యకు మంచి వైద్యం దక్కాలని మాత్రమే కోరుకుంటున్నానని ఇమ్రాన్ ఖాన్ పేర్కొన్నారు.

అగిప్రమాదంలో 11 మంది మృతి



థాయ్‌లాండ్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఫుకెట్లో సోమవారం తెల్లవారుజామున భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 16 మంది గాయపడ్డారు. ఫుకెట్లోని పటాంగ్ సమీపంలో ఉన్న ఓ వాణిజ్య భవనంలో మంటలు చెలరేగాయి. వాహనాల అద్దె వ్యాపారం నిర్వహించే భవనంలో తెల్లవారుజామున 3.17 గంటల సమయంలో మంటలు ప్రారంభమయ్యాయి. క్రమంగా అవి పక్కనే ఉన్న పలు భవనాలకు వ్యాపించాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. గాయపడిన వారిలో 15 మంది థాయ్ పౌరులు కాగా, మరొకరు మయన్మార్‌కు చెందిన వ్యక్తి.

1300కు పైగా డ్రోన్లతో రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడి



రష్యాపై ఉక్రెయిన్ భారీస్థాయిలో విరుచుకుపడింది. సోమవారం తెల్లవారుజామున ఏకంగా 1,300కు పైగా డ్రోన్లను దాడి చేసింది. రష్యా ప్రధాన భూభాగాన్ని ఆక్రమిత క్రిమియా ద్వీపకల్పంతో కలిపే అత్యంత కీలకమైన క్రిమియా వంతెనపై కూడా ఉక్రెయిన్ డ్రోన్లు దాడి చేశాయి. 2022లో ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలు ఉక్రెయిన్ జరిపిన అతిపెద్ద వైమానిక దాడి ఇదే కావడం గమనార్హం! ఈ దాడిలో 16 రష్యా ప్రాంతాల మీదుగా దూసుకొచ్చిన డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థలు కూల్చివేశాయని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. క్రిమియా, నల్ల సముద్రం, అజోవ్ సముద్రం, మాస్కో పరిసర ప్రాంతాల మీదుగా దూసుకొచ్చిన ఈ డ్రోన్లను అడ్డుకున్నట్లు రష్యా రక్షణ శాఖ తెలిపింది.

2014లో ఉక్రెయిన్ నుంచి రష్యా ఆక్రమించుకున్న క్రిమియా ద్వీపకల్పాన్ని, దక్షిణ రష్యాలోని క్రాస్నోడార్ ప్రాంతంతో కలిపే 19 కిలోమీటర్ల (12 మైళ్ల) పొడవైన రహదారి.. రైలు వంతెనను ఉక్రెయిన్ డ్రోన్లు లక్ష్యంగా చేసుకున్నాయి. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ఈ క్రిమియా వంతెన.. ఉక్రెయిన్‌లోని రష్యా బలగాలకు కీలక సరఫరా మార్గంగా ఉంది. ఈ దాడిలో వంతెనకు స్వల్ప నష్టం మాత్రమే జరిగిందని క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ పేర్కొన్నారు. అయితే, వంతెనపై ట్రాఫిక్‌ను మధ్యాహ్నం వరకు నియంత్రించినట్లు క్రిమియా గవర్నర్ సెర్గీ అక్సియోనోవ్ వెల్లడించారు.

కొన్ని నెలలుగా రష్యా చమురుశుద్ధి రంగాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఉక్రెయిన్ విరుచుకుపడుతోంది. రష్యా చమురు శుద్ధి సామర్థ్యంలో ఇప్పటివరకు 55 శాతానికిపైగా దెబ్బతీశామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ పేర్కొన్నారు.

అబుదాబి వేదికగా జరుగుతున్న శాంతి చర్చలు విఫలమైన నేపథ్యంలో ఈ భారీ దాడి జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. విద్యుత్ ప్లాంట్లను లక్ష్యంగా చేసుకునేందుకు రష్యా కావాలనే శాంతి చర్చలను సాగదీస్తోందని యూరోపియన్ యూనియన్ (ఈయూ) ఆరోపించింది. మరోవైపు, కొత్త యూరోపియన్ భద్రతా చట్రం ఏర్పాటు చేయాలన్న రష్యా డిమాండ్‌ను పరిశీలించాలని ఉక్రెయిన్, దాని మిత్రదేశాలను అమెరికా కోరుతోంది. అయితే, దీనివల్ల తూర్పు సరిహద్దుల నుంచి దళాలను ఉపసంహరించుకోవాల్సి వచ్చి 'నాటో' కూటమి బలహీనపడుతుందని యూరోపియన్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నవంబర్ 19న చైనాలోని షెన్‌జెన్‌లో ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్ మధ్య జరగనున్న భేటీకి ముందు ఈ దాడులు ఉద్రిక్తతలను మరింత పెంచాయి

ప్రజాస్వామ్యంపై భారత్‌కు నీతులా?

- ఇటలీ వామపక్ష నేత ఫిల్‌బెక్‌పై స్వదేశంలో విమర్శలు



ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన భారత్ సమ్మిట్‌లో ఇటలీ వామపక్ష పీఈసీ నేత జియాకోమో ఫిల్ బెక్ చేసిన వ్యాఖ్యలపై స్వదేశంలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆ సమ్మిటట్‌లో ఫిల్ బెక్ మాట్లాడుతూ.. 'ఓట్ చోర్ గద్దీ చోడ్' అని వ్యాఖ్యానించడం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ క్రమంలోనే తమ దేశ నేత వ్యాఖ్యలను ఇటలీ అధికార పక్ష నాయకురాలు డెబోరా బెర్గామిని ఖండించారు. 97కోట్ల మంది పౌరులకు ఓటు వేసే అవకాశం కల్పిస్తున్న దేశానికి (భారత్‌కు).. ప్రజాస్వామ్యంపై ఉపన్యాసం ఇవ్వాల్సిన అవసరం లేదని చురకలంటించారు. భారత్‌లో ఏమైనా సమస్యలు వస్తే పరిష్కరించడానికి ఆ దేశానికి సొంత ప్రజాస్వామ్య సంస్థలు, న్యాయవ్యవస్థ ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికీ తమ వాదనలు వినిపించే స్వేచ్ఛ ఉంటుంది. అయితే, ఈ క్రమంలో చేసే ఆరోపణలకు వారు తగిన ఆధారాలు చూపించగలగాలి. ఇక, ఇతర దేశాల రాజకీయాల్లో జోక్యం చేసుకోవడం అనుచితం. అదీనూ మిత్రదేశాల విషయంలో ఈ విధంగా చేయడం సరైన చర్య కాదని డెబోరా బెర్గామిని వెల్లడించారు.

వీసా నిబంధనల ఉల్లంఘనే..

మరోవైపు ఇటలీ వామపక్ష పీఈసీ నాయకుడు జియాకోమో ఫిల్‌బెక్ వీసా నిబంధనలను ఉల్లంఘించినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఈ-వీసా పోర్టల్ ద్వారా పొందిన కాన్ఫరెన్స్ వీసాపై భారత్‌కు వచ్చిన విదేశీ పౌరులకు ఇక్కడి రాజకీయాల్లో జోక్యం చేసుకునే అధికారం లేదని స్పష్టం చేశాయి. ఇది వీసా నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొన్నాయి. ఇక, ఫిల్‌బెక్ వ్యాఖ్యలను కేంద్రమంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు తప్పుబట్టారు. భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ రాజకీయ నాయకులు జోక్యం చేసుకొనేలా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రమంత్రులు మండిపడ్డారు.

మిమ్మల్ని వెతికిపట్టుకుంటాం..!

- అమెరికా అధికారులు లక్ష్యంగా ఇరాన్ హెచ్చరిక



పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి పెరుగుతున్నాయి. తమ దేశంలోని మినాబ్ నగరంలో బాలికల పాఠశాలపై జరిగిన క్షిపణి దాడికి బాధ్యులంటూ ఇద్దరు అమెరికన్ నేవీ అధికారుల పేర్లను గతంలో ప్రస్తావించిన ఇరాన్.. తాజాగా వారిని లక్ష్యంగా చేసుకుని హెచ్చరికలు జారీ చేసింది. 'మిమ్మల్ని వెతికి పట్టుకుంటాం' అంటూ ఇరాన్ దౌత్య కార్యాలయం చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చకు దారి తీశాయి.

ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసిన తొలిరోజే మినాబ్ లోని ఓ పాఠశాలను టార్గెట్ చేయడంతో 160 మందికి పైగా చిన్నారులు, 14మంది టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. మినాబ్ పాఠశాల ప్రాంగణంలోనే ఇరాన్ సైనిక బలగం- ఆర్‌జీసీ స్థావరం ఉందని అమెరికా వాదిస్తోంది. అయితే, నిఘా వర్గాల తప్పుడు సమాచారంతోనే అగ్రరాజ్యం ఈ దాడి చేసినట్లు కథనాలు వెలువడ్డాయి. దీనిపై తాజాగా దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయం స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేసింది. మినాబ్ పాఠశాలపై దాడికి ఆదేశాలిచ్చిన అమెరికా యుద్ధనౌక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేఫ్రీ యూ యార్క్, కమాండింగ్ ఆఫీసర్ లీ ఆర్ టేట్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసి.. క్షిపణులు ప్రయోగించి.. చిన్నారుల మరణానికి కారణమైన వీరిని ఎక్కడున్నా తప్పకుండా పట్టుకుంటామని హెచ్చరించింది. "అమాయకులైన విద్యార్థుల ప్రాణాలు ఎలా తీయగలిగారు..మీకు పిల్లలు లేరా.. అని ప్రశ్నించింది.

తమ అధికారులపై దాడి చేస్తే.. పరిస్థితులు మరింత తీవ్రంగా మారుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించిన మరుసటి రోజే ఇరాన్ నుంచి ఈ బెదిరింపు రావడం గమనార్హం.



రజత్ పాటీదార్ ఊచకోత

- ఎస్ఎంపటీ మ్యాచ్‌లో 48 బంతుల్లోనే అజేయంగా 135

ఐపీఎల్ -2027 రిటెన్షన్ గడువుకు సరిగ్గా ఒక్కరోజు ముందు మధ్యప్రదేశ్ కెప్టెన్ (ఐపీఎల్‌లో ఆర్‌సీబీ కెప్టెన్) రజత్ పాటీదార్ బ్యాట్‌తో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. సోమవారం న్యూ చండీగఢ్‌లో అసోంతో జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ (ఎస్ఎంఏటీ) మ్యాచ్‌లో కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 135 పరుగులు చేసి సరికొత్త చరిత్ర సృష్టించాడు.

41 బంతుల్లోనే శతకం

కేవలం 41 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకున్న రజత్ పాటీదార్ , సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ చరిత్రలో మధ్యప్రదేశ్ తరఫున శతకం చేసిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. తన ఇన్నింగ్స్‌లో ఏకంగా 13 సిక్సర్లు, 8 ఫోర్లు బాదిన అతడు, ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన మధ్యప్రదేశ్ బ్యాటర్‌గానూ సరికొత్త రికార్డు నెలకొల్పాడు. 8వ ఓవర్లో 57 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చిన పాటీదార్, ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. 48 బంతులు ఎదుర్కొన్న అతడు కేవలం 5 డాట్ బాల్స్ మాత్రమే ఆడటం విశేషం.

శివాంగ్ కుమార్‌తో కలిసి భారీ భాగస్వామ్యం

మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివాంగ్ కుమార్‌తో కలిసి పాటీదార్ కేవలం 62 బంతుల్లోనే 153 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈ టోర్నీలో మధ్యప్రదేశ్ తరఫున ఇది రెండో అత్యధిక భాగస్వామ్యం. పాటీదార్ సునామీ ఇన్నింగ్స్‌తో మధ్యప్రదేశ్ నిర్ణీత ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 250 పరుగుల భారీ స్కోరు సాధించింది.

ధోనీని తలపించిన మోహిత్ ఉల్వా: గవాస్కర్

అండర్ 19 ఆసియా కప్ ఫైనల్లో వీరోచిత బ్యాటింగ్‌తో భారత్‌ను గెలిపించిన మోహిత్ ఉల్వాపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. పదో స్థానంలో వచ్చి మరీ 26 బంతుల్లోనే 49 పరుగులు చేసి పాకిస్థాన్‌పై ఒక్క వికెట్ తేడాతో విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన అతడికే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు వరించింది. మ్యాచ్ అనంతరం సహచరులంతా మోహిత్‌ను భుజాలపైకి ఎక్కించుకుని సంబరాలు చేసుకున్నారు.



తాజాగా మోహిత్‌పై క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ ప్రశంసల వర్షం కురిపించారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీని గుర్తు చేశాడంటూ కొనియాడారు.. తీవ్రమైన ఒత్తిడి సమయంలోనూ ఉల్వా చాలా కూల్‌గా కనిపించాడు. నాకు అప్పుడు ఎంఎస్ ధోనీ గుర్తుకొచ్చాడు. ధోనీ కూడా ప్రశాంతంగా ఉంటాడు. మోహిత్ ఆఖరి బంతికి ముందుకొచ్చి ఫోర్ కొట్టిన తరువాత హెల్మెట్‌ను కింద పెట్టిన మోహిత్.. చేతులు పైకి ఎత్తి విజయం సాధించామని చెప్పాడు. 2011 ప్రపంచ కప్‌లో ధోనీ ఇలానే చేశాడు. సిక్స్ కొట్టి గెలుపొందిన తర్వాత ధోనీ తన బ్యాట్‌ను ఎలా ఎత్తాడో ఇప్పటికీ గుర్తే..! ఇప్పుడు మోహిత్ సంబరాలు కూడా అద్భుతమైన జ్ఞాపకంగా మిగులుతాయి. ఫైనల్‌లో చివరి బంతి వరకూ పాక్‌పై పోరాటాన్ని భారత కుర్రాళ్లు వదల్లేదు. 252 పరుగులకే ఎనిమిది వికెట్లు పడిపోయినా.. అప్పటికి ఇంకా 80కి పైగా పరుగుల చేయాల్సి ఉన్నా ఆశలు కోల్పోలేదు. అదే భారత విజయానికి గొప్ప ప్రేరణగా నిలిచిందని గవాస్కర్ అన్నాడు.

అకెర్మన్ భారీ సెంచరీ

జోహన్నెస్‌బర్గ్ వేదికగా బంగ్లాదేశ్‌తో మొదలైన తొలి టెస్టులో రెండోరోజు సోమవారం ఆట ముగిసే సరికి ఆతిథ్య సౌతాఫ్రికా జట్టు నాలుగు వికెట్ల నష్టానికి 287 పరుగులు చేసి దీటుగా బదులిస్తోంది. ఎయిడెన్ మార్క్రమ్ (4) రూపంలో తొలి వికెట్ త్వరగా కోల్పోయినప్పటికీ, మరో ఓపెనర్ మార్యూస్ అకెర్మన్ బంగ్లా బౌలర్లను చెండాడి తన కెరీర్లో తొలి టెస్టు సెంచరీని సాధించాడు. 125 బంతుల్లో శతకం మార్క్ అందుకున్న అకెర్మన్ ఖాతాలో 15 ఫోర్లు ఉన్నాయి. మొత్తంగా అకెర్మన్ 164 బంతుల్లో 157 పరుగులు చేశాడు. జుబైర్ హంజా (129 బంతుల్లో 83 పరుగులు)తో కలిసి రెండో వికెట్‌కు 202 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. అనంతరం కెప్టెన్ టెంబా బవుమాతో కలిసి మూడో వికెట్‌కు 61 పరుగులు జత చేసిన అకెర్మన్... హసన్ మహముద్ బౌలింగ్‌లో తస్కిన్ అహ్మద్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. ప్రస్తుతం క్రీజులో కెప్టెన్ టెంబా బవుమా (19 నాటౌట్), రియాన్ రికెల్టన్ (7 నాటౌట్) ఉన్నారు. ఇంకా సౌతాఫ్రికా 113 పరుగులు వెనుకబడి ఉంది. అంతకుముందు బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 400 పరుగులకు ఆలౌటైంది. సౌతాఫ్రికా బౌలర్లలో కగిసో రబాడ 5 వికెట్లతో చెలరేగగా, డేన్ పీటర్సన్ 4, మార్కో జాన్సెన్ ఒక వికెట్ తీశాడు.





సచిన్‌తో కలిసి బ్రిటన్ యువరాజు గల్లీ క్రికెట్

బ్రిటన్ యువరాజు విలియం, యువరాణి కేట్ భారత్‌లో పర్యటిస్తున్నారు. దాదాపు పదేళ్ల తర్వాత మూడు రోజుల పర్యటనకు భారత్‌కు వచ్చిన ప్రిన్స్ విలియం దంపతులు.. క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌తో కలిసి సోమవారం సరదాగా ముంబయిలో గల్లీ క్రికెట్ ఆడారు. ఆ తర్వాత ముగ్గురూ కలిసి అక్కడి వీధుల్లో చక్కర్లు కొట్టారు. స్ట్రీట్ ఫుడ్‌ను ఆస్వాదించారు. మంగళవారం ముంబయిలో జరిగే ఎర్త్‌షాట్ ప్రైజ్ కార్యక్రమంలో యువరాజు దంపతులు పాల్గొంటారు. ఆ తర్వాత ఢిల్లీ చేరుకుని బుధవారం ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అవుతారు.

చెలరేగిన సూర్య..

పేలవ ఫామ్‌తో టీమిండియా టీ 20 జట్టులో చోటు కోల్పోయిన సూర్యకుమార్ యాదవ్.. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మెరుపు ఇన్నింగ్స్ తో అదరగొడుతున్నాడు. ఈ దేశవాళీ టీ20 టోర్నీలో వరుసగా రెండో మ్యాచ్లోనూ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. హైదరాబాద్‌పై 21 బంతుల్లో 60 పరుగులు చేసిన 'స్కై'.. సోమవారం గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ చెలరేగిపోయి కేవలం 29 బంతుల్లోనే 82 పరుగులు బాదాడు. అతడి ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 7 సిక్సర్లు ఉన్నాయి. దీంతో ముంబయి 198 పరుగుల లక్ష్యాన్ని 15.4 ఓవర్లలోనే ఛేదించింది. సూర్యకుమార్ కేవలం 18 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్నాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ 197 పరుగులు చేసింది. అశుతోష్ శర్మ (42; 22 బంతుల్లో), విశాల్ జైస్వాల్ (38; 21 బంతుల్లో) రాణించారు. ముంబయి బౌలర్లలో శార్దూల్ ఠాకూర్, అథర్వ అంకోలేకర్ మూడేసి వికెట్లు పడగొట్టారు.



ఈ టోర్నీలో తొలి రెండు మ్యాచ్లోనే సూర్యకుమార్ 50 బంతుల్లో 142 పరుగులు సాధించాడు. భారత్‌కు 2024 టీ20 ప్రపంచకప్ అందించడంలో కీలక పాత్ర పోషించిన అతడు.. ఆ తర్వాత పేలవ ప్రదర్శనతో కెప్టెన్సీతోపాటు జాతీయ జట్టులో చోటు కూడా కోల్పోయాడు. మార్చి 8న న్యూజిలాండ్‌తో జరిగిన ప్రపంచకప్ ఫైనలే భారత్ తరపున అతడికి చివరి మ్యాచ్. ఆ మ్యాచ్‌లో డకౌటయ్యాడు. ఇప్పుడు దేశవాళీ క్రికెట్లో వరుసగా భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతూ తిరిగి భారత జట్టులోకి రావాలనే పట్టుదలతో ఉన్నాడు.

ఐసీసీ చైర్మన్‌గా మరోసారి జై షా



అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్ జై షా రెండోసారి ఆ పదవిలో నియమితులయ్యారు. ఇండోనేసియాలోని బాలి వేదికగా జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో.. డైరెక్టర్లు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లకు జై షా కృతజ్ఞతలు తెలిపారు. ఐసీసీ చైర్మన్ గా కొనసాగడం తనకు గౌరవంతోపాటు పెద్ద బాధ్యత అని ఆయన వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ ప్రయోజనాల కోసం సభ్య దేశాలతో కలిసి పనిచేస్తా. క్రికెట్ చరిత్రలో అత్యంత కీలకమైన, ఆసక్తికరమైన స్టేజ్‌లోకి అడుగుపెడుతున్నాం. 2028 లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనం గొప్ప అవకాశం. ఒలింపిక్స్ తో కొత్త ప్రేక్షకులకు క్రికెట్‌ను ఘనంగా పరిచయం చేద్దామని ఎక్స్‌లో జై షా పోస్టు పెట్టారు.

డబ్బు కోసం కాదు: ఖవాజా



దక్షిణాఫ్రికాలో 2018లో ఆస్ట్రేలియా జట్టు పర్యటన సందర్భంగా చోటు చేసుకున్న శాండ్‌పేపర్ గేట్ వివాదంపై కొద్దిరోజులుగా చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా.. తన ఆత్మకథలో రాసిన పలు సంచలన విషయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శాండ్‌పేపర్ ఉపయోగించి బంతి ఆకారాన్ని మార్చిన వివాదం గురించి జట్టులో అందరికీ తెలుసని.. కానీ స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, బాన్‌క్రాఫ్ట్‌లు మాత్రమే బాధ్యత తీసుకున్నారని వెల్లడించాడు. ఖవాజాకు వార్నర్ మద్దతు ప్రకటించగా, ప్యాట్ కమిన్స్ ఖండించాడు. ఈ క్రమంలో ఖవాజా డబ్బు కోసమే ఈ విషయాలన్నింటినీ ఇప్పుడు ప్రస్తావించాడనే విమర్శలు కూడా వినిపించాయి. ఇదే విషయంపై ఖవాజా స్పందించి క్లారిటీ ఇచ్చాడు. నా ఆత్మకథ పుస్తకాలు అమ్ముడవ్వాలనే ఉద్దేశంతో నేను ఈ విషయాలన్నీ ప్రస్తావించలేదు. దేవుడు నాకు ఎంతో ఇచ్చాడు. నాకు ఇంకా డబ్బు అవసరం లేదు. ఇంకా డబ్బు వచ్చినంత మాత్రాన నా జీవితంలో పెద్దగా మార్పేమీ జరగదు. వాస్తవం ఏదో విధంగా బయట పెడతానని డేవిడ్ వార్నర్‌కు చాలా కాలం క్రితం మాట ఇచ్చాను. శాండ్‌పేపర్ వివాదం గురించి వార్నర్ ఎనిమిదేళ్లుగా ఓ అపరాధ భావాన్ని మోస్తున్నాడు. నా పుస్తకంలో నేనేం రాయాలని అనుకుంటున్నానో అవన్నీ వార్నర్‌కు రెండు నెలల ముందే చెప్పాను. ఇప్పటికైనా ప్రజలకు నిజాలు తెలియాలనేదే నా ఉద్దేశమని ఖవాజా స్పష్టం చేశాడు.

చైతన్య రథం
సినిమా
మంగళవారం 17 నవంబరు 2026
X

బతికి బయటపడ్డాం..!



బాలీవుడ్ అగ్రకథానాయకుడు అమితాబ్ బచ్చన్ చేసిన ఓ సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా బాలీవుడ్ ప్రముఖులకు బెదిరింపులు వస్తున్న నేపథ్యంలో అమితాబ్ చేసిన కేవలం రెండు పదాల వ్యాఖ్య అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఆదివారం అర్ధరాత్రి తన ఎక్స్ ఖాతాలో 'బతికి బయటపడ్డాం' అంటూ అమితాబ్ పోస్ట్ చేశారు. అయితే ఈ వ్యాఖ్యలను ఏ సందర్భంలో చేశారనే విషయాన్ని వెల్లడించలేదు.

ఇదే సమయంలో అమితాబ్ నివాసమైన ముంబయిలోని 'జల్సా'ను లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపేందుకు లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన కొందరు వ్యక్తులు కుట్ర పన్నినట్లు ఢిల్లీ పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. ఈ కేసులో ఇద్దరు అనుమానిత షూటర్లను పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. దీంతో అమితాబ్ తాజా పోస్ట్‌పై ఆసక్తి నెలకొంది. అయితే ఈ వ్యాఖ్యలకు దాడి కుట్రతో సంబంధం ఉందా అనే దానిపై స్పష్టత లేదు.

నెల రోజుల్లో మూడు బాంబు బెదిరింపులు

మరోవైపు, గత నెల రోజుల వ్యవధిలో అమితాబ్ నివాసం జల్సాకు మూడుసార్లు బాంబు బెదిరింపులు వచ్చాయి. అక్టోబరు 23, నవంబరు 6, నవంబరు 12 తేదీల్లో ఈ-మెయిల్స్ ద్వారా బెదిరింపులు అందినట్లు సమాచారం. దీంతో ముంబయి పోలీసులు ఆయన ఇంటి వద్ద భద్రతను పెంచారు. అదనపు బలగాలను మోహరించడంతో పాటు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఇటీవల బాలీవుడ్ ప్రముఖులకు వరుసగా బెదిరింపులు వస్తున్న నేపథ్యంలో అమితాబ్ భద్రతపై అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఆయన 'బతికి బయటపడ్డాం' అంటూ చేసిన పోస్ట్ వెనుక అసలు కారణం ఏమిటన్నది తెలియాల్సి ఉంది.

ఏఐ దుర్వినియోగంపై కఠిన చర్యలు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి చిరంజీవి వినతి పత్రం



కృత్రిమ మేధ (ఏఐ) దుర్వినియోగం, డీప్ ఫేక్‌లు, డిజిటల్ మోసాల నుంచి రక్షణ కల్పించేందుకు మెరుగైన భద్రతా చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి అగ్రకథానాయకుడు చిరంజీవి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందించారు.

ఇటీవల కేంద్ర హోంమంత్రి అమిత్ షా జరిగిన సమావేశం అనంతరం, ఆయన సూచన మేరకు ఈ వినతిపత్రాన్ని అందించినట్లు చిరంజీవి తాజాగా తన సోషల్ మీడియా పోస్టులో వెల్లడించారు. ఏఐ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ సృష్టిస్తున్న డీప్ ఫేక్ వీడియోలను అడ్డుకునేందుకు కఠినమైన రక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డికి చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు. సంబంధిత మంత్రిత్వ శాఖలతో సమన్వయం చేసుకుని ఈ అంశాలను ముందుకు తీసుకెళ్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. కళాకారుల గౌరవం, వ్యక్తిగత గుర్తింపు, సృజనాత్మక హక్కులను కాపాడటంతో పాటు ప్రతి పౌరుడి భద్రతను పరిరక్షించడం అందరి బాధ్యత అని చిరంజీవి అభిప్రాయపడ్డారు.

ఈ నెల 2న చిరంజీవి, రామ్ చరణ్..హైదరాబాద్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను మర్యాదపూర్వకంగా కలిశారు. డీప్ ఫేక్ టెక్నాలజీల దుర్వినియోగంపై ఆయనతో చర్చించారు. మా ఆందోళనలను అమిత్ షా అర్థం చేసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయాన్ని తక్షణమే పరిశీలించి, మరిన్ని చర్యలు, కఠినమైన శిక్షలను ప్రవేశపెట్టే దిశగా కృషి చేస్తుందని మాకు హామీ ఇచ్చారని అప్పట్లో చిరంజీవి పోస్ట్ పెట్టారు.

వేడుకగా తేజ సజ్జా నిశ్చితార్థం



'హను-మాన్' చిత్రంతో దేశవ్యాప్తంగా 'సూపర్ హీరో'గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ యువ హీరో తేజ సజ్జా తన జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ప్రముఖ హోటల్ తాజ్ కృష్ణాలో మౌర్య అనే యువతితో తేజ సజ్జా నిశ్చితార్థ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఇరు కుటుంబ సభ్యులు, సినీ, రాజకీయ ప్రముఖుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా ఈ వేడుక జరిగింది.

ఈ నిశ్చితార్థ వేడుకలో లేత గులాబీ రంగు ఫ్లోరల్ జాకెట్‌తో కూడిన సంప్రదాయ కుర్తాలో తేజ సజ్జా, ఆకుపచ్చ రంగు డిజైనర్ లెహంగాలో అతని కాబోయే భార్య మౌర్య ఎంతో అందంగా మెరిసిపోతూ ఉంగరాలు మార్చుకున్నారు. ఈ నిశ్చితార్థ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన అతిరథ మహారథులు హాజరై కాబోయే దంపతులను ఆశీర్వదించడంతో వేడుకంతా తారాతోరణంలా మారింది. తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, తెలంగాణ మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు.. దర్శకులు రాఘవేంద్రరావు, ప్రశాంత్ వర్మ, కార్తీక్ ఘట్టమనేని, నటులు మెగాస్టార్ చిరంజీవి, రవితేజ, రానా, శివాజీ, వరలక్ష్మి శరత్‌కుమార్ దంపతులు, నిర్మాతలు విశ్వప్రసాద్, సాహూ గారపాటి వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు.

బాలనటుడిగా కెరీర్ ప్రారంభించి, హీరోగా మారి 'జాంబీ రెడ్డి', 'హను-మాన్', 'మిరాయ్' వంటి విజయాలతో దూసుకుపోతున్న తేజ సజ్జా.. ఇప్పుడు వైవాహిక జీవితంలోకి అడుగుపెడుతుండటంతో అభిమానులు, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు. డిసెంబరులో రాజస్థాన్‌లోని ఉదయపూర్ వేదికగా తేజ సజ్జా వివాహం జరగనుంది. ఆ తర్వాత హైదరాబాద్లో రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. కాగా.. తమది పెద్దలు కుదిర్చిన సంబంధమని, వధువు కుటుంబానికి సినీ పరిశ్రమతో సంబంధం లేదని తేజ ఇటీవల చెప్పారు. అమ్మాయి కుటుంబం టెక్నాలజీ వ్యాపారంలో ఉన్నట్లు వెల్లడించారు.

పోస్ట్ ప్రొడక్షన్‌లో 'వారణాసి'



దేశవ్యాప్తంగా సినీ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా 'వారణాసి' గురించి మేకర్స్ తాజా అప్‌డేట్ పంచుకున్నారు. సూపర్‌స్టార్ మహేష్ బాబు, దర్శకుడు రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న తొలి చిత్రంకావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. అభిమానుల కోరిక మేరకు తాజాగా మేకర్స్ సినిమా అప్డేట్‌ను పంచుకుంటూ షూటింగ్ పూర్తైనట్లు వెల్లడించారు. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని, డబ్బింగ్ మొదలు పెట్టాలని తెలిపారు. టీజర్ వచ్చి సంవత్సరం పూర్తైన సందర్భంగా 'వారణాసి' అప్డేట్ ఇవ్వాలంటూ.. అభిమానులు ఎక్స్ వేదికగా అడిగిన ప్రశ్నకు మేకర్స్ స్పందించారు.

"షూటింగ్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సీజీఐ, రీ రికార్డింగ్ పనులు కొనసాగుతున్నాయి. డబ్బింగ్ మొదలు పెట్టాలి. ఇదే అప్ డేట్ అనుకోండి. లేదంటే అసలైన బ్లాస్ట్ కోసం ఎదురుచూడండి" అంటూ రిప్లై ఇచ్చారు.

ఈ సినిమాను 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం గతంలో ప్రకటించింది. వాయిదా పడే అవకాశం ఉందని ప్రచారం జరుగుతున్నప్పటికీ.. తాజా ప్రకటనలో విడుదల తేదీపై ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. 2025 నవంబరు 15న ఈ సినిమా టైటిల్, మహేష్ బాబు ఫస్ట్‌లుక్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో రుద్రగా మహేష్ బాబు. మందాకినిగా ప్రియాంక చోప్రా, కుంభగా పృథ్వీరాజ్ కనిపించనున్నారు. ఇక, ఈ మూవీని 50 భాషల్లో డబ్బింగ్ చేస్తున్నారు. 120 దేశాల్లో విడుదల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

కల్పన కలను నిజం చేసే కృష్ణ కథ..

కల్పన కలను నిజం చేసే కృష్ణ కథ.. అంటూ మరో ఆసక్తికర కథాంశంతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటుడు దుల్కర్ సల్మాన్. పవన్ సాదినేని దర్శకత్వంలో ఆయన నటిస్తున్న చిత్రం 'ఆకాశంలో ఒక తార'. సాత్విక వీరవల్లి ఈ సినిమాతో కథానాయికగా పరిచయం అవుతున్నారు. శ్రుతి హాసన్, గౌతమ్ వాసుదేవ్ మేనన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నవంబర్ 20న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.

ఓ పల్లెటూరి అమ్మాయికి వ్యోమగామి కావాలనే అసాధారణమైన కల ఉంటుంది. ఆ కలను సాకారం చేసుకునే ప్రయాణంలో ఆమెకు ఎదురయ్యే పరిస్థితులు, సవాళ్లు, భావోద్వేగాల చుట్టూ కథ సాగనున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ఆఅమ్మాయి ఆశయానికి అండగా నిలుస్తూ, ఆమె కల నిజం చేసేందుకు ప్రయత్నించే వ్యక్తిగా దుల్కర్ సల్మాన్ కనిపిస్తున్నారు. కలలు కనడమే కాదు.. వాటిని నిజం చేసుకునేందుకు ఎంతటి పోరాటమైనా చేయాలనే సందేశంతో ఈ చిత్రం రూపొందినట్లు తెలుస్తోంది.

